నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
ఆదివారం | జనవరి 05, 2025 www.navatelangana.com

## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు

**కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**

నవతెలంగాణ-వరంగల్

రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహనపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లాలో ప్రజలకు రహదారి భద్రతపై అవగాహన కల్పించి ప్రమాదాలను తగ్గించి, ప్రజల ప్రాణాలను కాపాడుటకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదా అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పిస్తూ, మనిషిలో సత్ప్రవర్తన, భయం రెండు అంశాల ద్వారా రహదారి భద్రత చర్యలు అమలు చేస్తామని కలెక్టర్ వివరించారు. శనివారం మంత్రి, హైదరా బాద్ నుంచి రోడ్లు, భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి పాల్గొన్నారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా రవాణా అధికారి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలి

**సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్**

**కార్పొరేషన్ ఎదుట 48 గంటల దీక్షలు ప్రారంభం**



నవతెలంగాణ-వరంగల్

మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేల వేతనాలు ఇచ్చి పర్మినెంట్ చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ తెలం గాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ వరంగల్ నగరపాలక సంస్థ కమిటీ ఆధ్వర్యంలో 48 గంటల దీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ దీక్షలను సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్ ప్రారంభిం చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించ డంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందదన్నారు. 2016 లో దేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్పు చెప్పిన ఇప్పటివరకు దానిని దేశాన్ని పరిపాలిస్తున్న బీజేపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయ డం లేదని దాని అమలు కోసం కార్మికులు ఉద్యమాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

### ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి

**సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి జి.పభాకర్ రెడ్డి**

ఎన్నికల ముందు కాంగ్రెస్ కార్మికులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి. ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల దీక్షలకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. రాష్ట్రంలో మున్సిపల్ కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు కార్మికులకు పీఆర్సీలో నిర్ణయించిన మినిమం బేసిక్ పే ని వేతనంగా చెల్లిస్తున్న ఆనవాయితీ ఉందన్నారు. కాని గత ప్రభుత్వం జీవో నెంబర్ 60 ప్రకటించినప్పటికీ జీవోలో పేర్కొన్న కేటగిరీల వారీగా మున్సిపల్ కార్మికులకు వేతనాలు చెల్లించడం లేదని తక్షణమే దానిని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వరంగల్ నగరపాలక సంస్థలో పని చేస్తున్న 452 మంది కార్మికులకు, మలేరియా హార్టికల్చర్ కార్మికులకు రూ.16,500 తక్షణమే అమలు చేయాలని జవాన్ లందరికీ రూ. 19 వేల వేతనం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కే వీ పి ఎస్ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద సంపత్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈదీక్ష కార్యక్రమంలో సీఐటీయూ మున్సిపల్ యూనియన్ నాయకులు టి.ఉప్పలయ్య, బరుపట్ల మహేష్, జన్ను ప్రకాష్, సింగారపు బాబు, ఎస్ కృష్ణ, యాస బాబు, ఎం.నవనీత, కోటేశ్వర్, సుశీల్, మైదం కుమార్, సంఘాల రాజు, రంజిత్, ఎర్ర నరేష్, పాపయ్య, సుజాత, ప్రభ, సునీత తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులు అందరి మన్ననలు పొందాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి**




నవతెలంగాణ-పర్వతగిరి

ప్రభుత్వ ఉద్యోగులు అందరి మన్ననలు పొందాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి అన్నారు. తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ - గెజిటెడ్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండమల్ల రవి ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవిని మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు. జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగులు అందరు మంచిగా కష్టపడి పనిచేసి జిల్లాకు మంచిపేరు తేవాలని సూచించారు. అలాగే అడిషనల్ కలెక్టర్ సంధ్యా రాణి, జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, రెవెన్యూ డివిజనల్ అధికారి సత్యపాల్‌రెడ్డి, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ విశ్వప్రసాద్ లను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు భూక్యా నరసింహనాయక్, వరంగల్ జిల్లా అధ్యక్షులు భూక్యా కస్నానాయక్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు మరుపట్ల మల్లయ్య, గౌరవాధ్యక్షులు పొట్లపెల్లి రవీందర్‌రావు, కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కల సాంబరాజు, ఎర్ర మురళి, బచ్చలపూరి రమేష్, గుంటుక ఐలయ్య, సారంగపాణి, రాఘవులు రాజేందర్, తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

## సీసీఐ ద్వారానే పత్తి కొనుగోలు జరిగేలా చూడండి

**మంత్రి తుమ్మలను కలిసిన రైతు సంఘం నాయకులు**

నవతెలంగాణ-కాశిబుగ్గ



కేంద్ర ప్రభుత్వం యొక్క రైతు వ్యతిరేక విధానాలను తెలంగాణ ప్రభుత్వం అడ్డుకొని రాష్ట్రంలో సీసీఐ ద్వారా పత్తి కొనుగోలును యధావిధిగా కొనసాగించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ మోర్తాల చందర్ రావు వ్యవసాయ శాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు శనివారం తెలంగాణ రైతు సంఘం నాయకులు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వర్ రావును కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా మోర్తాల చందర్ రావు మాట్లాడుతూ ప్రస్తుతం రైతుల పత్తి పంటను కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా కొనుగోళ్లు జరుపుతూ ప్రభుత్వ మద్దతు ధరను చెల్లిస్తున్న కేంద్ర ప్రభుత్వం నీతి అయోగ్ సూచనల పేరుతో సిసిఐ కొనుగోళ్లు నిలిపివేసి పత్తికి ధర లోటు చెల్లింపు పథకం (ప్రైస్ డెఫిషిట్ పేమెంట్ స్కీమ్ - పిడిపిఎస్) అనే ఏలాంటి చట్టబద్ధతలేని పథకాన్ని తెలంగాణ రాష్ట్రాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని అమలు చేయాలని చూస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం యొక్క రైతు వ్యతిరేక విధానాన్ని తెలంగాణ ప్రభుత్వం అడ్డుకొని రాష్ట్రంలో సీసీఐ కొనుగోళ్లను యధావిధిగా కొనసాగించి రాష్ట్రంలో ఏఒక్క పత్తి రైతుకు నష్టం జరగకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. దీనిని ఎట్టి పరిస్థితుల్లో అమలు చేయుటకు పూనుకోకూడదని తెలంగాణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రైతులు చైతన్యవంతమై ఈస్కీంను అడ్డుకోవాలని రైతాంగానికి పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు భాషిపాక రమేష్ కార్యదర్శి కూస సంపత్ కుమార్, కోశాధికారి గోనె కుమారస్వామి, జిల్లా కమిటి సభ్యులు బల్సుకూరి నర్సయ్య నాగుర్ల శంకర్ రావు, మైర్రాల రవీందర్, నార్ల చంద్రశేఖర్, జెండా రాజేష్, తిరుపతి పాల్గొన్నారు.

## వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలి: డీఎంహెచ్‌వో

నవతెలంగాణ-వరంగల్



ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సమయ పాలన పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సాంబశివరావు అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.సాంబశివరావు వరంగల్ ఫోర్ట్ వరంగల్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పర్యటించి వైద్య సిబ్బంది ప్రజలకు అందించాల్సినసేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్‌లో డెల్వరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలని కోరారు. సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించాలని తెలిపారు. ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలన్నారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే సిబ్బంది ద్వారా తగు చికిత్సలు తీసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు డాక్టర్ రమ్య, డెమో అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి వరంగల్‌లో 48 కొత్త సంఘాలు





### సర్కార్‌కు ప్రతిపాదనలు.. మూడు నెలల్లో ఆమోదం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సహకార శాఖాధికారులు క్షేత్రస్థాయిలో కసరత్తు చేసి కొత్త ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఏర్పాటుకు రంగం సిద్ధం చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మరో 48 కొత్త సంఘాలు ఏర్పాటయ్యే అవకాశముంది. ప్రస్తుతం ఉమ్మడి వరంగల్‌లో 99 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలున్నాయి. కొత్త సొసైటీల ప్రతిపాదనలకు ఆమోదముద్ర పడితే ఉమ్మడి జిల్లాలో మొత్తం సంఘాలు 147కు పెరుగనున్నాయి. కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలను పునర్వ్యవస్థీకరిస్తున్నారు. దీనిలో భాగంగా కొత్త సంఘాల ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. జిల్లా సహకార శాఖాధికారులు కసరత్తు చేసి విధివిధానాల్లో భాగంగా పలు కొత్త సంఘాలను ప్రతిపాదించారు. ప్రజాప్రతినిధుల సూచనలను స్వీకరించి కొత్త సంఘాల ఏర్పాటుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ఆమోదానికి పంపనున్నారు.

**మార్గదర్శకాలివే..**

కొత్త సంఘాల రూపకల్పనకు కేంద్రం ఇచ్చిన మార్గదర్శకాల ఆధారంగా కొత్తగా ఏర్పడ్డ మండలాలు, పెద్ద సంఘాల నుండి కొత్త సంఘాలను ఏర్పాటు చేయడం, ఆర్థిక పరిస్థితి, సభ్యత్వం ఆధారంగా కూడా కొత్త సంఘాల ఏర్పాటుపై సహకార శాఖాధికారులు కసరత్తు చేశారు. ములుగు జిల్లాలోని ములుగు మండలంలో కొత్తగా మల్లంపల్లి కొత్త మండలంగా ఏర్పడింది. ఈమల్లంపల్లితోపాటు పెద్ద గ్రామాలైన రాంచంద్రాపూర్, ఖాసీందేవిపేట, పత్తిపల్లి, మదనపల్లి గ్రామాలను కూడా కొత్త సొసైటీల కోసం ప్రతిపాదించారు. హన్మకొండ జిల్లాలో కొత్తగా మండలంగా ఏర్పడ్డ వేలేర్, దామెరలను సొసైటీలుగా ఏర్పాటు చేయనున్నారు. భూపాలపల్లి జిల్లాలో కొత్తగా ఏర్పడ్డ మండలం టేకుమట్లతోపాటు పెద్ద గ్రామమైన ఒడితలను కూడా సొసైటీలుగా చేయనున్నారు.

**హన్మకొండ జిల్లా :** హన్మకొండ జిల్లాలో ప్రస్తుతం 16 సంఘాలున్నాయి. కొత్తగా వేలేరు, తిమ్మాపూర్ (ఎల్కతుర్తి), భీమదేవరపల్లి, మరిపెల్లిగూడెం, శనిగరం (కమలాపూర్), ఊరుగొండ (దామెర), దామెర, ప్రగతి సింగారం (శాయంపేట) సంఘాలు కొత్తగా ఏర్పడనున్నాయి.

**ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రస్తుత సొసైటీలు, నూతన సొసైటీలు**

| జిల్లా | ప్రస్తుతం | కొత్త ప్రతిపాదనలు |
|---|---|---|
| వరంగల్ | 28 | 8 |
| హన్మకొండ | 16 | 8 |
| జనగామ | 14 | 2 |
| ములుగు | 12 | 12 |
| భూపాలపల్లి | 10 | 8 |
| మహబూబాబాద్ | 19 | 10 |
| మొత్తం | 99 | 48 |

**వరంగల్ :** వరంగల్ జిల్లాలో ప్రస్తుతం 28 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలున్నాయి. మరో 8 సంఘాల ఏర్పాటుకు ప్రతిపాదనలను సిద్ధం చేశారు.

**జనగామ :** జనగామ జిల్లాలో ప్రస్తుతం 14 సహకార సంఘాలున్నాయి. మరో రెండు సంఘాలను ఏర్పాటు చేయడానికి రంగం సిద్ధమైంది. జిల్లాలో చిల్పూర్, తరిగొప్పుల కొత్త మండలాలుగా ఏర్పాటు చేశారు. ఈచిల్పూర్, తరిగొప్పుల సొసైటీల ఏర్పాటుకు ప్రతిపాదించనున్నారు.

**భూపాలపల్లి జిల్లా :** భూపాలపల్లి జిల్లాలో ప్రస్తుతం పది ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలుండగా కొత్తగా 8 సంఘాలను ప్రతిపాదించారు. ఇందులో టేకుమట్ల, ఒడితల (టేకుమట్ల), గోరికొత్తపల్లి, మొట్లపల్లి లేదా పిడిసిల్ల (మొగుళ్లపల్లి), కొయ్యూర్ (మల్హర్), దామెరకుంట (కాటారం), పలిమెల, బోర్లగూడెం (మహాముత్తారం) సంఘాలు కొత్తగా ఏర్పడనున్నాయి.

**మహబూబాబాద్:** మహబూబాబాద్ జిల్లాలో ప్రస్తుతం 19 సంఘాలున్నాయి. మరో 9 సంఘాలు నూతనంగా ఏర్పడనున్నాయి. అప్పరాజుపల్లి, అయోధ్యపురం (గూడూరు), కొత్తగూడ, గంగారం, పెద్దవంగర, దంతాలపల్లి, చిన్నగూడూరు, రాంపురం, బయ్యారం మండలం నుండి మరో కొత్త సంఘం ఏర్పడనుంది.

**ములుగు :** ములుగు జిల్లాలో ప్రస్తుతం 12 సంఘాలున్నాయి. కొత్తగా ములుగు మండలంలో మల్లంపల్లి, రాంచంద్రాపూర్, ఖాసీందేవిపేట, పత్తిపల్లి, మదనపల్లి, ఏటూర్‌నాగారం మండలంలో శాపల్లి, కన్నాయిగూడెం, కేశవపూర్, తాడ్వాయి మండలంలో కాటాపూర్, లింగాల, మంగపేట మండలంలో మల్లూరు, రాజుపేట కొత్త సంఘాలుగా ఏర్పడనున్నాయి.

**ఆమోదం పొందితేనే సొసైటీలు:**

**మాటేటి నీరజ, డీజీవో వరంగల్**

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలను కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పునర్వ్యవస్తీకరిస్తున్నాం. ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శక సూత్రాల ప్రకారం వరంగల్, హన్మకొండ జిల్లాల్లో 8 చొప్పున కొత్త సొసైటీల ఏర్పాటుకు ప్రతిపాదించాం. రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రతిపాదనలను ఆమోదిస్తే కొత్త సొసైటీలు ఏర్పడుతాయి. ఈ ప్రక్రియ పూర్తి కావడానికి మూడు నెలలు పట్టే అవకాశముంది

# నేటికీ రుణమాఫీ కాకపాయే..

**రైతుల్లో ఆందోళన**

**ఐఓబి బ్యాంకుల్లో సాంకేతిక సమస్యలు**

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి:





కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రుణమాఫీ పథకాన్ని అమలు చేసినా నేటికీ పలు సొసైటీలలో, గ్రామాల్లో నేటికీ రుణమాఫీ కాకపోవడం రైతుల్లో నిరాశ, నిస్పృహలు వ్యక్తమవుతున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇప్పటికీ రుణమాఫీ కాకపోవడం పట్ల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 20-30 శాతం రైతులకు నేటికీ రుణమాఫీ కాలేదన్న అంచనాలున్నాయి. తాజాగా వరంగల్ కలెక్టరేట్ ముందు నెక్కొండ మండలం అలంకానిపేట రైతులు ఆందోళనకు దిగారు. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు శాఖల్లో సాంకేతిక సమస్యలతో పెద్ద సంఖ్యలో రైతులకు రుణమాఫీ కాలేదని తెలుస్తుంది. దీంతో వరంగల్ కలెక్టర్ సత్యశారద ఆదేశాల మేరకు జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు అలంకానిపేట బ్రాంచిను సందర్శించి రుణమాఫీ కాని రైతుల వివరాలన్ని తీసుకుని వెళ్లారు. వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అలంకానిపేట ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు పరిధిలో 1,477 మంది రైతులకుగాను కేవలం 506 మంది రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగింది. మరో 880 మంది రైతులకు రుణమాఫీ నేటికీ జరుగలేదు. 91 మంది అనర్హులున్నారు. దీంతో రైతులు వరంగల్ కలెక్టరేట్ ఎదుట ఆందోళనకు దిగారు. ఇదిలావుంటే జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలోనూ ఇదే పరిస్థితి. 2,919 మంది రైతులకు ఇక్కడ రుణమాఫీ జరుగలేదు.

**ఐఓబి బ్యాంకులోనే సాంకేతిక సమస్యలు**

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు శాఖలలో పంట రుణాలు తీసుకున్న రైతులకే పెద్ద సంఖ్యలో రుణమాఫీ కాలేదని తెలిసింది. వరంగల్ జిల్లాలోని నెక్కొండ మండలం అలంకానిపేట, కాపులకనపర్తి, హన్మకొండ జిల్లాలోని పెగడపల్లిలలో ఐఓబి బ్యాంకు శాఖలలో రైతులకు రుణమాఫీ కాలేదు. దీంతో రైతులు తీవ్ర ఆందోళనలో వున్నారు.

**పరస్పర ఆరోపణలు..**

రుణమాఫీ కాకపోవడానికి రైతులు, బ్యాంకు అధికారులు, సొసైటీ అధికారులు పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నారు. రైతులు విధిగా బ్యాంకుకు వచ్చి రుణాలను రెన్యూవల్ చేసుకోవాల్సి వుంటుందని, అలా చేసుకోకపోవడం వల్లే రుణమాఫీ కాలేదనిపిస్తుందని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు అలంకానిపేట బ్రాంచి మేనేజర్ శివప్రసాద్ అభిప్రాయపడుతున్నారు. ములుగు ఎస్‌బిఐ అధికారులు రుణాలను రెన్యూవల్ చేయాలని చెప్పినా, గణపురం సొసైటీ అధికారులు రుణాలను రెన్యూవల్ చేయలేదని, దీంతో రుణమాఫీ వర్తించలేదని రైతులు ఆరోపిస్తున్నారు. పరస్పర ఆరోపణల నేపథ్యంలో గందరగోళం నెలకొంది.

**సొసైటీ అధికారుల నిర్లక్ష్యం**

భూపాలపల్లి జిల్లా గణపురం సొసైటీలో 5 వేల మంది సభ్యత్వం వుంది. ఇందులో 2,919 మంది రైతులకు రూ.8.85 కోట్ల రుణాలు మాఫీ అయ్యాయి. ఎన్నికలకు ముందు రాజకీయ నేతల ప్రకటనల నేపథ్యంలో రెన్యూవల్ చేసుకోలేదు. 2018 సెప్టెంబర్‌లోపు రుణాలను రెన్యూవల్ చేయాల్సి వుండగా, చేయకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రుణమాఫీ వర్తించకపోవడం గమనార్హం.

**మొండి బకాయిలుగా పరిగణిస్తున్న సర్కార్**

రుణమాఫీ కాకపోవడానికి మొండి బకాయిలు కావడమే కారణమని బ్యాంకు అధికారులు భావిస్తున్నారు. గణపురం సొసైటీలోని రైతులు, అలంకానిపేట ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు పరిధిలో రైతులకు రుణమాఫీ కాకపోవడానికి వారు తీసుకున్న రుణాలను రెన్యూవల్ చేసుకోకపోవడమే కారణమని బ్యాంకు అధికారులు భావిస్తున్నారు.

**రెన్యువల్ చేసుకుంటేనే రుణమాఫీ అని చెప్పలే**

**బొడ్డుపల్లి సురేష్, రైతు, పెద్దకోర్పోల్**



2022లో రూ.78 వేలు రుణం తీసుకున్న ఇప్పుడు వడ్డీతో కలుపుకొని రూ.96 వేలు అయినాయి. 2023లో రెనివల్ చేయలే.. ఎన్నికలలో రుణాలు చెల్లించొద్దు.. రుణాలన్నింటిని మాఫీ చేస్తమన్నరు.. రెనివల్ చేసుకుంటెనే రుణమాఫీ అని చెప్పలేదు. రెన్యూవల్ చేయకున్న రుణాలు మాఫీ అయితయనుకున్నాం

**మొండి బకాయిలు : శివప్రసాద్, ఐఓబి, అలంకానిపేట**

రుణాలను రెనివల్ చేసుకోకపోవడం, చాలా ఏళ్లుగా రెన్యూవల్ చేసుకోకపోవడం వల్ల వాటిని మొండి బకాయిలుగా భావించడం వల్లే రుణమాఫీ కాలేదనిపిస్తుంది. రుణాలు తీసుకున్న రైతులు వచ్చి రుణాలను రెన్యూవల్ చేసుకోవడానికి సంతకం పెడితేనే రెన్యూవల్ అవుతుంది. కాని రైతులు ఈ విషయంలో ముందుకు రాలేదు. ఏదేమైనా తాజాగా జిల్లా వ్యవసాయాధికారి రుణమాఫీ కాని రైతుల జాబితాను తీసుకువెళ్లారు. దీనిపై మళ్లీ ఎలాంటి సమాచారం అందలేదు.

**రెన్యూవల్ కాని రుణాల మాఫీపై సర్కార్ స్పందించాల్సిందే**

**ఎం.చుక్కయ్య, రైతు సంఘం నాయకులు, హన్మకొండ జిల్లా**



రెన్యూవల్ కాని రుణాలను మాఫీ చేసే విషయంలో సర్కార్ స్పష్టమైన ప్రకటన చేయాలి. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామి మేరకు రెన్యూవల్ కాకపోయిన రుణాలను వెంటనే మాఫీ చేయాలి. సాకులు చూపి రైతులను ఇబ్బందులకు గు రిచేయొద్దు.. వెంటనే సాంకేతికపరమైన సమస్యల న్నింటిని పరిష్కరించి రైతులకు రుణమాఫీ చేయాలి.



## ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తి చేస్తాం

**దెబ్బతిన్న అంతర్గత రోడ్లకు మరమ్మతులు**

**పీసీసీ సభ్యులు పెండెం రామానంద్**

నవతెలంగాణ-నర్సంపేట

వల్లభ్‌నగర్ ఎస్సీ కాలనీలో కిందటి బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల శిథిలావస్థకు చేరుకున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తి చేస్తామని టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ అన్నారు. శనివారం పట్టణంలోని వల్లభ్‌నగర్ ఎస్సీ కాలనీలో అసంపూర్తిగా నిలిచిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనాన్ని రామానంద్ సందర్శించారు. ఈసందర్భంగా రామానంద్ మాట్లాడుతూ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సూచన మేరకు పట్టణంలో అభివృద్ధి పనులను, అసంపూర్తిగా నిలిచిన భవన నిర్మాణాలు, మిషన్ భగీరథ పైప్ లైన్‌లో వల్ల దెబ్బతిన్న అంతర్గత రోడ్లను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. మూడో వార్డులోని ఎస్సీ కాలనీలో కిందటి ప్రభుత్వ నిర్లక్ష్యంతో కమ్యూనిటీ హాల్ భవనం అసంపూర్తిగా నిలిచిపోయిందన్నారు. కమ్యూనిటీ బిల్డింగ్ ప్లాస్టిక్, కాంపౌండ్, టాయిలెట్స్, కరెంట్‌కు, దాదాపు రూ.15 లక్షల అంచనా ప్రణాళికను రూపొందించామన్నారు. త్వరలో పనులను చేపట్టి పూర్తి చేస్తామన్నారు. మిషన్ భగీరథ వల్ల పలు వార్డులో దెబ్బతిన్న రోడ్లను వెంటనే నిర్మాణం చేపట్టాలని మిషన్ భగీరథ ఏఈతో ఫోన్‌లో మాట్లాడామని చెప్పారు. ఎస్సీ కాలనీలో పాడైన రెండు చేతి పంపు మరమ్మత్తు చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు బీరం భరత్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శులు బిట్ల మనోహర్, జన్ను మురళి, బీరం భాస్కర్‌రెడ్డి, మంచినీళ్ల నాగరాజు, అంగోతు బాలు, మంచినీళ్ల కృష్ణమూర్తి, సముద్రాల సదానందం, నాలం రవికిషన్, తాడబోయిన ప్రశాంత్, గోనెల భాస్కర్, కోమాండ్ల మధు, తప్పెట్ల రాము, సముద్రాల శ్రీనివాస్, వడ్నాల అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో యువకుడు మృతి

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్లు గ్రామానికి చెందిన మాసాని రవి కుమారుడు మాసాని దిలీప్ (22) సంవత్సరాల యువకుడు కరెంట్ షాక్ తో మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వారి వివరాల ప్రకారం దిలీప్ అవసరం నిమిత్తం ఇంటి ఆవరణలో నున్న పొడవుగా నున్న ఇనుప చువ్వను తీస్తున్న క్రమంలో పైన వున్న 33/11 కేవీ లైన్ తాకడంతో విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. వెంటనే స్థానికులు 108లో ఎం జీ ఎం ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారణ చేసినట్లు చెప్పారు.

## అన్నకు తలకొరివి పెట్టిన తమ్ముడు..

**మొన్న తండ్రి.. నేడు కొడుకు..**

**12 రోజుల వ్యవధిలోనే తండ్రి కొడుకుల మృతి..**

**మండల కేంద్రంలో చోటు చేసుకున్న సంఘటన..**

నవతెలంగాణ-చెన్నారావుపేట



అన్నకు తల కొరివి పెట్టిన సంఘటన పలువురిని కంటతడి పెట్టించింది. మొన్న తండ్రి.. శనివారం కుమారుడు ఇద్దరు అనారోగ్య కారణాలతో మృతి చెందిన సంఘటన శనివారం మండల కేంద్రంలో జరిగింది. ఇదే గ్రామానికి చెందిన చిరుతం సంపత్ (48)అనే ప్రభుత్వ ఉద్యోగి గత నెల 24న బ్రెయిన్ డెడ్‌తో చనిపోయాడు. కుమారుడు సాయిరాం(21) బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతూ శనివారం ఉదయం మృతి చెందాడు. సాయిరాం మగ్దుంపురం లోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీఈ తృతీయ సంవత్సరం చదువుతున్నాడు. మిత్రుని మరణవార్త తెలుసుకున్న తోటి మిత్రులు మృతుని ఇంటి వద్దకు చేరుకొని రోదిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది. అటు భర్త సంపత్, ఇటు పెద్ద కుమారుడు సాయిరాం ఇద్దరు 12 రోజుల వ్యవధిలోనే మృతి చెందడంతో సాయిరాం తల్లి మాధవి రోధిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది.చిన్న కుమారుడు శివరాం మహబూబాబాద్‌లో పదవ తరగతి చదువుతున్నాడు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు రెగ్యులరైజేషన్ ఉత్తర్వులు జారీ

నవతెలంగాణ - పర్వతగిరి

గ్రేడ్-4 పంచాయతీ కార్యదర్శులుగా పదోన్నతి పొందిన 24 మందికి శనివారం వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి రెగ్యులరైజేషన్ ఉత్తర్వులు జారీ చేశారు. టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్‌కిషన్, వరంగల్ జిల్లా పరిషత్ సీఈఓ రాంరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి కల్పన, టీఎన్‌జీవోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, పంచాయతీ కార్యదర్శుల జిల్లా ఫోరం అధ్యక్షులు గుగులోతు యాకూబ్‌నాయక్, కార్యదర్శి దయ్యాల సదానందం, టీఎన్జీవోస్ కోశాధికారి సదానందం, అసోసియేట్ అధ్యక్షులు హేమానాయక్, సిటీ అధ్యక్షులు నాగరాజు, తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల అసోసియేట్ అధ్యక్షులు కల్లెపు సదానందం, టీఎన్జీఎస్ జాయింట్ సెక్రటరీ సల్లూరి రఘు, ఈసీ మెంబర్ గుగులోతు అశోక్, పంచాయతీ కార్యదర్శుల ఫోరం కోశాధికారి ఆకుల పృథ్వీరాజ్, గ్రేడ్ 4 పంచాయతీ కార్యదర్శులుగా పదోన్నతి పొందిన 24 మంది పాల్గొన్నారు.



నవతెలంగాణ
2
హనుమకొండ
ఆదివారం | జనవరి 05, 2025 | www.navatelangana.com

## అనుదినం ప్రజాస్వరం 'నవ తెలంగాణ' దినపత్రిక

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి



**నవతెలంగాణ-నడికూడ/ఆత్మకూరు**

సమాజ శ్రేయస్సులో అనుదినం ప్రజాస్వరంతో నవతెలంగాణ పత్రిక అన్ని పత్రికల కంటే సమాచారాన్ని అందించుటలో ముందుంటుందని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 'నవ తెలంగాణ ' నియోజకవర్గ మండల పత్రిక విలేకరుల ఆధ్వర్యంలో పరకాల, నడికూడ, ఆత్మకూరు నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ నిజం నిర్భయంగా యధేచ్ఛగా ప్రజలకు పత్రికరూపంలో సమాచారాన్ని సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడే రచనలతో పాటు అన్నిరంగాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు అనువదిస్తూ ప్రజా శ్రేయస్సులో జర్నలిస్టుల పాత్ర ఏమిటో అని నిరూపించేది నవతెలంగాణ పత్రిక ఒకటే అంటూ కార్మిక పక్షాన, ప్రజల పక్షాన, అధికారుల, రాజకీయ ప్రజా ప్రతినిధుల పక్షాన ఉంటూ దశ దిశను నిర్దేశించే విధంగా 'నవతెలంగాణ' పత్రిక ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల, నడికూడ, ఆత్మకూర్ జర్నలిస్టులు మోరే రమేష్‌బాబు, ముక్కెర చిరంజీవి, వలిభాయ్, ఏడీవీటీ డివిజన్ ఇంచార్జి ప్రభాకర్, గౌస్ పాషా, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## టీజీ సెట్ నోటిఫికేషన్ విడుదల చేయాలి

**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**



గ్రంథాలయంలోని విద్యార్థులు టీజీ సెట్ 2025 నోటిఫికేషన్ గురించి సెట్ పరీక్షకు సన్నద్ధం అవుతున్న అభ్యర్థులు శనివారం హనుమకొండ జిల్లా గ్రంథాల య సంస్థ చైర్మన్ అజీజ్‌ఖాన్ కలిసి వినతిపత్రం అందించారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయనున్న డీఎల్ నోటిఫికేషన్ కంటే ముందే, టీజీసెట్ 2025 నోటిఫికేషన్ విడుదల చేసేలా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి, ఉన్నత విద్యా మండలి చైర్మన్, సెట్ కన్వీనర్ దృష్టికి తీసుకువెళ్లాలని విద్యార్థులు విన్నవించారు. సెట్ అర్హత పరీక్ష ఫీజును కూడా తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి చైర్మన్ సానుకూలంగా స్పందించి రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి తక్షణమే నోటిఫికేషన్ వచ్చేలా చర్య తీసుకుంటామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా గ్రంథాలయం సంస్థ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**నవతెలంగాణ-ఐనవోలు**

మండలంలోని పంతిని గ్రామంలో అనారోగ్యంతో మరుపట్ల చంద్రయ్య మృతిచెందగా ఆ కుటుంబాన్ని కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు మదురి మల్లేశం పరామర్శించి ప్రగాఢ సా నుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందించారు. ఆయన వెంట కిసాన్‌సెల్ జిల్లాఉపాధ్యక్షులు సమ్మెట రాజు,బరిగేల స్వామి,బండి రమేష్, తాళ్లపెల్లి కుమారస్వామి, గద్దల సుధాకర్, నస్కూరి ఎల్లకుమార్, ముంజ బాబు, గద్దల బాబు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## జాతరపై సమీక్ష సమావేశం ఏర్పాటు చేయాలి

**నవతెలంగాణ-ఐనవోలు**



మల్లికార్జునస్వామి దేవస్థానంలో అన్నిప్రభుత్వశాఖలతో జాతర సమీక్షా సమావేశం వెంటనే ఏర్పాటు చేయాలని జీఎంపీఎస్ మండల ప్రధాన కార్యదర్శి నల్లబెట్ట చిన్నరాజు యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో పుణ్య క్షేత్రమైన శ్రీ మల్లికార్జునస్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగే మూడునెలల జాతర అతి దగ్గరలో ఉన్న కనీసం సమీక్ష సమావేశం ఏర్పాటు చేయలేదన్నారు. పలు రాష్ట్రాల నుండి జిల్లాల నుండి ఈజాతరకు భక్తుల రద్దీ దృష్ట్యా అధికారులు జాతర సమీక్ష ఏర్పాటు చేయాలని, దేవాదాయశాఖ కమిటీ కనీసం ఏడాదిపాటైనా పర్మినెంట్ కమిటీ వేయాలని కోరారు. జాతర అభివృద్ధికి ప్రభుత్వంకు సహకరించే భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా జాతరకు కావాల్సిన ఏర్పాట్లు చేయాలని కోరారు.

## కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన

**నవతెలంగాణ-దామెర**



మండల కేంద్రంలోని పీహెచ్‌సి ఆవరణలో కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ నిర్మాణానికి శనివారం ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ రూ.3లక్షల వ్యయంతో నిర్మిస్తున్నట్టు తెలిపారు. ఉపాధి హామీ నిధులనుండి రూ.2.10 లక్షలు, గ్రామపంచాయతీ నిధుల నుండి రూ.90 వేలు వెచ్చించి మార్చి 31లోగా పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కొంక అశోక్, ఎంపీ ఓ రంగాచారి, ఏపీవో శారద, జీపీ కార్యదర్శిమహేందర్, పిహెచ్‌సీమెడికల్ ఆఫీసర్ మహేందర్, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పర్యటనను జయప్రదం చేయాలి

**నవతెలంగాణ-దామెర**

నేడు గీసుకొండ మండలంలోని మొగిలిచర్లలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం, బహిరంగసభకు ముఖ్యఅతిథిగా డిప్యూటీసీఎం భట్టి విక్రమార్క విచ్చేయుచున్న సందర్భంగా దామెర మండలంలోని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని దామెర మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మన్నెం ప్రకాష్‌రెడ్డి పిలుపునిచ్చారు.

## కేంద్ర సంఘం నేతలను కలిసిన టీఎన్‌జీఓస్

**నవతెలంగాణ-సుబేదారి**



టీఎన్‌జీఓస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో టీ ఎన్‌జీఓస్ భవన్ నాంపల్లిలో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్‌లను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఈ సందర్భంగా మారం జగదీశ్వర్, ముజీబ్ మాట్లాడుతూ సోమవారం 6న సాయంత్రం 5 గంటలకు తెలుగు లలిత కళ తోరణం పబ్లిక్ గార్డన్ నాంపల్లి లో కేంద్ర సంఘం డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ముఖ్య అతిథులు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రివర్యులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సీతక్క, అనిల్‌కుమార్‌యాదవ్ పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్సీ కోదండరాంల చేతుల మీదుగా జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమానికి ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సంఘం అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు,మెదక్ జిల్లా అధ్యక్షులు నరేందర్,జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణు గోపాల్,కోశాధికారి పనికెల రాజేష్,జిల్లా గౌరవ అధ్యక్షులు శ్యామ్ సుందర్,కేంద్ర సంఘం నేతలు రాము నాయక్,కొండల్ రెడ్డి,ఉదయ్ భాస్కర్,శైలజ తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

### జిల్లా మైనార్టీ వేల్ఫేర్ అధికారి మురళీధర్‌రెడ్డి

**నవతెలంగాణ-సుబేదారి**

తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్ హైదరాబాద్ వారు గ్రూప్స్ కు , రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్, స్టాఫ్ సెలక్షన్ కమిటీ, బ్యాంకింగ్ మొదలైన వివిధ పోటీ పరీక్షలకు సంబంధించి (4) నెలల బేసిక్ ఫౌండేషన్ కోర్సును హనుమకొండ జిల్లాలోని అర్హులైన మైనారిటీ అభ్యర్థులకు ఉచితంగా అందిస్తున్నారని హను మ కొండ జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి, దాసరి మురళీధర్ రెడ్డి తెలిపారు. అర్హత గల మైనారిటీ అభ్యర్థులు అవసరమైన విద్యార్హత సర్టిఫికెట్లు జతపరచిన తమ దరఖాస్తులను కలెక్టర్ ఆఫీసు భవన సముదాయంలో రెండవ అంతస్థు ఎస్-08 లోని జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ, హనుమకొండలో ఈనెల 16లోపు సమర్పించాలని హనుమకొండ జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి తెలిపారు.

## ఇళ్ల సర్వే సకాలంలో పూర్తి చేయాలి : జెడ్పీ సీఈఓ విద్యాలత

**నవతెలంగాణ-హసన్‌పర్తి**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ఇంటింటి సర్వే సకాలంలో పూర్తి చేయాలని హనుమకొండ జెడ్పీసీఈఓ విద్యాలత అధికారులకు ఆదేశించారు. శనివారం హసన్‌పర్తి మండలం గంటూరుపల్లి గ్రామంలో సర్వే చేస్తున్న తీరును జెడ్పీసీఈఓ పరిశీలించారు. స్వంత ఇంటిస్థలం ఉండి, ఇల్లు లేకుండాఉన్న వారికి మొదటి ప్రాధాన్యతగా ఇండ్లు మంజూరు ఉంటుందని తెలిపారు. ఇంటిస్థలం లేని వారికి రెండవ దశలో మంజూరవుతాయని ఆమె తెలిపారు. అనంతరం గ్రామంలో నిర్వహిస్తున్న నర్సరీని పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో హసన్ పర్తి ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్, ఎంపీఓ కట్ల కరుణాకర్‌రెడ్డి, హౌజింగ్ ఈఈ రాజేందర్, ఇందిరమ్మ ఇండ్ల కమిటి చైర్మన్, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కార్పొరేట్‌స్థాయి వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం





- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి

**నవతెలంగాణ-హనుమకొండ డెస్క్**

పేద ప్రజలకు కార్పొరేట్‌స్థాయిలో వైద్యం అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. శనివారం పరకాల పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ ఆ సుపత్రి భవననిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం నూతన ఆసుపత్రి పరిసర ప్రాంతాలను, రికార్డులను పరిశీలించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదప్రజల కోసం అన్ని వసతులతో కూడిన వైద్యం ప్రతి నిరుపేదకు అందాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. గత ప్రభుత్వ పాలకులు శంకుస్థాపనలు, ప్రచారాలకే పరిమితమయ్యారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు.

### పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు ...

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. శనివారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని148 మంది అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ నుండి రూ.1కోటి 48 లక్షల 17168 చెక్కులను 122 మంది లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ 36లక్షల 55వేల విలువ గల చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎల్‌ఓసిల ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 64 మంది లబ్ధిదారులకు 1 కోటి 21 లక్షల 91 వేల రూపాయలు పంపిణీ చేశారు. కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ ద్వారా 1483 మంది లబ్ధిదారులకు రూ. 14,84,72,028లు చెక్కులను పంపిణీ చేయడం జరి గింది. నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశములు కల్పించు టకు వారికి స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ఇప్పించి జాబ్ మేళాను అతి త్వరలో చేపట్టబోతున్నామని అని తెలిపారు.

కాకతీయ టెక్స్‌టైల్ పార్కులో కొత్త కంపెనీలు తీసుకురావడానికి ముఖ్య మంత్రి ఆయా కంపెనీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. త్వరలోనే కొత్త కంపెనీలు రాబోతున్నాయి. గత ప్రభుత్వంలో లబ్ధిదారులకు కనీసం సీఎంఆర్‌ఎఫ్ నిధులు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెండింగ్ వాటిని కూడా మంజూరు చేశామని అన్నారు. నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు.బి ఆర్ ఎస్ నాయకులు చేస్తున్న అసత్యపు ప్రచారాలను తిప్పి కొట్టాలని అన్నారు. గత పదేళ్ల బీఆర్‌ఎస్‌పాలనలో తెలంగాణ ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రముగా మార్చారని తెలిపారు. నిరుపేదలకు అందించాల్సిన కళ్యాణ లక్ష్మి పథకం,సీఎంఆర్‌ఎఫ్ లో బీఆర్‌ఎస్ నాయకులు అవినీతికి పాల్పడినారని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక నియోజకవర్గ వ్యాప్తంగా సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను సీఎం రేవంత రెడ్డి సహాయంతో పార్టీలకు అతీతంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు.

# పారా లీగల్ వాలంటీర్లు ప్రజలకు వారధిగా ఉండాలి

- జిల్లా ఇంఛార్జి ప్రధాన న్యాయమూర్తి బీ.అపర్ణా దేవి




**నవతెలంగాణ-నక్కలగుట్ట**

న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు న్యాయ సేవాధికార సంస్థలకు వారధిగా నడుచుకోవాలని హనుమకొండ జిల్లా ఇంచార్జీ న్యాయమూర్తి బీ.అపర్ణదేవి అన్నారు. జిల్లాన్యాయ సేవాధికార సంస్థ, వరంగల్ హనుమకొండ జిల్లాల కార్యదర్శులు యం.సాయి కుమార్, క్షమాదేశ్ పాండేల అధ్యక్షతన నిర్వహించిన పానెల్ న్యాయవాదులు, పారాలీగల్ వాలంటీర్ల రెండురోజుల శిక్షణ కార్యక్రమములో భాగంగా మొదటి జాతీయ న్యాయ సేవాధికార సంస్థ నాల్సా పథకం-2024 పథకంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా ఇంచార్జి ప్రధాన న్యాయమూర్తి బి.అపర్ణా దేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సేవా సంస్థల ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు ప్రజలకు న్యాయ సేవాధికార సంస్థలకు వారధిగా నడుచుకోవాలన్నారు. న్యాయ సేవాధికార సంస్థల విధులను, లక్ష్యాలను ప్రజలకు తెలియజెప్పి, ప్రతి పౌరుడూ న్యాయాన్ని కోల్పోకుండా బాధ్యత తీసుకోవాలని తెలిపారు.

మానసిక అనారోగ్యం , మేధో వైకల్యం ఉన్న వ్యక్తులకు చట్టపరమైన సేవలు అందుబాటులో ఉన్నాయని ప్యానల్ లాయర్లు, పారాలీగల్ వాలంటీర్లు వాటిని క్షుణ్ణంగా తెలుసుకొని ప్రజలకు ఉపయోగపడాలన్నారు. వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్ కార్యదర్శి ఎం.సాయికుమార్ నాల్సా పథకం విధి విధానాలను, దీనిలో భాగంగా సంబంధికులు నిర్వర్తించాల్సిన విధులను వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి క్షమాదేశ్ పాండే , ట్రైనర్లుగా ఛీఫ్ లీగల్ ఏయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఆర్.సురేష్ , డిప్యూటి లీగల్ ఏయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.శ్రీనివాసరావు, వరంగల్ జిల్లాకు చెందిన పానెల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# అంధులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం : ఎంపీ డాక్టర్ కావ్య



- అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన లూయిస్ బ్రెయిలీ
- అంధుల కొరకు ప్రత్యేక కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి

**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**

అంధుల కోసం లిపిని సష్టించి వారి జీవితంలో వెలుగులు నింపిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ అని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం హన్మకొండ జిల్లా పరిషత్ సమావేశ భవనంలో తెలంగాణ అంధఉద్యోగ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో లూయిస్ బ్రెయిలీ 216వ జయంతి వేడుకలకు ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ అంధులు సామాన్యులతో సమానంగా అన్నిరంగాల్లో ముందుండేలా ఆలోచించి లూయిస్‌బ్రెయిలీ ఆరుచుక్కలతో కూడిన లిపిని తయారు చేశారన్నారు. లూయిస్ బ్రెయిలీ చూపు కోల్పోయినందుకు నిరాశ చెందకుండా చూపులేని వారికోసం ప్రత్యేక లిపిని ఆవిష్కరించి ఆరాధ్య దైవంగా నిలిచాడని కొనియాడారు. నేటి ఆధునిక ఆవిష్కర్తలకు బ్రెయిలీ స్ఫూర్తి ప్రదాత అన్నారు.

అనంతరం కేక్ కట్ చేసి అంధుల క్యాలెండర్ ను ఆవిష్కరించారు. బ్రెయిలీ లూయిస్ జన్మదినం సందర్భంగా రక్త దానం చేసిన చేసిన అంధులను ఎంపీ అభినందించి వారికి సర్టిఫికేట్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ డిడబ్ల్యూ బీ.రాజమణి, హన్మకొండ డీడబ్ల్యుఓ జయంతి, భూపాలపల్లి బిడబ్ల్యుఓ చెన్నయ్య ప్రమోద్ హాస్పిటల్ వెంకట్ రామ్ రెడ్డి, అనురాగ్ వెలిఫేర్ సొసైటీ అధ్యక్షురాలు అనితరెడ్డి, తెలంగాణ అంధ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 48 గంటల దీక్షకు కేవీపీఎస్ మద్దతు

**నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ**



మున్సిపల్ కార్మికులకు రూ.26వేల కనీ స వేతనం అమలుచేస్తూ పర్మినెంట్ చేయాలని, సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన 48గంటల దీక్షకు కేవీపీఎస్ సంపూర్ణ మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచకపోవడం అగ్ర వర్ణాల రాజకీయ భావాజాలానికి నిదర్శనం అని 14 వ అధికరణ ప్రకారం ప్రతి మ నిషి తోటి మనిషిని సమానంగా చూడటం రాజ్యాంగపరమైన హక్కుఅని కేవీపీఎస్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ సమస్యలపై 48 గంటల దీక్ష శిబిరానికి మద్దతు తెలియజేస్తూ కేవీపీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంద సంపత్ శనివారం దీక్ష శిబిరాన్ని సందర్శించి మాట్లాడుతూ ఎర్రజెండా పోరాటాల జెండాలతోనే 22 ఏళ్ల పోరాట ఫలితంగా రూ.16,600 వేతనం పెరిగిందని, ఎవరి దయతో కార్మికులు జీవించడం లేదన్నారు. ఈ ప్రభుత్వాలు మున్సిపాలిటీ కార్మికుల ఓటు హక్కుని రాజ్యాధికారంకోసం ఉపయోగించుకొని ఓటు వేయించుకొని ఓటు రాజకీయాలని చేస్తున్నారే తప్ప ప్రతి ఒక్క కార్మికుని జీవితాలలో వెలుగు నింపే విధంగా చూడటం లేదన్నారు. వెంటనే వీరి న్యాయమైన డిమాండ్ల అయిన 26 వేల కనీస వేతనం కోసం ప్రయత్నం చేయాలని అన్ని సంఘాలు, రాజకీయ పార్టీలు, ప్రజా ప్రతినిధులు, పాలకవర్గాలు, మున్సిపాలిటీ కార్మికుల దీక్షలకు మద్దతు తెలియపరచాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ ధర్నా దీక్ష కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్, జిల్లా సహాయ కార్యదర్శి నారాయణ, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



## మహిళా సంఘాల ఆధ్వర్యంలో డైరీ ఏర్పాటు

- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**నవతెలంగాణ-సుబేదారి**

పరకాల నియోజకవర్గంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో డైరీ ఏర్పాటు చేస్తామని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన సమీక్షాసమావేశంలో పరకాల నియోజకవర్గంలో మహిళా డైరీ ఏర్పాటు చేయడానికి మహిళా సంఘాల్లో గేదలు ఉండి పాలు పోస్తున్న మహిళలను గుర్తించి వారి తో మహిళా డైరీ ని ఏర్పాటు చేయటానికి గల అవకాశాలపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. దీనిలో భాగంగా పరకాల నియోజకవర్గంలోని 6 మండలాల్లో నిర్వహించిన సర్వేలో వచ్చిన సమాచారం మేరకు ఏశాఖ వారు ఏం చేయాలనేది చర్చించి వారికి సూచనలు చేయడమైనది. త్వరలో ఎన్‌డిసిసిఎఫ్ ద్వారా డైరీ ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించి, వారు ఇచ్చిన నివేదిక ప్రకారం డైరీ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం కుసుంలో భాగంగా సౌరశక్తి ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటుకు సంబంధించి స్థలాలను త్వరలో ఎంపిక చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార దిశగా 'నవ తెలంగాణ' దినపత్రిక



**నవతెలంగాణ-దామెర**

'నవతెలంగాణ' దినపత్రిక సమాజంలోని వాస్తవాలను కళ్లకు కట్టినట్టు అధికారుల దష్టికి తీసుకువెళ్లి ప్రజా సమస్యల పరిష్కార దిశగా పనిచేస్తుందని ఎస్ఐ కొంక అశోక్ ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం దామెర పోలీస్‌స్టేషన్ ఆవరణలో 'నవతెలంగాణ-2025 క్యాలెండర్'ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వారి అభివృద్ధిని ఆకాంక్షిస్తుందని ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తుందని అన్ని దినపత్రికల కన్నా ముందు ఉంటుందన్నారు. మానవీయ కోణంలో కథనాలను ఎప్పటికప్పుడు అందిస్తూ ప్రజల అధికారుల మన్ననలను పొందుతూ మరింత అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రంగాచారి, ఏపీవో శారద, గ్రామపంచాయతీ కార్యదర్శి మనోహర్, ఈజీఎస్ సిబ్బంది, సునీల్, శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల మానవహారం

**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**



జిల్లా కేంద్రం హన్మకొండలోని శనివారం ఏకశిలా పార్కు ధర్నా చౌక్ వద్ద వారి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని అప్పటివరకు తక్షణమే పేస్ స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 30 రోజులుగా సమ్మె చేస్తున్నారు. ఈ సమ్మెలో భాగంగా శనివారం ఏకశిలా పార్క్ ధర్నా చౌక్ నుండి కాళోజీసెంటర్ నక్కలగుట్ట చౌరస్తాలో 800 మంది ఉద్యోగులు మానవహారం నిర్వహించి తమ ఉద్యోగాలను రెగ్యులర్ అప్పటివరకు తక్షణమే పేస్ స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ వరంగల్ జిల్లాల అధ్యక్షులు ఎండి.షఫీ, డి.శ్రీధర్ ఆధ్వర్యంలో శ్రీనివాస్, కే.క్రాంతికుమార్, రఘు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా కేఆర్.దిలీప్‌రాజ్ జన్మదిన వేడుకలు

**నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ**



వరంగల్‌అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్‌రాజ్ జన్మదినాన్ని యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం కాజీపేట మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో 950 విద్యార్థినిలకు స్వీట్లు పంపిణీ చేశారు. కడిపికొండ, తరాలపల్లి, మడికొండలో జెడ్పీహెచ్‌ఎస్‌లో పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం స్నాక్స్ కోసం రూ.35 వేల సహాయాన్ని, భట్టుపెల్లి, కుమ్మరిగూడెం ప్రైమరీ స్కూల్ పిల్లల కి స్వీట్స్ పంపిణీ చేశారు. కేఆర్.దిలీప్ రాజ్ జన్మదిన సందర్భంగా నాయకులు బస్కే శ్రీలేఖ, కృష్ణ కడిపికొండ పాఠశాలకు, కర్ర హరీష్‌రెడ్డి తరాలపల్లి పాఠశాలకు, బైరిలింగమూర్తి మడికొండ పాఠశాలకు, వస్కుల శ్రీనివాస్ అందజేశారు.అనంతరంకాజీపేట మండల పరిధిలోని 154మంది పదవ తరగతి విద్యార్థి విద్యార్థినీలకు యూత్ నాయకులు పరీక్ష ప్యాడ్‌లను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో నిధులు సమకూర్చి విజయవంతం చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు కర్ర హరీష్ రెడ్డి, జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి కట్కూరి రేవంత్, వర్ధన్నపేట యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బస్కే ప్రణయ్, కాజీపేట మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బోగి కష్ణ, దాసరి కార్తీక్‌యాదవ్, 45వ డివిజన్‌యూత్ అధ్యక్షులు దామరొప్పుల హరిచందర్, పైడిపాల శ్రీనివాస్, బుర్ర మధు, యూత్ నాయకులు ఆకారపు శివాజీ, బస్కే రవి, జక్కుల రాజు, జక్కుల హరీష్, రాహుల్, దాసరి సాయి, మోజేష్, నరేష్, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమానిత వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వండి

**నవతెలంగాణ-హసన్‌పర్తి**

అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీస్ లకు సమాచారం ఇవ్వాలని కాజీపేట ఏసీపీ పుప్పాల తిరుమల్ ప్రజలకు సూచించారు. శనివారం రాత్రి హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని పరిధిలో నాగారం నుండి సూదన్ పల్లి శివారు వరకు ఎసిపిపోలీస్ సిబ్బందితో కాటన్ చర్చ్ చేపట్టారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటిని తనిఖీ నిర్వహించి శాంతి భద్రతల కోసం వారి వివరాలను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. ఈమేరకు నాగారంలోఎసిపి మాట్లాడుతూ ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనిపిస్తే ప్రజలకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే సరైన పత్రాలు లేని వాహనాలు ఉన్నట్లయితే సీజ్ చేస్తామని తెలిపారు.వాహనాలకు సంబంధించిన పత్రాలు చూపించాలని కోరారు సైబర్ నేరాలు, గంజాయి మాదక ద్రవ్యాల వాడకం వల్ల జరిగే అనర్థాలను ప్రజలకు వివరించారు. ఉన్నతఅధికారుల ఆదేశాల మేరకు ఈ కార్డన్ సెర్చ్ చేపట్టామని పేర్కొన్నారు. కార్డన్ సెర్చ్‌లో హసన్‌పర్తి సిఐవి చేరాలు స్థానిక ఎస్ఐలు దేవేందర్, రవికుమార్‌తో పాటు ఎసిపి పరిధిలోని పలువురు సిఐ, ఎస్ఐలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా గొంతుక 'నవ తెలంగాణ' పత్రిక

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్లా తిరుపతి



**నవతెలంగాణ-చిట్యాల**

ప్రజా గొంతుక నవతెలంగాణ పత్రిక అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి అన్నారు. శనివారం మండల కేంద్రంలో నవ తెలంగాణ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ పత్రికలు ప్రభుత్వ పథకాలను ప్రతి విషయాలను ప్రజలకు చేరవేస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించేలా వార్తా కథనాలు రాస్తూ సమాజంలో అభివద్ధిలో భాగస్వామ్యం అవుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికారుల ప్రతినిధి దొడ్డి కిష్టయ్య టౌన్ అధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, సర్పంచుల ఫూర్ మాజీ అధ్యక్షులు కామీడీ రత్నాకర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు అల్లకొండ కుమార్, బొట్లా రవి , కాంగ్రెస్ పార్టీ వికలాంగుల అధ్యక్షులు పిట్టల సాంబయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లూరు హుండీ లెక్కింపు



**నవతెలంగాణ-మంగపేట**

మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి దేవ స్థాన హుండీలను శనివారం లెక్కించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో సత్య నారాయణ మాట్లాడుతూ దేవా దాయ ధర్మాదాయ శాఖ పరకాల డివిజన్ పరిశీలకులు ఎన్ కవిత పర్యవేక్షణలో ఆలయంలో ఏర్పాటు చేసిన 8 హుండీలను లెక్కించినట్లు తెలిపాడు. 30.08.2024 వ తేది నుండి 03.01.2025 వ తేదీ వరకు ఆలయానికి వచ్చిన యాత్రికులు సమర్పించిన కానుకలను లెక్కించగా 7,37,539 రూపాయల ఆదాయం సమకూరడంతో పాటు 33 యుఎస్ఏ డాలర్లు లభించినట్లు ఈఓ వెల్లడించాడు. ఈ కార్యక్రమంలో మణుగూరు శ్రీవారి సేవా సమితి బందం సభ్యులు ఆలయ అర్చక బందం పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ కార్మికులను రెగ్యులర్ చేయాలి

**నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్**

మున్సిపాలిటీల్లో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, ఎన్ఎంఆర్, ఫిక్స్ డ్ పే, తదితర పద్ధతుల్లో పని చేస్తున్న మున్సిపల్ సిబ్బందినీ పర్మినెంట్ చేయాలని సిఐటియు మున్సిపాలిటీ కార్మిక సంఘం అధ్యక్షుడు బండారి బాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న 48గంటల నిరసన సమ్మెలో భాగంగా శనివారం భూపాలపల్లి మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షుడు బండారి బాబు మాట్లాడుతూ... 2వ పిఆర్సిలో కనీస వేతనం నెలకు రూ.26 వేలు చెల్లించాలని, ఏపీలో ఇస్తున్నట్లుగా నెలకు రూ.21 వెల్ వేతనం అమలు చేయాలని, కేటగిరీల వారిగా వేతనాలు ఇవ్వాలని, 8గంటల పని విధానాన్ని అమలు అమలు చేసి, హెల్త్ ఇన్సూరెన్స్ పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ కార్మికులు శిలపాక నర్సయ్య, అంతడుపుల సమ్మయ్య, ఎడ్ల సాయన్న, పుల్ల అశోక్, బండారి మహేష్, బండారి కార్తీక్, బుస్స రవి, మొకిడి సురేష్, తదితరులు పాల్గొన్నారు



## సోషల్ టాలెంట్‌టెస్ట్ రాష్ట్రస్థాయికి జూకల్ విద్యార్థి ఎంపిక

**నవతెలంగాణ-చిట్యాల**



భూపాలపల్లి జిల్లాస్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్‌లో జడ్పీ హెచ్ఎస్ మండలంలోని జూకల్ పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థిని కోరాండ్ల సిరిచందన తృతీయ స్థానం పొంది రాష్ట్ర స్థాయికి ఎన్నిక అయినట్లు జిల్లా విద్యాశాఖాధికారి రాజేందర్ తెలిపారు. సిరి చందనను ప్రోత్సహించిన గైడ్ టీచర్ సోషల్ ఉపాధ్యాయురాలు రూపను, రాష్ట్రస్థాయికి ఎన్నికైన సిరిచందనను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం అభినందించారు. రాష్ట్రస్థాయిలోను రాణించాలని ఆకాంక్షించారు.

## 'మంత్రి శ్రీధర్‌బాబు ఎంపిక' పట్ల కాంగ్రెస్ నాయకుల హర్షం

**నవతెలంగాణ-మహదేవపూర్**

తెలంగాణా బ్యాడ్మింటన్ అసో సియేషన్ అధ్యక్షుడిగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఏకగ్రీవంగా ఎంపికైనట్టు బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షుడు పుల్లెల గోపిచంద్ శుక్రవారం అధికారికంగా ప్రకటించారు. శ్రీధర్‌బాబు ఎంపిక పట్ల మహాదేవపూర్ మండల కాంగ్రెస్ నాయకులు కోట రాజబాబు చల్ల తిరుపతిరెడ్డి, వామన్‌రావు, ఎర్రబెల్లి విలాస్‌రావు, మంచినీళ్ల దుర్గయ్య, ఆకు తోట సుధాకర్, కటకం అశోక్, కోట సమ్మయ్య, మడక ప్రతాప్‌రెడ్డి, తులసి మహేష్, నగేష్‌యాదవ్, లచ్చయ్యయాదవ్, నవీన్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు.

## సివిల్ సర్వీసెస్ క్రీడా పోటీలకు ఎంపిక

**నవతెలంగాణ-మల్హర్‌రావు/మహాముత్తారం**



ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ కబడ్డీ క్రీడా పోటీలకు మహాముత్తారం మండలంలోని పోలంపల్లి గ్రామానికి చెందిన కబడ్డీ క్రీడాకారుడు ఎంపికయ్యారు. గత నెలలో హైదరాబాద్లో నిర్వ హించిన కబడ్డీ క్రీడాపోటీల్లో రవీందర్ ప్రతిభ కనబర్చారు. దీంతో నిర్వాహకులు ఢిల్లీలో ఈ నెల 8వరకు జరగనున్న ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ కబడ్డీ టోర్నమెంట్‌కు ఎంపిక చేశారు. రవీందర్ ప్రస్తుతం హైదరాబాద్లోని పోస్టల్ డిపార్ట్మెంట్లో విధులు నిర్వర్తిస్తున్నారు. జనరల్ పోస్టాఫీస్ చీఫ్ పోస్టు మాస్టర్ వై ప్రసాద్, కోచ్ వెంకటేశ్ గౌడ్, భూపాలపల్లి జిల్లా సెక్రటరీ పండుగ శ్రీనివాస్‌యాదవ్ రవీందర్ ఎంపికపై హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేకంగా అభినందించారు.

## కొయ్యూర్ ఎస్ఐకి సన్మానం

**నవతెలంగాణ-మల్హర్‌రావు**

మండలంలోని తాడిచెర్ల కాపురం టిప్పర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అజ్మీర రాజునాయక్ ఆధ్వర్యంలో శనివారం కొయ్యూర్ ఎస్ఐ వడ్లకొండ నరేష్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శాలు వాలతో ఘనంగా సన్మా నించారు. ఈ కార్య క్రమంలో అసోసియేషన్ ఉపా ధ్యక్షులు గిరినేని రాజేశ్వర రావు, మేకల ఐలయ్య, ప్రధాన కార్యదర్శి మేనం వెంకటేష్, కోశాధికారి ఆవిరినేని రమేష్‌రావు, సంయుక్త కార్యదర్శి తాళ్ల లక్ష్మణ్, ప్రచార కార్యదర్శి శ్రీకాంత్, ప్రధాన సలహాదారులు ఎల్లస్వామి, అజ్మీర రవి, బడికల నరసయ్య, సంపత్ పాల్గొన్నారు.



## రాజీవ్ అభయహస్త కార్యక్రమానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం

**నవతెలంగాణ-కోల్‌బెల్ట్**



భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును భూపా లపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి రాజీవ్ అభయ హస్త ప్రోత్సాహక పథక కార్యక్ర మానికి శనివారం ఆహ్వానించారు. హైదరాబాదులోని పూలే భవన్లో నేడు 5న జరిగే రాజీవ్ అభయ హస్త ప్రోత్సాహక పథక చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరు కావాలని జీఎం సెక్యూరిటీ ఆఫీసర్ మురళీమోహన్‌తో కలిసి ఆహ్వానించారు.ఈ కార్యక్రమానికి సింగరేణి సంస్థ సిఅండ్ఎండి బలరాంనాయక్ అధ్యక్షత వహించనున్నారు.

## ఎంజీఎం హైస్కూల్లో వెజిటబుల్స్ డే

**నవతెలంగాణ-గణపురం**

మండలంలోని చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎంజీఎం హైస్కూల్‌లో శనివారం వెజి టేబుల్స్ డే వేడుకలను ఘ నంగా జరుపుకున్నారు. కూరగా యల పోషక విలువల గురించి రైమ్స్, స్పీచ్, వెజిటబుల్ వేష ధారణలు, టేబుల్‌పై ఉంచిన వివిధ రకాల కూరగాయల రంగు, ఆకారం, గుర్తింపు వంటి పలు కార్యక్రమాలు విద్యార్థులచే చేయించారు. ప్రీ ప్రైమరీ టీచర్లు శాఖాహారం యొక్క ప్రాముఖ్యతను రైతుల నుండి లభించే వివిధ రకాల కూరగాయలు తినడం వల్ల రోగనిరోధక శక్తి పెంపుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్, పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపాల్ మధుకర్, ప్రీ ప్రైమరీ టీచర్లు లక్ష్మి శ్రీలత, ఝాన్సీ, హీన, మౌనిక, శ్వేత,వనజ దివ్యశ్రావణి ,దీప్తి ఉషశ్రీ తదితరులు పాల్గొన్నారు.



# విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత



### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

**నవతెలంగాణ-భూపాలపల్లి**

విద్యా, వైద్య రంగాలను ప్రభుత్వం రెండు కళ్లుగా భావించి అధిక ప్రాధాన్యత ఇస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం భూ పాలపల్లి జిల్లా కేంద్రంలోని జంగేడు కెజిబివి పాఠశాలల్లో జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మతో కలిసి విద్యార్థులతో అల్పా హారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున హాస్టల్లో ఉన్న విద్యార్థులు స్నానాలు చేయడానికి ఇబ్బందులు పడుతున్నారని గీజర్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని సంక్షేమ, మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు దుప్పట్లు, రగ్గులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇటీవల తాను శాయంపేట బాలుర వసతి గృహంలో బస చేసినపుడు హాస్టల్ విద్యార్థులు చలి నీళ్లతో స్నానాలు చేయలేక పోతున్నామని వేడి నీళ్ల ఏర్పాటు చేయాలని ఇవ్వాలని కోరారని తెలిపారు. ఈ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా అన్ని సంక్షేమ అధికారులతో సమావేశం నిర్వహించి మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రతిపాదనలు ఇవ్వాలని నివేదికలు తీసుకున్నట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచినట్లు తెలిపారు. అన్ని సంక్షేమ హాస్టళ్లలో మౌలిక సౌకర్యాలు కల్పిస్తామని, ఎవైనా సమస్యలు ఉంటే తనకు తెలియ చేయాలన్నారు. విద్యుత్, కిచెన్, మరుగుదొడ్లు, ప్రహరీ గోడలు, మైదానం చదును వంటి అన్ని పనులను చేపడతామని స్పష్టం చేశారు. జంగేడు పాఠశాల చుట్టు ప్రక్కల బెల్ట్ షాపులు న్నాయని, వాటి వల్ల విద్యార్థులకు ఇబ్బందిగా ఉందని తెలుపగా తక్షణమే మార్చుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తే కట కటాలను పంపిస్తామని ఎంత మాత్రం ఉపేక్షించబోమని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం 10వేల ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 55 వేల పోస్టు లను భర్తీ చేసామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని రాష్ట్ర ప్రభుత్వం గత పది సంవత్సరాలు నుండి ధరలకు అనుగుణంగా మెస్, డైట్ చార్జీలు పెంచలేదని గ్రహించి డైట్, మెస్ ఛార్జీలు పెంచినట్లు తెలిపారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకుని కృషి, పట్టుదలతో చదవాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ మాట్లాడుతూ.. విద్యార్థులు దృష్టికి తెచ్చిన అన్ని సమస్యలను పరిష్కరిస్తామని,సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థులకు వేడి నీటి కోసం గీజర్స్, సురక్షిత మంచినీటి కొరకు ఆర్ ఓ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. అన్ని సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు రగ్గులు, దుప్పట్లు అందిస్తున్నట్లు తెలిపారు. కామన్ మెనూ అమలు చేస్తున్నామని, జంగేడు కెజిబివి పాఠశాలల్లో అల్పాహారం చేశామని చాలా బావుందని, ఇలానే నాణ్యత పాటించాలని తెలిపారు. నిరంతరం తనిఖీలు చేస్తామని ఏదైనా సమస్య ఉంటే తనకు తెలియచేయాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి విద్యాశాఖ అధికారి రాజేందర్ బీసీ సంక్షేమ అధికారి శైలజ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



**చిట్యాల** : సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలకు కళాశాలలకు ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని ప్రతి సమస్యను పరిష్కరిస్తుందని, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదిగి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. శనివారం చిట్యాల మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, కేజీవీబీ పాఠశాల కళాశాల విద్యార్థులకు, ప్రిన్సిపాల్ సుమలత, రమేష్‌లతో కలిసి దుప్పట్లు బెడ్ షీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎమ్మెల్యేకు కలెక్టర్కు ఘన స్వాగతం పలికి పుష్ప గుచ్చాన్ని అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే, కలెక్టర్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలల్లో కళాశాలల్లో పేద మధ్య తరగతికి చెందిన విద్యార్థులు విద్యను అభ్యసిస్తారని అన్నారు. వారికోసం ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పిస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేద విద్యార్థుల కోసం ఇటీవల మెస్ చార్జీలు డైట్ మెనూ ఏర్పాటు చేసి గతంలో కంటే 40 శాతం విద్యార్థుల కోసం కాస్మోటిక్ మెస్ ఛార్జీలు పెంచడం జరిగిందన్నారు. చలికాలంలో విద్యార్థులు చలి తీవ్రత ఇబ్బందులు ఎదుర్కోకుండా దుప్పట్లు బెడ్ షీట్స్ పంపిణీ చేయడం, గ్లీజర్స్ ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ విద్యార్థులు తమ స్కూల్లో కిచెన్ షెడ్డు లేదని పాఠశాల పరిసరాలు వర్షాకాలం నీటితో నిండి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలు సమస్యలను ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే కలెక్టర్ ప్రతి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్‌ను ఎమ్మెల్యే కోరారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించడం కోసం అధిక నిధులు కేటాయించి ప్రతి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం తరపున ఎలాంటి అవసరం ఉన్న నేరుగా తమకు చెప్పాలని ఎమ్మెల్యే విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి శైలజ, ఎంపీడీవో, జయశ్రీ, ఎంఈఓ రఘుపతి వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, దొడ్డి కిష్టయ్య, మధు వంశీకష్ణ, కామీడీ రత్నాకర్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్ ,అల్ల కొండ కుమార్ కొమురయ్య, బోట్ల రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**గణపురం** : విద్యా, వైద్య రంగాలను ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు తెలిపారు. శనివారం, గణపురం మండలంలోని బిసి, మోడల్, కెజిబివి పాఠశాలలో పాఠశాలలో విద్యార్థులకు దుప్పట్లు, రగ్గులు జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున హాస్టల్లో ఉన్న విద్యార్థులు స్నానాలు చేయడానికి ఇబ్బందులు పడుతున్నారని గీజర్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని సంక్షేమ, మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు దుప్పట్లు, రగ్గులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ మాట్లాడుతూ విద్యార్థులు దృష్టికి తెచ్చిన అన్ని సమస్యలను పరిష్కరి స్తామని తెలిపారు. ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధానిస్తున్నట్లు తెలిపారు. సంక్షేమ వసతి గహాల్లో ని విద్యార్థులకు వేడి నీటికొరకు గీజర్స్, సురక్షిత మంచినీటి కోసం ఆర్ ఓ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. అన్ని సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు రగ్గులు, దుప్పట్లు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా విద్యా శాఖ అధి కారి రాజేందర్, బీసీ సంక్షేమ అధికారి శైలజ, తహ సీల్దార్ సత్య నారాయణస్వామి, ఎంపీడీవో భాస్కర్ పాల్గొన్నారు.



**మొగుళ్లపల్లి** : మండలంలోని కొరికిషాల మోడల్ స్కూల్‌లో జిల్లా అదనపు కలెక్టర్ శైలజ ఇతర జిల్లా అధికారులతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు విద్యార్థులకు బ్లాంకెట్స్, బెడ్ షీట్స్‌లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రజా ప్రభుత్వంలో విద్యపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వానికి విద్యా, వైద్య రంగాలను రెండు కళ్లుగా భావించి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సక్రమంగా సద్వినియోగం చేసుకుని ఉన్నత ఉద్యోగాలు పొందాలని సూచించారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ఏకాగ్రతతో చదువుకుని ఉన్నతంగా స్థిరపడి తల్లిదండ్రులకు, విద్య నేర్పిన గురువులకు, జిల్లా కు మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సునీత, తహశీల్దార్ సునీత,ఎంపిడిఓ హుస్సేన్, మండల పార్టీ అధ్యక్షులు కుమారస్వామి, జిల్లా నాయకులు తక్కళ్ళపల్లి రాజు, చిట్యాల మార్కెట్ వైస్ చైర్మన్ రఫీ,మండ రవి,టౌన్ అధ్యక్షులు రమేష్ పాల్గొన్నారు.



**టేకుమట్ల** : ప్రజా ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దష్టి సారిస్తుందని, ప్రభుత్వానికి విద్యా, వైద్య రంగాలను రెండు కళ్లుగా భావించి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ ఇతర జిల్లా అధికారులతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. అనంతరం విద్యార్థులకు బ్లాంకెట్స్, బెడ్ షీట్స్ లను పంపిణీ చేశారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ఏకాగ్రతతో చదువుకుని ఉన్నతంగా స్థిరపడి తల్లిదండ్రులకు, విద్య నేర్పిన గురువులకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.

# పరిశోధనాత్మక కథనాలు అందించాలి

**- భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే - నవతెలంగాణ 2025 క్యాలెండర్ ఆవిష్కరణ**







**నవతెలంగాణ-భూపాలపల్లి**

పత్రికలు పరిశోధనాత్మక కథనాలు అందించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, జిల్లా అదనపు ఎస్పీ బోనాల కిషన్, భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌లో డి.ఎస్.పి సంపత్‌రావు వేరు వేరుగా ప్రముఖ దినపత్రిక 'నవతెలంగాణ' 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కిరణ్‌ఖరే మాట్లాడుతూ... సమాజంలో పత్రికలు నిష్పక్షపాతంగా ఉంటూ ప్రజా సమస్యలను వెలికి తీస్తూ పాఠకులకు అవసమ య్యేలా భిన్నమైన కథనాలను అందించాలని సూచించారు. పత్రికలు సామాజిక బాధ్యతతో ప్రజా సమ స్యలను ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకె ళ్లాలని, సామాజిక సేవలో భాగస్వాములు కావాలని సూచించారు. కథనాల ద్వారా ప్రజలను చైతన్యం పరుస్తూ, విజ్ఞానం అందించే బాధ్యత పత్రికలపై ఉంద న్నారు. నిరంతరం ప్రజా సమస్యలపై స్పందించాలని, అప్పుడే పత్రికలకు సరైన గుర్తింపు లభిస్తుందన్నారు. ప్రజల,అభివద్ధి, శ్రేయస్సు కోసం పాటు పడుతున్న నవతెలంగాణ దినపత్రిక ప్రజల మన్నలను పొందుతూ, మరింత అభివద్ధి చెంది మంచి గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పత్రికా యాజమా న్యానికి, విలేక రులకు, పోలీసుఅధికారులకు, జిల్లా అధికారులకు, ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమాలలో వర్టికల్ డి.ఎస్.పి నారాయణ నాయక్, స్పెషల్ బ్రాంచ్ సీఐ వసంత్ కుమార్, చిట్యాల సీఐ మల్లేష్ యాదవ్, గణపురం ఎస్సై రేఖ అశోక్, చిట్యాల ఎస్సై జి.ప్రసాద్, నవ తెలంగాణ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఎర్రం సతీష్‌కుమార్, భూపాలపల్లిటౌన్ రిపోర్టర్ పుల్ల సజన్, గణపురం రిపోర్టర్ దూలం కుమారస్వామి పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వేను గడువులోగా పూర్తి చేయాలి

### ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రగతిపై కలెక్టర్ సమీక్ష

**నవతెలంగాణ-ములుగు**

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేను అత్యంత పారదర్శకంగా నిర్వహించి నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే పురోగతిని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జీ, సంపత్‌రావుతో కలసి సమీక్షించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు లబ్ది చేకూర్చేందుకు మొబైల్‌యాప్ సర్వేను పకడ్బందీగా నిర్వ హించాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.



క్షేత్రస్థాయిలో ఇబ్బందులు, ఇప్పటివరకు సేకరించిన వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసిన వివరాల గురించి అధికారులతో తెలుసుకున్నారు. వివ రాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. తక్కువగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే నమోదులో వెనుకంజలో ఉన్న మండలాల ప్రత్యేక అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని గ్రామస్థాయిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పూర్తి చేయాలని సూచించారు. పీఎం ఆవాస్ యాప్‌లో సర్వేయ ర్లు ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి తప్పిదాలకు తావులేకుండా వివరాలను సేకరించి ఇందిరమ్మ యాప్‌లో లాగిన్ అయ్యి వివరాలను పక్కాగా నమోదు చేయాలన్నారు. నిర్ణీత గడువులోగా సర్వేను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అంతకుముందు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు తీరు క్లస్టర్ల వారిగా పని దినాలు, చేపడుతున్న పనులు, తదితర అంశాల పై కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీఓ, మండల ప్రత్యేక అధికారులు,ఎపిడి, ఎంపిడిఓ లు, ఎం పి ఓ,లతో సమగ్రంగా సమీక్షించారు.ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్, ఎల్డిఎం, ఏపిడి, మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడి ఓ లు, ఎంపిఓ లు, ఏపిఓ లు, ఏపి ఎంలు, సిసి లు, ఎస్పి ఎం,టిఎ లు, తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలి

### జాబ్ మేళా పోస్టర్ల ఆవిష్కరణ - జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**నవతెలంగాణ-ములుగు**

జిల్లా గ్రామీణాభివద్ధి-ఈజీఎంఎం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. తెలుపుతూ శనివారం కలెక్టర్ తన ఛాంబర్లో జాబ్‌మేళా పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రసిద్ధిగాంచిన 50ప్రైవేటు కంపెనీల నుండి ఈనెల 7న పిఎస్ ఆర్ గార్డెన్స్ చల్వాయి నందు నిర్వహిస్తున్న మెగాజాబ్ మేళాకు నిరుద్యోగ యువతీ యువకులు హాజరై వివిధ కంపెనీ లలో ఉద్యోగం పొంది విధంగా, మెగా జాబ్‌మేళా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ ఎం. సంపత్‌రావు, కలెక్టరేట్ ఏవో రాజ్ కుమార్, డిపిఆర్ఓ రఫిక్, డిపిఎం ఏ.సతీష్ పాల్గొన్నారు.

## పిఆర్‌టియు టిఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

**నవతెలంగాణ-తాడ్వాయి**



మండలంలోని కాటాపూర్ జడ్.పి.హెచ్.ఎస్ ఆవరణలోలో పిఆర్‌టి యుఎస్ రాష్ట్ర అసోస యేట్ అధ్యక్షులు పాయం మానే శ్వరరావు ఆధ్వర్యంలో పిఆర్ టియు టిఎస్ క్యాలెండర్-2025ను లాంఛనంగా శనివారం ఆవిష్కరించారు. సందర్భంగా పిఆర్‌పి యు టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పాయం మానేశ్వరరావు మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులకు మండలాధికారులకు, విద్యార్థి విద్యార్థులకు మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల క్షేత్రస్థాయిలో అభివృద్ధి జరగాలని, కింది స్థాయి విద్యార్థులను అత్యున్నత స్థాయికి ఎదిగేలా ఉపాధ్యాయులు కషి చేయాలని అన్నారు. అంతేకాకుండా పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచే విధంగా ఉపాధ్యాయులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ కాటాపూర్ ప్రధానోపాధ్యాయులు బాణాల సుధాకర్, ఉపాధ్యాయులు సక్రు నాయక్, సమ్మయ్య, సామ్సన్, అక్బర్, జీవన్ లాల్, వెంకటేష్, పాపారావు, రాజేష్, జైపాల్ విజయ, శ్రీదేవి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్షా ఉద్యోగస్తులకు న్యాయం చేయాలి

### జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్

**నవతెలంగాణ-ములుగు**



కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్స్(సిఆర్టీ) లకు న్యాయం చేసిన విధంగా సమగ్ర శిక్షా ఉద్యోగస్తులకు కూడా న్యాయం చేయాలనీ జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ అన్నారు.శనివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గత దాదాపుగా నెల రోజుల నుండి నిరవధికంగా సమ్మె చేస్తున్నటువంటి సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగస్తులను ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగస్తులను ప్రభుత్వం చర్చలకు పిలిచి వారి యొక్క న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని అన్నారు. గత 20 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల గురుకుల పాఠశాలలో, అనేక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు నష్టపోయే పరిస్థితి ఉన్నందున ప్రభుత్వం వెంటనే వారిని వీధుల్లోకి తీసుకొని వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు.

## ఉచిత న్యాయంపై అవగాహన కలిగి ఉండాలి

### చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్

**నవతెలంగాణ-ములుగు**

విద్యాహక్కు చట్టాల గురించి,బాల్య వివాహ నిరోధక చట్టాల గురించి ,బాలకర్మికుల చట్టాల గురించి, ఉచిత న్యాయం గురించి అవగాహన కలిగి ఉండాలని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ అన్నారు.ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో రంగారావుపల్లి గ్రామంలోని రెయిన్ బో నవోదయ కోచింగ్ సెంటర్‌లో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ పాల్గొని మాట్లాడుతూ విద్యాహక్కు చట్టాల గురించి, బాల్య వివాహ నిరోధక చట్టాల గురించి ,బాలకర్మికుల చట్టాల గురించి, ఉచిత న్యాయం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సిల్ రాచర్ల రాజ్ కుమార్, జి శోభన్ బాబు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడుగా భూక్యా కృష్ణా



**నవతెలంగాణ-నర్మెట్ట**

ఎస్ఎఫ్ఐ నర్మెట్ట మండల అధ్యక్షుడు గా భూక్యా కృష్ణా నియమించారు ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల కోసం నిరంతరం ముందుండి పోరాటం చేస్తూ విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం సమర శీలా పోరాటాల చేస్తుందన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తా అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలో ఇచ్చిన మాటలు అమలు చేయడం లేదని అన్నారు గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యతగా ఉన్న భోజనము పెట్టడంలేదన్నారు.రాబోయే రోజుల్లో విద్యార్థుల కోసం నిరంతరం ముందుండి పోరాటం చేస్తా అని మండల విద్యార్థులకు అన్యాయం జరుగుతే ఊరుకునేది లేదన్నారు. తనకు నమ్మకంతో మండల అధ్యక్షుడు అవకాశం ఇచ్చిన జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

- సమగ్ర శిక్ష ఉద్యోగుల భారీ మానవహారం
- జిల్లా అధ్యక్షుడు తాడూరు రమేష్



**నవతెలంగాణ-జనగామ**

సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యా శాఖ విలీనం చేసి రెగ్యులరైజ్ చేయాలి అని సమగ్రశిక్ష ఉద్యోగుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు తాడూరు రమేష్ డిమాండ్ చేశారు. జనగామ జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ముందు జిల్లా అధ్యక్షుడు తాడూరు రమేష్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం సమీపంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం నాటికి 26వ రోజుకు చేరుకుంది. గత 26 రోజులుగా సమగ్ర ఉద్యోగులు ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోవడంలేదని నిరసిస్తూ కలెక్టర్ కార్యాలయం ముందు నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ మానవహారం నిర్వహించి నిరసన తెలిపారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు పాఠశాల మధ్యాహ్న భోజన వంట కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షురాలు ఖలీదాబేగం సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా తాడూరు రమేష్ మాట్లాడుతూవారి డిమాండ్లు నెరవేరే వరకు నిరవధిక సమ్మె కొనసాగిస్తామని స్పష్టం చేశారు. లేనియెడల సమ్మెను ఉధృతం చేసి మా న్యాయమైన కోరికలు నెరవేర్చుకునే విధంగా ప్రయత్నం చేస్తామన్నారు. సమగ్ర శిక్షలో కాంట్రాక్టు పద్ధతిలో గత 18 ఏళ్లుగా పనిచేసి విద్యాశాఖలో సేవలందిస్తున్న మా డిమాండ్లు న్యాయమైనవని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు.

సమగ్రశిక్ష ఉద్యోగులు గత 18 ఏళ్ల నుండి చాలీచాలని జీతాలతో వెట్టి చాకిరి చేస్తున్నారని వారికి ఇప్పటికైనా విముక్తి కల్పించి జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి రంగమ్మ ,రమ, జ్యోతి, భూలక్ష్మి, నాగలక్ష్మి, స్వాతి, జ్ఞానేశ్వరి సమగ్ర శిక్ష ఉద్యోగులు దయాకర్‌గౌడ్, వెంకటేశ్వర్లు, నరేష్, జ్యోతి, శోభ,నీరజ, అన్నపూర్ణ, మహాలక్ష్మి రాజ్ కుమార్ బాలాజీ మల్లేష్ లింగయ్య మహేందర్ శ్రీనివాస్ సుకన్య రజిత తదితరులు పాల్గొన్నారు.


## సోమేశ్వర ఆలయానికి రూ.4.20 లక్షలు ఆదాయం



**నవతెలంగాణ-పాలకుర్తి**

శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో అభిషేకము ,వాహన పూజ సామాగ్రిని సరఫరా చేయుటకు టెండర్ డ్రా ద్వారా రూ. 4,20,000 ఆదాయం వచ్చినట్లు ఆలయం ఈవో సల్వాది మోహన్‌బాబు తెలిపారు. శనివారం ఆలయంలోని కల్యాణమండపంలో సీల్డ్‌టెండర్, డ్రాద్వారా నిర్వహించిన ఆలయంలో అభిషేకం, వాహన పూజ సామాగ్రిని సరఫరా చేసేందుకు టెండర్లు ఆహ్వానించడంతో 42మంది ఒక్కొక్కరు రూ. 10వేలతో షెడ్యూల్ కొనుగోలు చేశారని తెలిపారు, షెడ్యూల్ కొనుగోలుతో 42 మంది నుండి రూ.4.20 లక్షల ఆలయానికి ఆదాయం వచ్చిందని, టెండర్లల్లో పాల్గొన్న 42 మందికి ఒక్కొక్కరు షెడ్యూల్ కొనుగోలుకు వేసిన పదివేలు దేవస్థానం తిరిగి చెల్లించని తెలిపారు. పూజా సామాగ్రి దక్కించుకున్న టెండర్ వ్యక్తికి దేవస్థానం నుండి ఒక్కో పూజా సామాగ్రి కిట్టుకు 80 రూపాయలు చెల్లిస్తామ ని తెలిపారు. టెండర్ లో పాల్గొన్న 42 మందికి పాలకుర్తి ఎస్సై దూలం పవన్ కుమార్ డ్రా తీశారని. డ్రా ద్వారా పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన సింగ శ్రీలత టెండర్ రక్షించుకుందని తెలిపారు. 18 రకాల టెండర్లకు 9 టెండర్లు పూర్తి కాగా, మిగతా తొమ్మిది రకాల టెండర్లు వాయిదా వేసినట్లు ఈవో తెలిపారు. వాయిదా పడిన తొమ్మిది రకాల టెండర్లకు తిరిగి సీల్డ్ టెండర్లు నిర్వహించే తేదీని త్వరలో ప్రకటిస్తామని ఈవో మోహన్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొడవటూరు దేవస్థానం ఈవో వంశీ, ఆలయ సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ఆర్ఐ రాకేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రిని కలిసిన కొలిపాక సతీష్



**నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్**

రాష్ట్ర బీసీ, సంక్షేమశాఖ, మంత్రి ప్రభాకర్‌ను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జీ కొలిపాక సతీష్ ఆధ్వర్యంలో శనివారం ఆపార్టీ నాయకులతో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈకార్యక్రమంలో యువ జన కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శి షేక్ జానీ, గట్టు నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు ఉపేందర్

**నవతెలంగాణ-లింగాలఘణపురం**

మండలం లోని కళ్లెం గ్రామానికి చెందిన గ్యాదరి ఉపేందర్ హైకోర్టు లాయర్ ను నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర లీగల్ వింగ్ అధ్యక్షుడు శనివారం నియమించినట్లు ఉపేందర్ తెలిపారు. ఎన్ సిసి రాష్ట్ర అధ్యక్షుడు ఎంపిక కు సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు బి సంజయ్ ఆనంద, గవర్నర్సి వింగ్ వైస్ చైర్మన్ బక్క ఎలియా లు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదాలపై అవగాహన

**నవతెలంగాణ-రేగొండ**

రేగొండ, గోరుకొత్తపల్లి మండలాలలోని డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలపై శనివారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఎస్సై ఎస్. సందీప్‌కుమార్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనడ్రైవర్లు తమవాహనాలను సరైన కండిషన్లో ఉంచుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. సీట్ బెల్ట్ తప్పకుండా ధరించాలని, పరిమితిని మించి ప్రయాణికులను వాహనాల్లో ఎక్కించుకోరాదని సూచించారు. ప్రతివాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్ విధిగా కలిగి ఉండాలని ఎస్సై సూచించారు.కార్యక్రమంలో రేగొండ, ట్రైనింగ్ ఎస్సై దివ్య, ఏఎస్ఐ రవీందర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది రమేష్, శ్రీశైలం పాల్గొన్నారు.

## సోషల్ ఫోరం సేవలు అభినందనీయం

**నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్**

గాంధీగ్లోబల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞాని ప్రతిష్ట,తెలంగాణ సోషల్ స్టడీస్ టీచర్స్ ఫోరం సోషల్ సేవలు అభినందనీయం అని భూపాలపల్లి మండల విద్యాశాఖ అధికారి దేవా నాయక్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోషల్ టాలెంట్ టెస్ట్ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞాని ప్రతిష్ట,తెలంగాణ సోషల్ స్టడీస్ టీచర్స్ ఫోరం సంయుక్త ఆధ్వర్యంలో సోషల్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు పోతర్ల సతీష్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ సమావేశంలో ఎంఈఓ పాల్గొని విజేతలకు నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ లక్ష్మణ్, ఏసిజి ఈ రవీందర్ రెడ్డి, ప్లానింగ్ కోఆర్డినేటర్ రాజగోపాల్, ఎంఎస్ఓ అశోక్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ ప్రసన్న, రాజ మల్లయ్య, శాంతా, ప్రధాన కార్యదర్శి రామ్‌దాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా ప్రమాణాలను పాటించాలి : ఆర్‌టీఓ శ్రీనివాస్‌గౌడ్



**నవతెలంగాణ-జనగామ**

రోడ్డు భద్రతా ప్రమాణాలను పాటించి ప్రమాదాలను నివారించాలని జిల్లా రవాణాధికారి జీ.వి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. 2025 "జనవరి 1 నుండి జనవరి 31 వరకు నిర్వహించు జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలలో భాగంగా శనివారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీచౌరస్తాలో ఆటు క్యాబ్ డ్రైవర్లతో రోడ్డు భద్రతపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూఈనెల 31వ తేదీ వరకు జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలలో భాగంగా జనగామ జిల్లా పరిధిలోని ఆటో డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు, లారీ డ్రైవర్లు, బస్ డ్రైవర్లు, వివిధ రకాల డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమం స్లోగన్ 'సడక్ సురక్ష అభియాన్- జాగ్రత్త'ను ప్రజల్లో విరివిగా ప్రచారం చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ నెల 31వ తేదీ వరకు నిర్వహించి రోడ్డు భద్రత వారోత్సవాల్లో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఎంవిఐ మహేష్, కుమార్ శ్వేతా రెడ్డి, కానిస్టేబుల్ వెంకటేష్, సమద్, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**నవతెలంగాణ-లింగాలఘణపురం**

ప్రజలు అందించే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం లింగాలఘణపురం పోలీస్‌స్టేషన్‌ను వరంగల్ పోలీస్ కమిషనర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఉదయం పీఎస్‌కు చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు పోలీస్ అధికారులు మొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు గౌరవ వందనం చేశారు. ముందుగా సీపీ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం సిబ్బందికి పోలీస్ శాఖ మంజూరు చేసిన కిట్ ఆర్టికల్స్‌ను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పెండింగ్ కేసులు, నిందితుల అరెస్ట్, కేసుల దర్యాప్తు వివరాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసుల వివరాలను ఎస్ఐని అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీంచారు.

పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రధాన రోడ్డు మార్గంలో రోడ్డు ప్రమాదాల నివారణకై రోడ్డుప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాల్లో హెచ్చరిక సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని, అలాగేదొంగతానాల నిర్వరణకై ప్రత్యేక చర్యలు చేపట్టాలని, కేసుల దర్యాప్తు విషయం అలసత్వం వహించొద్దని, పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రజల అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలని, ఫిర్యాదు వచ్చి వెంటనే స్పందించాలని, ప్రజలకు పోలీసులపై వున్న నమ్మకానికి తగ్గాటుగానే పోలీసులు నీజాయితీతో పనిచేయాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. చివరగా పోలీస్ కమిషనర్ చేతులమీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. ఈ తనిఖీల్లో డీసీపీ రాజమహేంద్రనాయక్, ఘన్పూర్ ఏసీపీ భీంశర్మ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ శ్రవణ్ కుమార్ తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.




# 6న కలెక్టరేట్ ముందు సీపీఐ(ఎం) ధర్నాను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి




**నవతెలంగాణ-జనగామ**

అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఈనెల 6న స్థానిక కలెక్టరేట్ ఎదుట నిర్వహించు ధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు అధ్యక్షత వహించగా సీపీఐ (ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జనగామ జిల్లాలో ఇండ్ల స్థలాలు లేని పేదలందరికీ ఇండ్ల స్థలాలు 120 గజాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి 15 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ఇందిరమ్మ ఇండ్లు అర్హులందరికీ ఇవ్వాలని, జిల్లాలో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ పట్టాలు ఇచ్చి కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. అదేవిధంగా అర్హులైన వారందరికీ పెన్షన్లు రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే వేసుకున్న గుడిసెవాసులకు పట్టాలు ఇవ్వాలన్నారు. నర్మెట్ట మండలం వెల్దండ గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లను హైకోర్టును ఆశ్రయించిన పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఇర్రి అహల్య సంబరాజు యాదగిరి, రాపర్తి సోమన్న, బొట్ల శేఖర్, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, పోతుకునూరి ఉపేందర్, రమేష్, భూక్య చందునాయక్, ఎండి.అజారుద్దీన్, యకన్న, ఎండి.షబానా, బిట్ల గణేష్, చిట్యాల సోమన్న, బెల్లంకొండ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆదరణ పొందే ఏకైక పత్రిక 'నవతెలంగాణ' దినపత్రిక






- ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలవాలి
- సమగ్ర విశిష్ట కథనాలు అందించాలి
- నూతన సంవత్సర క్యాలెండర్ -2025 ఆవిష్కరణ

**నవతెలంగాణ-నర్మెట్ట**

ప్రజా ఆదరణ పొందే ఏకైక పత్రిక నవతెలంగాణ దినపత్రిక అని, ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తూ మరింత సమగ్ర విశిష్ట కథనాలు అందిస్తున్నా రని జనగామ జిల్లా కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షుడు గంగం నరసింహారెడ్డి, జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి పరిదుల గౌడ్ లింగరాజు అన్నారు. శనివారం నర్మెట్ట కాంగ్రెస్‌కార్యాలయంలో 'నవతెలంగాణ-2025' నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. విలేకరులకు, ప్రజాప్రతినిధులకు, పాఠకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్రికలో ఉన్నది ఉన్నట్టుగా వార్తలురాసే ఏకైక పత్రిక 'నవతెలంగాణ' దినపత్రిక అన్నారు. నిత్యం ప్రజా సమస్యలు వెలికితీసే దినపత్రిక అని కొనియాడారు. నిజాన్ని నిర్భయంగా రాయడంలో నవతెలంగాణ ముం దుంటుందని అన్నారు. కార్మిక, కర్షక, శ్రామిక, రైతుల, పేదల, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నవ తెలంగాణ పత్రిక నిరంతరంకృషి చేయాలని ప్రజా సమస్యలను వెలికితీస్తూ సమస్యల పరిష్కారంలో తన వంతుపాత్ర పోషిస్తున్న నవతెలంగాణ పత్రిక ప్రజల పత్రికని కొనియాడారు. నవ తెలంగాణ తనదైన ఒరవడిలో వార్తలను ప్రచురిస్తూ అందరి మన్ననలను పొందుతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళడమే కాకుండా ప్రజా సమస్యలను ప్రభుత్వం, అధికారులు, ప్రజాప్రతినిధులు ద ష్టికి తీసు కువస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారదిగా నిలుస్తుందని అన్నారు. . . నవతెలంగాణ పత్రిక ప్రజల మన్ననలు పొందుతూ, మరింత అభివద్ధి చెందాలని ఆకాంక్షించారు. నవతెలంగాణ పత్రిక యాజమాన్యానికి పాఠకులకు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ జిల్లా సీనియర్ నాయకులు జయరాం నాయక్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు చెవుల పర్శరాములు, పీఏసీఎస్ డైరెక్టర్ చంద్రమౌళి, మాజీ ఎంపీటీసీ కళ్యాణం మురళి,జిల్లా, నియోజకవర్గ ఉపాధ్యక్షులు లింగాల ప్రశాంత్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బుర్ర నరేష్ గౌడ్, మండల కోశాధికారి రాజు, మండల ఉపాధ్యక్షులు రవి, టౌన్ అధ్యక్షులు శ్రీధర్, మచ్చుపహాడ్ గ్రామ పార్టీ అధ్యక్షులు జడల రమేష్, అమ్మపురం గ్రామ నర్సు, యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు కనకరాజు వివిధ గ్రామాల అధ్యక్షులు, మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### వాస్తవాలను నిర్భయంగా వెలికి తీయాలి : సీఐ ఎం.అబ్బయ్య

వాస్తవాలను పాఠకుల ముందు చేరవేయడానికి పత్రికలు నిర్భయంగా వాస్తవాలను వెలికి తీయాలని సీఐ అబ్బయ్య అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో శనివారం 'నవతెలంగాణ క్యాలెండర్'ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడారు. ప్రజలపక్షాన, ప్రజాసమస్యల పరిష్కారం కోసం 'నవతెలంగాణ' పత్రిక చేస్తున్న కృషి ఎనలేనిదని అన్నారు. కార్మిక, కర్షక, ప్రజల హక్కుల సాధనకు, ప్రజలకు ప్రభుత్వాలకు వార ధిగా నవతెలంగాణ జర్నలిస్టులు అంకితభావంతో పనిచేడం అభినందనీయమన్నారు.

# ఘనంగా రాజేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

- సోమేశ్వరాలయాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తా
- పాఠశాలల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



**నవతెలంగాణ-పాలకుర్తి**

అమెరికాలో ప్రముఖ గుండె వైద్య నిపుణులు, హనుమండ్ల ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ హనుమాండ్ల రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డితో కలిసి రాజేందర్ రెడ్డి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ రాజేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిలు కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ హనుమండ్ల ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డాక్టర్ రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిలు గత 30 సంవత్సరాలుగా పాలకుర్తి నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. పేద ప్రజలను ఆదుకునేందుకు, మెరుగైన వైద్యం అందించేందుకు ఆసుపత్రులను నిర్మించారని తెలిపారు. పాఠశాలల అభివద్ధికి ఎంతో కషి చేశారని అన్నారు. ఝాన్సీ రెడ్డి రాజేందర్‌రెడ్డి దంపతులు చేసిన సేవా కార్యక్రమాలకు పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు అండగా నిలిచారని తెలిపారు. పుట్టినరోజు వేడుకల సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి చేసి మౌలిక సదుపాయాలు కల్పించాలని సంకల్పంతో పాఠశాలలకు ఆర్థిక సహాయాన్ని అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావుడియా మంజుల భాస్కర్‌నాయక్, వైస్‌చైర్మన్ అనుముల మల్లారెడ్డి, మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామిగౌడ్, ధారావత్‌సురేష్‌నాయక్,ఎర్రబెల్లి రాఘవ రావు, చిలువేరు కృష్ణమూర్తి, జలగం కుమార్, గడ్డం యాకసోమయ్య, గోనే మహేందర్‌రెడ్డి, కమ్మగాని నాగన్న గౌడ్, బొమ్మగాని భాస్కర్ గౌడ్, నలమాస రమేష్ గౌడ్, పెనుగొండ రమేష్, కోడూరుమురళీధర్‌రెడ్డి, మాచర్ల పుల్లయ్య పాల్గొన్నారు.

## ఉపాధ్యాయవృత్తి ఉన్నతమైనది : ఎమ్మెల్యే



**నవతెలంగాణ-పాలకుర్తి**

విద్యార్థిని, విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి ఉన్నత శిఖరాలకు ఎదిగేందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనదని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో గల క్యాంపు కార్యాలయంలో టీఎస్ పి ఆర్ టి యు క్యాలెండర్, డైరీ ని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అంతకుముందు హనుమండ్ల ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ హనుమాండ్ల రాజేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకల సందర్భంగా టీఎస్ పిఆర్టియు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులేనని రాజేందర్ రెడ్డి కొని ఆడారు. ఈ కార్యక్రమంలో తీగల శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొల్ల మహిపాల్ రెడ్డి, నూకల ఎల్లారెడ్డి, మిర్యాల సతీష్ రెడ్డి, మండల అధ్యక్ష, కార్యదర్శులు బైకానీ వెంకన్న, వడ్లకొండ శ్రీనివాస్, ఆర్.క్రాంతి కుమార్, నాయకులు టి శ్రీనివాసరావు, ఎం శైలజ, వెంకటరెడ్డి, హెచ్ఎం పాయం శోభారాణి, ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావుడియా మంజుల భాస్కర్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్ తోపాటు ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

## అంధుల హక్కుల సాధన కోసం ఉద్యమం

- బ్రెయిలీ లిపిని విస్తృత పరచాలి
- ఎన్‌పీఆర్డీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బిట్ల గణేష్
- ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి



**నవతెలంగాణ-జనగామ**

అందులు, పాక్షిక దష్టి లోపం కలిగినవారి హక్కుల పరిరక్షణకోసం ఉద్యమాలు చేస్తామని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్‌డీ) రాష్ట్ర ఉపాధ్యక్షులు బిట్ల గణేష్ అన్నారు. శుక్రవారం జనగామ పట్టణంలోని ప్రజాసంఘాల జిల్లా కార్యాలయంలో ఎన్పిఆర్డి జిల్లా అధ్యక్షులు పాముకుంట్ల చందు ఆధ్వర్యంలో అంతర్జాతీయ బ్రెయిలీ దినోత్సవాన్ని పురస్కరించుకొని లూయిస్ బ్రెయిలీ 216వ జయంతిని ఘనంగా నిర్వహించారు. లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బిట్ల గణేష్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం బ్రెయిలీ లిపిని విస్తృత పరచాలి అని డిమాండ్ చేశారు. బ్రెయిలీ లిపి ఆరు చుక్కలను ఉపయోగించి అక్షరాలు, అంకెలను స్పర్శ ద్వారా తెలుసుకోవడానికి దోహదం చేస్తుందన్నారు. శాస్త్ర, సాంకేతిక రంగంలో సైతం బ్రెయిలీ లిపి అందుబాటులో ఉండడం ద్వారా అనేక మంది అంధులు ఉన్నత విద్యావంతులు అవుతున్నారని తెలిపారు. దష్టి లోపం ఉన్న వారు సమాజంలో అన్ని రంగాల్లో నిలదొక్కుకునేందుకు అందరికీ సమాన అవకాశాలు పొందేందుకు, విద్య,ఉపాధి, బావవ్యక్తీకరణ స్వేచ్ఛ, చదువుకోవడానికి బ్రెయిలీ లిపి ఉపయోగపడుతుద న్నారు. అంతర్జాతీయ బ్రెయిలీ దినోత్సవం స్ఫూర్తితో అందులు, పాక్షిక దృష్టి లోపం కలిగినవారి హక్కుల కోసం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మాలోతు రాజ్ కుమార్, పట్టణ నాయకులు రావుల శ్రీనివాస్, సత్తయ్య, ఎం.డి.అన్వర్, వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## టెక్నికల్ అసిస్టెంట్ సస్పెన్షన్

**నవతెలంగాణ-మల్హర్‌రావు/మహాముత్తారం**

మండలంలో ఉపాధిహామీ టెక్నికల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఎల్.ప్రసాద్ సస్పెన్షన్‌కు గురయ్యారు. కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నరేశ్ శుక్రవారం సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు. మహాముత్తారం మండలంలోని దౌతుపల్లికి చెందిన పలువురి వద్ద ఇందిరమ్మ ఇళ్లమంజూరు పేరిట టెక్నికల్ అసిస్టెంట్ ప్రసాద్ ఇటీవల రూ. 500 చొప్పున సుమారు రూ.5వేలు అక్రమ వసూళ్లకు పాల్పడ్డారు. దీంతో బాధితులు గత నెల 31న మహాముత్తారం ఎంపీడీఓ శ్రీనివాస్‌రావుకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఎంపీడీఓ ఫిర్యాదు అంశాన్ని జిల్లా ఉన్నతాధికారులకు నివేదించారు. కలెక్టర్ ఆదేశాలతో డీఆర్డీఓ, ప్రసాద్ సస్పెన్షన్ వేటు వేశారు. విధులకు సంబంధించిన రికార్డులు, డిపార్ట్మెంట్ సిమ్ కార్డు ఎంఓడీఓకు అప్పగించడంతో పాటు విచారణ పూర్తయ్యేంత వరకు మండల కేంద్రాన్ని వదిలివెళ్లొద్దని టీఏ ప్రసాద్‌ను ఉన్నతాధికారులు ఉత్తర్వుల్లో ఆదేశించారు.

## అభివృద్ధి చేయలేకనే బీజేపీ మత రాజకీయాలు

### సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారి రవికుమార్

**నవతెలంగాణ-భూపాలపల్లి**

దేశాన్ని అభివృద్ధి చేయలేకనే, దానిని కప్పిపుచ్చుకునేందుకే కేంద్ర బిజెపి ప్రభుత్వం మత రాజకీయాలు చేస్తుందని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారి రవికుమార్ అన్నారు. శనివారం హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 3వ జయశంకర్ భూపాలపల్లి జిల్లా రాజకీయ శిక్షణ తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ...కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివద్ధి పైన దృష్టి పెట్టకుండా దేశంలో ప్రజలపై ఆర్థిక వ్యవస్థ దిగజారిపోతుందన్నారు. ప్రజల్లో కొనుగోలు శక్తి తగ్గుతుందని, నిరుద్యోగం పెరుగుతుందని, హత్యలు, అత్యాచారాలు పెరుగుతున్నాయని ఆరోపించారు. వీటిని ప్రశ్నించకుండా ప్రజల్ని దారి మళ్ళించడానికి మత ఉన్మాద రాజకీయాలు చేస్తుందని విమర్శించారు. దేశంలో గిరిజనురాలైన ద్రౌపది ముర్మును, రాష్ట్రపతిని చేశామని గొప్పలు చెప్పుకుంటున్న బీజేపీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా గిరిజనులపైన జరుగుతున్న దాడులను అరికట్టకపోవడం నిదర్శనం అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి గిరిజనుల పై చిత్తశుద్ధి ఉందో స్పష్టంగా కనబడుతుందన్నారు. దేశ ప్రజలకు మతము అనే రంగును పులిమి అడవులను సైతం ధ్వంసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వ సంపదను ప్రైవేటు కార్పోరేట్లకు దానం చేస్తున్నారని ఆరోపించారు.

నిత్యం దేశ పర్యటనలో ఉండే ప్రధానమంత్రి మోడీ దేశంలో రెండు సంవత్సరాలుగా మణిపూర్‌లో జరుగుతున్న మంటలు కనబడతలేవా అని ప్రశ్నించారు. ఒక్కసారి కూడా మణిపూర్ రాష్ట్రంకు వెళ్లి అక్కడ తెగల మధ్య జరుగుతున్న దాడులను నిర్మూలించకపోవడం అక్కడి ముఖ్యమంత్రి రెండు సంవత్సరాల తర్వాత కొన్ని వందల ప్రాణాలు కోల్పోయిన తర్వాత క్షమాపణలు చెప్పి సర్ది చెప్పుకోవడానికి పరిమితం అయిందన్నారు. దేశంలో ప్రజల జీవితాల్లో మార్పులు తీసుకొచ్చేందుకు ప్రత్యామ్నాయ పోరాటాలను సిపిఐ(ఎం) పార్టీ ఎంచుకోబోతుందని, నిరంతరం ప్రజల పక్షాన నిలబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి బందు సాయిలు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చెన్నూరి రమేష్, గుర్రం దేవేందర్, జిల్లా కమిటీ సభ్యులు ఆత్మకూరు శ్రీకాంత్, చింతల రజనీకాంత్, సంఘం ప్రీతి, ఆకుదారి రమేష్, గడప శేఖర్, కుంజాం బుదారంలతో పాటు 50మంది ప్రతినిధులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
5
ఆదివారం జనవరి 05, 2025 www.navatelangana.com



## ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణానికీ ఎమ్మెల్యే శంకుస్థాపన

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం మండల కేంద్రంలో ఎంపీడీవో ఆఫీస్ ప్రాంగణంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి, మోడల్ హౌస్ పనులకు మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్ శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో పేదలకు న్యాయం జరుగుతుందని, ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామమన్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్‌రావు, ఎంపీడీవో క్రాంతి కుమారి, డీసీసీ ఉపాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కదిరే సురేందర్, వేముల శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు ఎండీ. ఆయాబ్ ఖాన్, నారాయణరెడ్డి, సీహెచ్.యాదగిరి, కాళో, విజయ, మాజీ ఉపసర్పంచ్ వెంకన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అల్లం తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని హరించే హక్కు ఎవరికీ లేదు

**తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ఈసం సుధాకర్**



నవతెలంగాణ-గూడూరు

రాజ్యాంగాన్ని హరించే హక్కు ఎవరికీ లేదని తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ఈసం సుధాకర్ అన్నారు. శనివారం గూడూరు మండల కేంద్రంలో తుడుం దెబ్బ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు హాజరై మాట్లాడారు. 5వ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతంలోని 1950 భారత రాజ్యాంగంలోని గుర్తించినటువంటి షెడ్యూల్ గ్రామాలను తొలగించడం ఎవరివల్ల కాదని, రాజ్యాంగాన్ని హరించే హక్కు ఎవరికీ లేదని హెచ్చరించారు. ఆదివాసి ప్రజలు అభద్రతకు గురికాకూడదని, ఆదివాసి చట్టాలు, జీవోల అమలు కోసం ఆదివాసీ ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలన్నారు కోర్టు వ్యవహారాల సమస్యలు లీగల్ డాక్యుమెంట్ షెడ్యూల్ గ్రామాల లిస్టు తదితర అంశాలను పరిశీలిస్తూ, సేకరిస్తూ కోర్టులోనే ఉత్పన్నమయ్య సమస్యలకు సిద్ధమవ్వాలని తెలియజేస్తూ లీగల్ అడ్వయిజర్ కమిటీని ఆదివాసి అడ్వకేట్లతో నియమించి లీగల్ సమస్యలను పరిష్కరించుకోవడానికి తదితర అంశాలపై చర్చించినట్లు తెలిపారు. భవిష్యత్తు కార్యాచరణ రెండు మూడు రోజులలో తయారుచేసి నివేదిక ప్రకారం పోరాట కార్యక్రమం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈసమావేశంలో తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి పడిగే నాగేశ్వరరావు దొర, జిల్లా అధ్యక్షులు బుల్లి సారయ్య, జేసీ కన్వీనర్ కొట్టెం ముఖర్జీ దొర, తాటి సునీల్, కొట్టం వజ్జయ్య, పూనమ్ యాకయ్య, పడగా మంగయ్య, బత్తుల రామయ్య దొర, ఈసం మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపిన రైతులు



నవతెలంగాణ-బయ్యారం:

మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో గత మూడు రోజులుగా ఎరువుల ఈ-పాస్ మిషన్‌లో సర్వర్ పని చేయక రైతులు యూరియా తీసుకెళ్లడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న సంఘ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి శనివారం ఈ-పాస్ మిషన్ విషయంలో సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. సంఘంలో ఎరువుల పంపిణీకి ఎలాంటి ఆటంకం లేకుండా చూడాలని. రైతులు వారి ఆధార్ కార్డులను ఇచ్చి మాన్యువల్‌గా బిల్లులు రాయించుకొని ఎరువులను తీసుకెళ్లాలని కోరారు. ఎరువుల పంపిణీకి ఎలాంటి ఆటంకం లేకుండా చేసిన చైర్మన్ మూల మధుకర్‌రెడ్డికి రైతులు ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## సీఐటీయూ ట్రేడ్ యూనియన్ ద్వారా కార్మిక సమస్యలు పరిష్కారం.



నవతెలంగాణ -మరిపెడ

కార్మిక సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ ట్రేడ్ యూనియన్ ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయని బీసీ డబ్ల్యూ ఎఫ్, సీఐటీయూ మండల సహాయ కార్యదర్శి సూరబోయిన భిక్షం అన్నారు. శనివారం మరిపెడ పట్టణంలో భవన నిర్మాణ కార్మిక సంఘం కార్మికుల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న సంఘం సీఐటీయూ అన్నారు. సంఘం ద్వారా కార్మిక సమస్యలు పరిష్కరించుకున్నామన్నారు. ప్రతి కార్మికుడు లేబర్ కార్డు తీసుకోవాలని, లేబర్ కార్డు ద్వారా కార్మికులకు ఉపయోగపడుతుందన్నారు. ఈకార్యక్రమంలో సురబోయిన స్వరాజ్యం, సిదుముల్లా వెంకన్న, తుమ్మనబోయిన వెంకన్న, గంధసిరి వెంకన్న, బానోతుశంకర్, భూక్యా బాలు నాయక్, బానోతు జమ్మల నాయక్, బానోతు వెంకన్న తదితరులు ఉన్నారు.


## ఇసుక అక్రమ వ్యాపారం చేస్తే చర్యలు

**ఆనకట్ట తండాలో 115 ట్రాక్టర్ల ఇసుక సీజ్**

**తహసిల్దార్ డి.సైదులు**

నవతెలంగాణ-మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం అజ్మీరాతండా గ్రామపంచాయతీ పరిధిలోని ఆనకట్ట తండాలో అక్రమంగా నిల్వ ఉంచిన 115 ట్రక్కుల ఇసుక కుప్పలను సీజ్ చేశారు. శనివారం ఆనకట్ట తండాలో ఎస్‌హెచ్‌వో బి.సతీష్‌గౌడ్‌తో కలిసి ఆయన పర్యటించారు. ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త చట్టాల వల్ల అక్రమ వ్యాపారాలు నిషేధించబడినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమ రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ప్రభుత్వ భవనాల నిర్మాణాలకు ప్రభుత్వ అనుమతులు ఉంటాయని, పర్మిషన్ లేకుండా అక్రమ నిల్వలు చేయకూడదని రైతులకు, ట్రాక్టరు డ్రైవర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల గొంతుక నవతెలంగాణ పత్రిక

**టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్**

నవతెలంగాణ-గూడూరు



నిరంతరం ప్రజల సమస్యలను వెలికితీస్తూ ప్రజల గొంతుకగా గుర్తింపు పొందింది నవతెలంగాణ పత్రిక అని టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్ అన్నారు. శనివారం హైదరాబాద్‌లో మహబూబాబాద్ జిల్లాకు సంబంధించిన నవతెలంగాణ పత్రిక క్యాలండర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా నవతెలంగాణ పత్రికా యజమాన్యాన్ని అభినందించారు. ఈకార్యక్రమంలో గూడూరు నవతెలంగాణ విలేఖరి అబ్బు మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బుడిగ సతీష్ గౌడ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఎజెన్సీ గ్రామాల అభివృద్ధే ప్రధాన ధ్యేయం..

- మండలంలో ఎమ్మెల్యే మురళీనాయక్ పర్యటన
- పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

నవతెలంగాణ-గూడూరు

మండలంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ విస్తృత పర్యటన చేపట్టారు. మొదట మండలంలోని ఎర్రగుంటతండా గ్రామ సమీపంలో ఇండికేటర్ స్కూల్ నిర్మాణం కోసం స్థల పరిశీలన చేశారు. తదుపరి మండలంలోని మాచర్ల గ్రామంలో ఎస్ఆర్ ఈజీఎస్ఎస్ నిధుల ద్వారా నిర్మాణం చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు, తదుపరి మచ్చర్ల గ్రామంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకతీతంగా



గ్రామాభివృద్ధికి కృషి చేయాలన్నారు. గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఏజెన్సీ గ్రామాల అభివృద్ధే ప్రధాన ధ్యేయంగా నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు



ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

### అంబులెన్స్‌లను ప్రారంభించిన ఎమ్మెల్యే

మండల కేంద్రంలోని 108,102 అంబులెన్స్‌లను ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వైద్యం పట్ల ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిందని ఆధునిక పరికరాలతో అనుసంధానించబడిన అంబులెన్స్‌లను కేటాయించి ఏజెన్సీలో ఉచిత సేవలందించేవిధంగా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టిందన్నారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టే వెంకన్న, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరేష్ రెడ్డి, ముఖర్జీ, నరసయ్య, స్థానిక నాయకులు, డీఎంహెచ్‌వో మురళీధర్, డిప్యూటీ ప్రమీల, ఎంసీహెచ్, ఎస్‌పీవో సారంగపాణి, అయోధ్యపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి యమున, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కొమురంభీం, స్వామి వివేకానంద మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ

- నివాళులర్పించిన ఎమ్మెల్యే మురళీనాయక్,
- ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పున: ప్రతిష్ట చేసిన స్వామి వివేకానంద, కొమురం భీం నూతన విగ్రహాలను శనివారం ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావులు ఆవిష్కరించారు.ఈసందర్భంగా విగ్రహాలకు పుల మాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. మహ బూబాబాద్‌లో కొమురం భీం విగ్రహ ఏర్పాటుకు కృషి చేసిన పెనుక ముత్తు దొర సతీమణి సుశీలను ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీం దర్‌రావు, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్నలు ఘనంగా సన్మానించి మాట్లాడారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నోముల రవీందర్, డీఈ ఉపేందర్, ఫ్లోర్ లీడర్లు చిట్యాల జనార్ధన్, సూర్ణపు సోమయ్య, అజయ్‌సారథి, స్థానిక కౌన్సిలర్లు మహమ్మద్ ఫరీద్, దండేబోయిన వెంకన్న, పోతరాజు రాజు, బానోతు హరిసింగ్, ఆరేంపుల విజయమ్మ, మార్నేని శ్రీదేవి రఘు, బోనగిరి గోపిరత్నం, గంగాధర్ డౌలాగర్ స్వాతిశంకర్, కోడి నాగలక్ష్మి శ్రీను, భూక్య సునీత రవి, కర్పూరపు గోపి, అంబాల జ్యోత్స్న, శివ కో-ఆప్షన్ సభ్యులు నిమ్మల శ్రీనివాస్, వివిధ కుల, సామాజిక సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు, విద్యావంతులు, అధికారులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ రైతు భరోసా నిధులు వెంటనే జమ చేయాలి

- వామపక్ష పార్టీల నాయకుల డిమాండ్

నవతెలంగాణ-తొర్రూరు

ఎన్నో ఆశలతో రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తారని తెలంగాణ రాష్ట్ర ప్రజలు నమ్మి, కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి అధికారంలోకి తీసుకువచ్చి సంవత్సరకాలం గడిచినా ఎన్నికలలో ఇచ్చినా వాగ్దానాలను అమలు చేయలేక పోయిందని సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు బొల్లం అశోక్, సీపీఐఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు కొత్తపల్లి రవిలు అన్నారు. శనివారం స్థానిక రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వం రోజుకో తీరు ప్రకటనలు చేస్తూ రైతులను గందరగోళానికి గురి చేస్తుందన్నారు. నవంబరు 30వ తేదీన మహబూబ్ నగర్ జిల్లాలో రైతు పండగ పేరున పెట్టిన బహిరంగ సభలో రూ.రెండు లక్షల లోపు ఉన్న రైతులందరికీ మాఫీ చేస్తున్నామని ప్రకటించి నేటికీ 35 రోజులు అయినా ఇంతవరకు బ్యాంకులలో రైతుల ఖాతాలలో రుణమాఫీ జమ కాలేదన్నారు. దీంతో రైతులు కొత్త పంట రుణాలు తీసుకోవాలా? వద్దా? అనే మీమాంసలో రుణాలను రీ షెడ్యూల్ చేయక, మిత్తి భారం రైతుల మీద పడుతున్నదని, ప్రభుత్వం ప్రకటించిన విధంగా రుణమాఫీ దాదాపు 40 శాతం మంది రైతులకు కూడా కాలేదన్నారు. రెండు లక్షలకు పైగా ఉన్న రుణాల మాఫీ కూడా ఊసే ఎత్తట్లేదని, వృద్ధులకు ఇచ్చే ఆసరా పెన్షన్లు రూ. 4వేలు పెంపు వాగ్దానం ఇచ్చినా ఇంతవరకు దాని మాటే ఎత్తడం లేదన్నా రు. వ్యవసాయ కూలీలకురూ.12వేలు సంక్రాంతి పండగకు ఇస్తున్నామని ఏవిధంగా ప్రకటిస్తున్నారని ప్రశ్నించారు. మహిళలకు ఫ్రీ బస్సు తప్ప, ఈ ప్రభుత్వం అమలు చేశామని చెప్పే పథకాలు ఏ ఒక్కటి కూడా సంపూర్ణంగా అమలు కాక, తెలంగాణ



ప్రజలు ఏమి చేయాలో తెలియలేని స్థితిలో ఉన్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం అమలు చేసే విషయాలను మాత్రమే ప్రకటనలు చేసి, వాటిని సంపూర్ణంగా అమలు చేయాలని, దరఖాస్తుల పేరుమీద, సర్వేల పేరు మీద, కాలయాపన చేస్తూ రైతులను , తెలంగాణ ప్రజలను మోసం చేయొద్దని వారు డిమాండ్ చేశారు.సోమవారం జనవరి 6 జనవరి ఉదయం 11 గంటలకు సీపీఐ, సీపీఐ(ఎం), సీపీఐఎంఎల్ మాస్ లైన్ పార్టీలు రైతు సంఘాల ఆధ్వర్యంలో తొర్రూరు డివిజన్ కేంద్రాల్లో రాస్తారోకో నిర్వహిస్తామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి ఏ వాగ్దానాలు ఇచ్చారో ఆ వాగ్దానలను సంపూర్ణంగా అమలు చేసి, తెలంగాణ రైతులను ఆదుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఓమ భిక్షపతి, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి యాకుబ్, సీపీఐఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, సీపీఐ మండల కార్యదర్శి బందు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-తొర్రూరు



ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, ఆపదలో ఆదుకుంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ సభ్యత్వం ఉండి చనిపోయిన కార్యకర్తల కుటుంబాలకు ఇన్సూరెన్స్ చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్త ఇబ్బంది పడకూడదని ముందు చూపుతో కేసీఆర్ దేశంలోనే మొట్టమొదటిసారిగా కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవడంలో భాగంగా వారికి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి అండగా ఉన్న ఏకైక పార్టీగా బీఆర్ఎస్ పార్టీ అని తెలిపారు. అందులో భాగంగానే తొర్రూర్ మండలం అమ్మాపురం గ్రామానికి చెందిన అజ్మీర్ పంతులు, వెంకటాపురం గ్రామానికి చెందిన గుండాల నర్సయ్య కుటుంబాలకు రూ.2 లక్షల చెక్కులను అందజేశారు. ఈర్యక్రమంలో జిల్లా, మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటా

- మాజీ మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-పెద్దవంగర:

పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. చిన్నవంగర మాజీ ఎంపీటీసీ సభ్యులు బోధపెల్లి రేణుక అశోక్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి, తొర్రూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఎర్రబెల్లి బాధితుడిని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, ధైర్యం చెప్పారు. కార్యకర్తలే పట్టుకొమ్మలని ఆపదలో వారికి తోడుగా ఉంటామని చెప్పారు. ఎర్రబెల్లి వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, తొర్రూరు మాజీ జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, యూత్ మండల అధ్యక్షుడు కాసాని హరీష్, దుంపల వేణు తదితరులు ఉన్నారు.



## ఘనంగా డాక్టర్ రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

- విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేత

నవతెలంగాణ- తొర్రూర్‌రూరల్



ప్రముఖ వైద్యులు డాక్టర్ హనుమండ్ల రాజేందర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా తొర్రూరు మండలం చెర్లపాలెం గ్రామంలో డాక్టర్ హను మాండ్ల రాజేం దర్‌రెడ్డి జన్మదినాన్ని పురస్క రించుకుని, చెర్లపాలెం పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి ఝాన్సీ, డాక్టర్ రాజేందర్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రూ. 56 వేల నగదు ప్రోత్సాహం, పాఠశాలలో విద్యా రంగంలో ప్రతిభ చూపిన విద్యార్థిని, విద్యార్థులను ఎంపిక చేసి వారికి నగదు బహుమతులు అందించారు. ఈసందర్భంగా డాక్టర్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్య ప్రాధాన్యతను అవగాహన చేస్తూ, విద్యార్థుల అభ్యున్నతి కోసం ఇలాంటి ప్రోత్సాహక కార్యక్రమాలను నిర్వహించడం తమ బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి తమ పూర్తి సహాయాన్ని అందిస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి మాట్లాడుత. చెర్లపాలెం పాఠశాల విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు అందించేందుకు సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు..గ్రామస్తులందరూ విద్యకు ప్రాముఖ్యత ఇవ్వాలని, ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. సమాజ అభివృద్ధిలో విద్యకు మించి మరో సాధనం లేదని గుర్తు చేశారు. పాఠశాల విద్యార్థులు తాము సాధించిన విజయాలను కుటుంబ సభ్యుల, గ్రామస్థుల సమక్షంలో ప్రదర్శించారు. విద్యార్థులకు బహుమతుల రూపంలో డాక్టర్ రాజేందర్ రెడ్డి వారికి స్ఫూర్తిదాయకంగా నిలిచారు. ఈకార్యక్రమంలో తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి, ఝాన్సీ రాజేందర్‌రెడ్డి, కూతురు అల్లుడు స్వప్న మాన్, అమిత్‌మాన్, కాంగ్రెస్ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యానాయక్, మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, కాంగ్రెస్ నాయకులు చిత్తలూరి శ్రీనివాస్, మెరుగు మల్లేశంగౌడ్, నరేందర్‌రెడ్డి, ధరావత్ సోమన్న నర్సయ్య, ధర్మారపు మహేందర్, ప్రసాద్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, వెన్నెం సోమిరెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, రాయపల్లి రాజు, తండా రవి, మనోహర్, రాజేష్ యాదవ్, పెద్ది ప్రవీణ్‌గౌడ్, చంటి, గిరిధర్, రాంబాబు, మహేందర్, అన్వేష్, రమేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నవతెలంగాణ కథనానికి స్పందన

- పైప్‌లైన్ లీకేజీ పనులు ప్రారంభం
- స్పందించిన భగీరథ అధికారులు

నవతెలంగాణ-తొర్రూరు



లీక్ అవుతున్న మిషన్ భగీరథ ప్రధాన పైపులు అన్న నవతెలంగాణ కథనానికి మిషన్ భగీరథ అధికారులు శనివారం స్పందించారు. గత రెండు నెలలుగా మిషన్ భగీరథ ప్రధాన పైపు లీకై నీరు కలుషితమవుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదని పట్టణ ప్రజలు ఆరోపించారు. ఈసమస్యను ప్రజలు నవతెలంగాణ దృష్టికి తెచ్చారు. శుక్రవారం నవతెలంగాణలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించి చర్యలు చేపట్టారు. పట్టణ ప్రజలు నవతెలంగాణకు కృతజ్ఞతలు తెలిపారు.

## సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని ఉద్యమాలు చేయాలి

నవతెలంగాణ-మహబూబాబాద్



నేటి మహిళలు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని ఉద్యమాలు ఉధృతం చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం పట్టణ కార్యదర్శి మాజీ వార్డు కౌన్సిలర్ చాగంటి భాగ్యమ్మ పిలుపునిచ్చారు. శనివారం మహబూబాబాద్ పట్టణంలోని 30వ వార్డులోని గుండ్లకుంట కాలనీలో అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 194వ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు, కాలనీలో ఉన్న మహిళలందరూ ఈకార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేసి సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా మహిళా సంఘం పట్టణ కార్యదర్శి, మాజీ వార్డు కౌన్సిలర్ శాగంటి భాగ్యమ్మ మాట్లాడుతూ నేటి మహిళలందరూ సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని మహిళా హక్కుల కోసం ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. సమావేశం అనంతరం మహిళా సంఘం గుండ్ల కుంట కాలనీ మహిళా శాఖ కమిటీని ఎన్నుకున్నారు. శాఖ గౌరవాధ్యక్షులుగా తలారి శైలజ, గౌరవ సలహాదారులుగా దుడ్డేల సుజాత, అధ్యక్షులుగా పాక మౌనిక, కార్యదర్శిగా కందిపాటి సైదమ్మ, కమిటీ సభ్యులుగా మరో 10 మందిని ఎన్నుకున్నారు.

## మహిళ విద్యకు మాతృమూర్తి సావిత్రి బాయిపూలే

**సీపీఐ(ఎం) ఐద్వా అధ్వర్యంలో జయంతి వేడుకలు**

నవతెలంగాణ-గార్ల:



భారత దేశంలో మహిళల విద్యలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చి మహిళా విద్యకు మాతృమూర్తిగా నిలిచిన క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే అని సీపీఐ(ఎం) మండల నాయకులు వంగూరు పెద్దవెంకటేశ్వర్లు, ఐద్వా మండల అధ్యక్షురాలు మల్లెల నాగమణిలు అన్నారు. మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామంలో సీపీఐ(ఎం), ఐద్వా కమిటీల అధ్వర్యంలో శుక్రవారం రాత్రి సావిత్రి బాయిపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రి బాయిపూలే చిత్ర పటానికి నాగమణి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శాఖ కార్యదర్శి వంగూరి కొండయ్య అధ్యక్షతన జరిగిన జయంతి సభలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం సావిత్రి బాయిపూలే జయంతి రోజును మహిళ ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించడం గర్వించదగ్గ విషయమన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం), ఐద్వా నాయకులు వి.వీరభద్రం, బి.నరేష్, మాజీ ఎంపీటీసీ వి.పద్మ, బి.ఝాన్సీ, ఉపేందర్, సాయి, వెంకన్న, కె.బుజ్జి,వి.వసంత, ఎం.వాణి, వి.రాణి, సరోజన, నాగమణి, లక్ష్మీ తదితరులు ఉన్నారు.

## వ్యవసాయ మోటార్లు చోరి చేస్తున్న ముఠా అరెస్ట్..

నవతెలంగాణ-గార్ల:



రాత్రి సమయంలో బావులను, ఇండ్లను లక్ష్యంగా చేసుకొని కరెంటు మోటార్లను వరుస దొంగతనాలు చేస్తున్న ముఠా సభ్యులను అరెస్టు చేసినట్లు గార్ల, బయ్యారం సీఐ రవికుమార్ చెప్పారు. స్థానిక రక్షకభట నిలయంలో ఎస్సై ఎస్‌కె.యాకూబ్ పాషాతో కలిసి శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో సీఐ రవికుమార్ మాట్లాడారు. ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలోని మాదారం గ్రామానికి చెందిన ఇ.రాంబాబు, సి.వెంకటేశ్వర్లు, ఇ.చుక్కయ్య అనే ముగ్గురు వ్యక్తులు ఒక ముఠా గా ఏర్పడి మండలంలోని శేరిపురం గ్రామానికి చెందిన ఇద్దరు రైతులకు చెందిన వ్యవసాయ మోటార్లను చోరి చేసి వారి దగ్గర ఉన్న ద్విచక్ర వాహనం ద్వారా సమీపంలో ని కొండలమ్మ దేవాలయం సమీపంలో రోడ్డు పైకి వచ్చి ఏదైనా వాహనంలో తరలించేందుకు ప్రయత్నిస్తుండగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు చూసి పారిపోతుండగా పట్టుకున్నట్లు తెలిపారు. కాగా రాంబాబు, వెంకటేశ్వర్లు గతంలో మోటార్ల చోరీ కేసులో అరెస్టు అయి చేరో 18 రోజుల పాటు జైలు కు వెళ్ళి వచ్చి మరలా చోరి లకు పాల్పడుతున్నట్లు వెల్లడించారు. పట్టుబడిన మోటర్ల విలువ రూ.లక్ష ఉంటుందని తెలిపారు. పట్టుబడిన నిందితులను రిమాండ్ కు తరలించినట్లు చెప్పారు. ఈసమావేశంలో ఎఎస్సై లు నూరోద్దిన్, రవీందర్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మాజీ ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి పరామర్శ

నవతెలంగాణ-టేకుమట్ల



మండలంలోని ఆశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గ్రామ శాఖ అధ్యక్షుడు జెట్టి మహేందర్ తండ్రి కీ.శే.జెట్టి రాజయ్య మరణించగా భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి వారి ఇంటికి వెళ్లి వారి చిత్రపటం వద్ద నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మండల పార్టీ ప్రెసిడెంట్ సట్ల రవి, మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, మాజీ సర్పంచ్లు మహేష్, రవీందర్, మాజీ కో ఆప్షన్ సభ్యులు అబ్జల్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ మారం లింగారెడ్డి,మాజీ ఉప సర్పంచ్ శంకర్, సీనియర్ నాయకులు జంగపల్లి సారయ్య, నేరెళ్ల రామకృష్ణ, జెట్టి మధునయ్య ప్రభాకర్‌రావు, యూత్ నాయకులు అక్రమ్, మేడిపల్లి రవి, సోల్లేటి నరేష్, మద్దెల సిద్దూ, జెట్టి రఘు,గువ్వాడ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్‌క్లబ్ కమిటీకి 'నేరెళ్ల' సన్మానం

నవతెలంగాణ-టేకుమట్ల



టేకుమట్ల మండల నూతన ప్రెస్‌క్లబ్ కమిటీని మండల కార్మిక శాఖ అధ్యక్షుడు నేరెళ్ల రామకృష్ణ శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ సేవ చేయాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు బొంగోని నరేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి సంతోష్‌గౌడ్, ఉపాధ్యక్షులు అంబుల కుమార్‌యాదవ్, కార్యదర్శి ఆకునూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు చేపట్టాలి

**రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

నవతెలంగాణ-భూపాలపల్లి



రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం హైదరా బాద్ నుండి రవాణా శాఖ ప్రత్యేక కార్యదర్శి వికాస్ రాజ్‌తో కలిసి రోడ్డు భద్రతా ప్రమాణాలు, మాసో త్సవాలు నిర్వహణ తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని మంత్రి తెలిపారు. రోడ్డు భద్రత, ప్రాధాన్యతను దష్టిలో ఉంచుకొని ఈ నెల మొత్తం రహదారి భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖలను భాగస్వామ్యం చేస్తూ అవగాహన కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరేలా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ..ఆర్టీఓ, వైద్య, పంచాయతి రాజ్, జాతీయ రహదారులు, ఆబ్కారీ తదితర శాఖల అధికారులతో మాట్లాడుతూ జనవరి నెల మొత్తం రోడ్డు భద్రతా మాసోత్సవాలను నిర్వహించాలని ఆదేశించారు. అజాగ్రత్త, అధిక స్పీడు, వేగా నియంత్రణ లేకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని నిరంతరం తనిఖీలు చేయాలని తెలిపారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలు, పాటించాల్సిన నియమ నిబంధనలపై. అవగాహన కల్పించాలని అన్నారు. రోడ్ల పై ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులను అత్యవసర వైద్య సేవలకు ఆసు పత్రులకు తీసుకెళ్లాలనే ఒక ప్రణాళిక ఉండాలని, దీనిని పై అవగాహన కల్పించాలని అధి కారులకు ఆయన సూచించారు. జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన రోడ్ సేఫ్టీ కౌన్సిల్ సమావేశం నిర్వహించి, ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ గుర్తించి రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కలిగి ఉండేందుకు వివిధ పోటీలు నిర్వహించాలని తెలిపారు. సైన్ బోర్డులు ఉండేలా చర్యలు తీసుకో వాలని సూచించారు. యూనిసెఫ్ మార్గదర్శకాల ప్రకారం కాటారం, భూపాలపల్లి రెవెన్యూ డివిజన్ల వారిగా చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్ నెస్ పార్క్ ఏర్పాటు కు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ సంధాని, వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, డీఈఓ రాజేందర్, పీఆర్, ఆర్ అండ్ బి, జాతీయ రహదారుల ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్సీ,ఎస్టీ రిజర్వేషన్ వర్గీకరణ సదస్సును విజయవంతం చేయాలి

**తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేష్**

నవతెలంగాణ-ములుగు



ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్ వర్గీకరణ సదస్సును విజయవంతం చేయాలని తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేష్ తెలిపారు.ములుగు జిల్లా కేంద్రంలోని గ్రామపంచాయతీ సెమినార్ హాల్‌లో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ జిల్లా స్థాయి సమావేశం జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేష్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు.ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు పుట్ట రవి మాదిగ, తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి చింత కష్ణ మాట్లాడుతూ దేశంలోని వివిధ రాష్ట్రాలలో దళిత గిరిజనుల సంక్షేమ అభివృద్ధి, విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో అభివద్ధి సాధించాలని సుప్రీం కోర్టు ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్ వర్గీకరణ జడ్జిమెంట్ ఇచ్చిందని తెలిపారు. దీనికి సానుకూలంగా ప్రభుత్వాలు ఉన్నప్పటికీ నేటికీ కూడా దానికి కార్యచరణ రూపు దాల్చలేదు. ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నాయి. అందుకే రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ఆదివాసీ ప్రజా సంఘాలు, విద్యార్థులు ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్ వర్గీకరణ కొరకు పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు. వర్గీకరణ జరిగినప్పుడే ఎస్సీ,ఎస్టీలలో ఉన్నటువంటి చిన్న జాతులకు రిజర్వేషన్ ఫలాలు అంది అభివద్ధిలో ముందు ఉంటారని పేర్కొన్నారు. అందుకే మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఆధ్వర్యంలో 8జనవరి 2025 రోజున జరుగు సదస్సు కార్యక్రమానికి ఆదివాసి ప్రజలు, ఆదివాసి ప్రజా సంఘాలు, ఆదివాసి మహిళా సంఘం, ఆదివాసి విద్యార్థి సంఘం, మేధావులు తదితరులతో మంద కష్ణ మాదిగ ఉద్యమానికి సంపూర్ణ మద్దతుతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు వట్టం జనార్ధన్, ఆదివాసీ నాయక పోడ్ దెబ్బ ములుగు జిల్లా ఇంచార్జ్ గుర్రం రామన్న, నాయకపోడ్ ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు దళిత రత్న నెమలి నర్సయ్యమాదిగ ములుగు జిల్లా సాధన సమితి జిల్లా అధ్యక్షులు ముంజల భిక్షపతి, నాయకపోడ్ దెబ్బ విద్యార్థి విభాగం రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇండ్ల సమ్మయ్యనాయకపోడ్ నియోజక వర్గ ఇంచార్జీ ఏర్ని ధనుంజయ,తుడుందెబ్బ జిల్లా కార్యదర్శి వజ్జ రాజు, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఇరుగు పైడి పోడుదెబ్బ వాజేడు,వెంకటాపురం మండల అధ్యక్షులు , బానారీ సమ్మయ్య నాయక పోడ్ తుడుందెబ్బ ములుగు మండల నాయకులు కల్తి రంజిత్, వాసం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగుల వినూత్న నిరసన

నవతెలంగాణ-ములుగు



ములుగు జిల్లాల్లో సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె శనివారం నాటికి 26వ రోజుకు చేరుకుంది.గత సంవత్సరం రిలే నిరాహారదీక్షలు చేస్తున్న క్రమంలో అప్పటి టీపీసీసీ అధ్యక్షులు నేటి ముఖ్యమంత్రి హనుమకొండలోని ఏకశిలా పార్క్ యందు సమ్మె చేస్తున్న సందర్భంలో తెలంగాణ రాష్ట్రంలో ఆ నలుగురి ఉద్యోగాలు తీసేస్తే తప్పకుండా మీ ఉద్యోగాలు రెగ్యులర్ అవుతాయని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే తప్పకుండా 100రోజుల్లో మీయొక్క సమస్యలను పరిష్కరిస్తానని ఇచ్చిన హామీని ఈరోజు గుర్తు చేస్తూ ఎక్స్ ద్వారా సమగ్ర శిక్షా ములుగు జిల్లా నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మరియు ఎస్ఎంఎస్ ద్వారా సీతక్కకు గతంలో ఇచ్చిన మాటను గుర్తుచేస్తూ ఎస్ఎంఎస్ పంపడం జరిగింది. తప్పకుండా ఈరోజు జరిగే క్యాబినెట్ సమావేశంలో సమగ్ర శిక్షా ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చి మన సమగ్ర శిక్షా ఉద్యోగుల జీవితాలలో వెలుగు నింపాలని ప్రభుత్వానికి జెఎసి నాయకులు డిమాండ్ చేశారు. ఈ రోజు ఎమ్మార్పీఎస్ నాయకులు సంపూర్ణ మద్దతు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చల్లా భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమిడి కరుణాకర్, కోశాధికారి కుమార్ పాడియా, మహిళా అధ్యక్షురాలు జీవనప్రియ, ఉపాధ్యక్షులు ఎండీ ఫిరోజ్, చిరంజీవి,కార్యవర్గ సభ్యులు ప్రవీణ్, సుజాత, సమన్వయకర్తలు సమగ్ర శిక్షా ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు

**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొన్నం ప్రభాకర్**

**రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలి**

నవతెలంగాణ-ములుగు

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రతా మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం మంత్రి, హైదరాబాద్ నుంచి రోడ్లు, భవనాల శాఖ




స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పి షభరిష్, ఆర్డీఓ కే. వెంకటేష్‌లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేదని, దీని ప్రాధాన్యతను దష్టిలో ఉంచు కొని జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం చేపడుతు న్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ వినూత్నంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కార్యక్రమాలు ప్రతి గ్రామంలో జరగాలని అన్నారు. పిల్లల్లో రోడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత ప్రతి జిల్లా, మండల హెడ్ క్వార్టర్ లో భారీ ర్యాలీ చేపట్టాలని అన్నారు. ఈ వీడియో సమావేశంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థికి అపార్ ఐడి నమోదు చేయాలి

**సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారి అర్షం రాజు**

నవతెలంగాణ-ములుగు



జాతీయ నూతన విద్యా విధానం 2020 సిఫారసుల మేరకు వన్ నేషన్ - వన్ స్టూడెంట్ ఐడి అనే ఉద్దేశంతో ఆటోమేటెడ్ పర్మనెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్టరీ (ఏపిఏఆర్) అపార్ అనే 12 అంకెల గుర్తింపు సంఖ్యను ఇచ్చే ప్రక్రియను కేంద్రం 2023లో ప్రారంభించిందనీ సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారి అర్షం రాజు అన్నారు.శిశు తరగతి నుంచి ఉన్నత విద్య పూర్తయ్యే వరకు అదే నంబరు ఉంటుందన్నారు. ఈ గుర్తింపు సంఖ్య ను ట్రాక్ చేయడం ద్వారా విద్యార్థుల డ్రాప్ ఔట్ రేట్ తగ్గించడం, ఒక పాఠశాల నుంచి మరో పాఠశాలకు, ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి వెళ్లినా అతని అభ్యసన సామర్థ్యాలను పరిశీలించవచ్చుననీ,వివిధ ఉన్నత విద్య , ఉద్యోగ ఆన్లైన్ అప్లికేషన్ లను త్వరగా పూరించుటకు, భౌతికంగా సర్టిఫికెట్ లను కలిగి ఉండాల్సిన అవసరం లేకుండా డిజి లాకర్ ద్వారా విద్యార్థి వివరాలు నిక్షిప్తం కావడం వల్ల భవిష్యత్ తరాలలో ఈ ఆపార్ ఐడి చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు.కాబట్టి శిశు తరగతి నుండి 12వ తరగతి చదివే అందరు పిల్లలకు అపార్ ఐడి నమోదు చేయించాలని అన్ని యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు జిల్లా సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారి అర్షం రాజు తెలిపారు. ఈ అవకాశం జనవరి 31 వరకు మాత్రమే ఉంది కాబట్టి సమస్త యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని రికార్డులు సరిచేసి అందరు విద్యార్థులకు అపార్ ఐడి నమోదు చేయగలరన్నారు. నేటి వరకు జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలల్లోని 42000 మంది విద్యార్థులకు గాను అత్యల్పంగా 1772 మంది విద్యార్థులకు మాత్రమే అపార్ ఐడి జెనరేట్ చేశారని,కాబట్టి గడువులోగా కావాల్సిన మార్పులు చేసుకొని అందరు విద్యార్థులకు అపార్ ఐడి నమోదు చేయాలన్నారు.

## సోషల్ టాలెంట్ టెస్ట్‌లోఎంజెపి విద్యార్థి ప్రతిభ

నవతెలంగాణ-రేగొండ

జిల్లా స్థాయిలో తెలంగాణ సోషల్ ఫోరం ఆధ్వర్యంలో శనివారం జరిగిన సోషల్ టాలెంట్‌టెస్ట్‌లో రేగొండ మహాత్మజ్యోతిబాపూలే గురుకుల విద్యాలయంలో పదో తరగతి చదువుతున్న బండి వరుణ్ సాయి జిల్లా స్థాయిలో రెండవ స్థానంలో నిలిచి రూ.1000రూపాయల నగదు బహుమతి గెలుచుకున్నాడు. దీనిలో భాగంగా పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు వైస్ ప్రిన్సిపాల్ రాజేందర్, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థిని అభినందించారు.

## మంథనిలో యథేచ్ఛగా ఇసుక దోపిడీ

**గోదావరిలో మట్టిరోడ్డు వేసి లూటీ చేస్తున్న పట్టించుకోని అధికారులు**

**మంథని నియోజకవర్గ మహిళా ఇంచార్జి కేదారి గీత**

నవతెలంగాణ-మహదేవపూర్



మంథని నియోజకవర్గంలో ఇసుక అక్రమ రవాణా విచ్చలవిడిగా కొనసాగుతుందని,అయినప్పటికీ అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ మంథని డివిజన్ మహిళా ఇన్‌చార్జి కేదారి గీత ఆరోపించారు. శనివారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ గోదావరిలో నుండి ఇసుక డంపింగ్ చేసు కొని, అక్కడి నుండి లోడింగ్ చేసు కోవాలి. కానీ గోదావరిలో మట్టి రోడ్డు వేసి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నప్పటికీ అధికారులు చోద్యం చూస్తుండటం దారుణ మన్నారు. దీంతో రాబోయో రోజుల్లో అన్నారం బ్యారేజీకి ప్రమాదం జరిగే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికా లోడ్‌తో వెళ్తున్న ఇసుక లారీల వల్ల గ్రావిటీ కెనాల్‌కు తీవ్ర ప్రమాదం పొంచి ఉందన్నారు.ఇసుక అక్రమ రవాణకు మంత్రి శ్రీధర్‌బాబు పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇసుక అక్రమ రవాణాను కట్టడి చేస్తామని హమీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఎందుకు ఆపలేకపోతున్నారో చెప్పాలని ప్రశ్నించారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎక్కడ ప్రమాదం జరిగినా ప్రెస్‌మీట్‌లు పెట్టి మాట్లాడిన శ్రీధర్‌బాబు ఇప్పుడు ఎందుకు మాట్లాడటం లేదని ఆవేదన వ్యక్త ంచేశారు. ఇప్పుడు వెంటనే శ్రీధర్ బాబు స్పందించి అక్రమ ఇసుక రవాణా దందాను ఆపేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# బాలలకు ఉత్తమ బాల్యాన్ని అందించడం మనందరి బాధ్యత

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కన్నయ్య లాల్**

నవతెలంగాణ-ములుగు




బాలలకు ఉత్తమ బాల్యాన్ని అందించడం మనందరి బాధ్యత అనీ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కన్నయ్య లాల్ అన్నారు.ములుగు జిల్లా కేంద్రం లోని సఖి సమావేశ మందిరంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగము ములుగు ఆధ్వర్యంలో ఆపరేషన్ స్మైల్-ఎక్సి " సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె ఓంకార్ అధ్యక్షతన శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కన్నయ్యలాల్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ ఓ అనాగరిక చర్య అని, మైనర్ పిల్లలను పనిలో పెట్టుకునే వారిని ఉపేక్షించే దన్నారు. బాల్యం అనేది ఎంతో అమూల్యమైన దశ అని మనిషి భవిష్యత్తుని నిర్ణయించేది బాల్యమే అని అన్నారు. తన బాల్యం ఎంత చక్కగా సాగితే మనిషి భవిష్యత్తు చాలా గొప్పగా ఉంటుందని అన్నారు.ముఖ్యంగా గ్రామస్థాయిలో విషయం పై చాటింపు కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి అని అన్నారు. అలాగే బాల కార్మికులు, మైనర్ పిల్లలు భాగస్వామ్యం అయ్యేలా వర్గాల ప్రతినిధులతో వాట్సాప్ గ్రూప్‌లను ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలన్నారు. ఆపరేషన్ స్మైల్ లో భాగస్వా ములైన సిబ్బందికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ తరపున సంపూర్ణ సహకారం ఉంటుందని అన్నారు. అనంతరం ఏజెఎఫ్సీఎం జడ్జి సౌఖ్య మాట్లాడుతూ సమాజంలో అత్యంత సున్నితమైన దశ బాల్యం అని అన్నారు. అలాంటి బాల్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిదని అన్నారు. మైనర్ పిల్లలను పనిలో పెట్టుకున్నట్లయితే వారు ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవు అని అన్నారు.అనంతరం బాలల సంక్షేమ సమితి చైర్పర్సన్ వసుధ మాట్లాడుతూ బాల కార్మికులను గుర్తించడం, వారిని సంరక్షించడం ఎంతముఖ్యమో ఆ సమస్య తీవ్రతను తగ్గించడం కూడా అంతే ముఖ్యం అని అన్నారు. బెంచ్ కి వచ్చే ప్రతీ కేసుకి సంబంధించి ప్రొఫైల్ లు అన్నీ పటిష్టంగా నిర్వహించాలని, బాల కార్మిక వ్యవస్థ అంటేనే పిల్లల జీవితాలను, హక్కులను దుర్వినియోగం చేయడం, సున్నితమయిన బాల్యం పై వివిధ రకాలుగా హింసను ప్రేరేపించడం వంటి చర్యలను నిరోధించడానికి ఈ ఆపరేషన్ స్మైల్ ను నిర్వ హించడం జరుగుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎల్ఓ వినోద, జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఓంకార్, జేజేబి సభ్యులు సుభాష్, డిపిఓ రమణ మూర్తి, మంగపేట, ములుగు ఎస్సై లు సురేష్ , ఇమ్మాన్యుయేల్, ఏహెచ్టియు మహిళా ఎస్సై మౌనిక, డిసిపియు ప్రొటెక్షన్ ఆఫీసర్లు పి క్రిష్ణవేణి, ఎస్ హరికష్ణ, డి సంజీవ, సిబ్బంది జ్యోతి, సుమన్, రాజు, నరేష్, సదయ్య, సిహెచ్ఎల్ కోఆర్డినేటర్ నరేష్, సిబ్బంది నాగమణి, చంటి, జిల్లాలోని డిసిఆర్బి విభాగం, వివిధ మండలాల పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉనికి కోసమే బీఆర్ఎస్ దీక్షలు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్



డబుల్‌బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో చిత్తశు ద్ధితో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సమస్య ఒక నియోజకవర్గానిదే కాదని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అంశం అని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దేవన్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత విధివిధానాలు మారాయని, వాటికి అనుగుణంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ ఇళ్లను అందించేందుకు ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. భాస్కర్ గడ్డలో బీఆర్ఎస్ నాయకులు కేటాయించిన డబుల్ బెడ్రూంల్లో 392మంది లబ్దిదారుల్లో 300లకు పైగా ఇళ్లులు ఉన్న వారి దగ్గర లంచాలు తీసుకొని కేటాయించినవే అని బీఆర్ఎస్ నాయకులు ఉనికి కోసం దీక్షలు చేస్తున్నారని దుయ్యబట్టారు. దీక్షలు చేపట్టి ప్రజలను తప్పు త్రోవపట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని, ప్రజలు బీఆర్ఎస్ నాయకులను నమ్మరన్నారు. నిరుపేదలకు డబుల్ బెడ్రూంలు కేటాయించే విధంగా అధికారులతో ఎమ్మెల్యే సత్యనారాయణరావు సర్వే చేయించారన్నారు. పాత లబ్దిదారుల్లోని పేదలతో పాటు, పార్టీలకతీతంగా పేదలకు ఇండ్లు కేటాయించడం జరుగు తుందన్నారు. బీఆర్ఎస్ నాయకులు ప్రజలను. లబ్దిదారులను తప్పుత్రోవపట్టించేందుకు దీక్షలు చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ ఖండిస్తుందన్నారు. సమావేశంలో కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, ఆకుల మహేందర్, ఐఎన్టీయూసీ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు మధుకర్ రెడ్డి, బీర్తి పద్మ, సహదేవ్, తాటి అశోక్, కడారి మాలతి తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

**మోకాళ్లపై కూర్చొని నిరసన**

**ఆ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కంకల రాజయ్య, జిల్లాఅధ్యక్షులు చాంద్ పాషా**

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్




సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కంకల రాజయ్య, జిల్లా అధ్యక్షులు చాంద్ పాషా అన్నారు. శాసనసభ ఎన్నికల ముందు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సమగ్ర శిక్ష ఉద్యోగులు మోకాళ్లపై కూర్చొని నిరసన తెలిపారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నక్క తిరుపతి, కుమారస్వామి, జిల్లా బాధ్యులు రామయ్య ఆర్‌పిసి రాష్ట్ర అధ్యక్షుడు పెండ్యాల దేవరాజు మద్దతు తెలిపారు. న్యాయమైన సమస్యలు తీర్చాలని డిమాండ్ చేస్తూ సమగ్ర శిక్షా ఒప్పంద ఉద్యోగులు చేపట్టిన నిరసన దీక్ష శనివారం 26వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కంకల రాజయ్య, జిల్లాఅధ్యక్షులు చాంద్‌పాషా, ప్రధాన కార్యదర్శి తోకల వేణు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేయాలని, ఉద్యోగులకు 10లక్షల హెల్త్ కార్డులు, సమగ్ర శిక్ష మహిళా ఉద్యోగులకు 108రోజులు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు, 61ఏండ్లు నిండిన ఉద్యోగులకు 20లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్. మరణించిన ఉద్యోగ కుటుంబాలకు 15 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.సమగ్ర శిక్ష ఉద్యోగులు చాలీచాలని వేతనంతో అత్యంత దుర్భర పరిస్థితులలో జీవనం గడుపుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.రెగ్యులర్ చేయాలని, లేనిపక్షంలో పే స్కేల్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా బాధ్యులు మహేందర్‌రెడ్డి, చంద్రకళ, నరేష్, రాజు, తిరుపతి, సుదర్శన్, కనకలక్ష్మి, సతీష్, రాజు, కుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సోహం అకాడమీ రోబోటిక్స్ శిక్షణ విజయవంతం

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**


నవతెలంగాణ-ములుగు



ములుగు జిల్లాలో విద్యా రంగంలో సృజనాత్మకతను ప్రోత్సహించే లక్ష్యంతో సోహం అకాడమీ ఆధ్వర్యంలో రోబోటిక్స్ ఇన్ అకాడెమిక్స్ (ఆర్ఐఏ) కార్యక్రమం ములుగు జిల్లాలో గొప్ప విజయాన్ని సాధించిందనీ, ఒకే రోజు 10 పాఠశాలల్లో 1,088 మంది విద్యార్థులకు రోబోటిక్స్ శిక్షణ విజయవంతంగా అందించారనీ జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ టిజిఎస్డబ్ల్యూఆర్ఎస్ బాయ్స్, బండారు పల్లి పాఠశాలలను సందర్శించి విద్యార్థులను ప్రోత్సహించారు. శిక్షణ పొందిన పాఠశాలలు కేజీబీవీ చల్వాయి-113, టీజీఎంఎస్ జవహర్ నగర్-69, టీజీఎంఎస్ చల్వాయి-109, టిడబ్ల్యూఆర్ఈఎస్ బాయ్స్, ఇంచెర్ల-112, ములుగు-89, కేజీబీవీ, జెడ్పిహెచ్ఎస్ వెంకటాపూర్-54, టీజీఎమ్ఎస్ బండారు పల్లి -127, టి జి ఎస్ డబ్ల్యూఆర్ఎస్ బాయ్స్, జకారం-136, గర్ల్స్, ములుగు-138, బాయ్స్, బండారు పల్లి-141, మొత్తం విద్యార్థులు: 1,088 శిక్షణకర్తలు: 120ం మంది హైదరాబాదు కాలేజీల విద్యార్థులు, గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ( జిడిసి), ములుగు, మహర్షి డిగ్రీ కాలేజ్, ములుగు విద్యార్థులు ప్రత్యేక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, విద్యార్థులు రోబోటిక్స్ యొక్క ప్రాథమిక సూత్రాలను నేర్చుకున్నారు. విద్యార్థులందరికీ సర్టిఫికెట్లు, ప్రతి పాఠశాలకు రోబోటిక్స్ కిట్స్ పంపిణీ చేశారు. శిక్షణ తర్వాత విద్యార్థులు ఏడాది పొడవునా ఇన్నోవేషన్ ఛాలెంజ్‌లలో పాల్గొంటారు. దీనితో పాటు, వారు స్థానిక మరియు వార్షిక రోబోటిక్స్ ప్రదర్శనల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకుంటారు. టిజిఎస్డబ్ల్యూఆర్ఎస్ బాయ్స్, బండారుపల్లి పాఠశాలలను సందర్శించి విద్యార్థులను ప్రోత్సహించారు. డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ (డిఈఓ) పాణిని డిస్ట్రిక్ట్ సైన్స్ ఆఫీసర్ (డీఎస్ఓ) జయదేవ్ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో కీలకపాత్ర పోషించారు. ఈ కార్యక్రమానికి ఎన్టిటి డిఎటిపి సంస్థ సిఎస్ఆర్ మద్దతు అందించిందనీ, సోహం అకాడమీ ప్రతినిధులు మాట్లాడుతూ రోబోటిక్స్ విద్య ద్వారా విద్యార్థుల్లో సజనాత్మకతను పెంపొందించడం, సమస్య పరిష్కార నైపుణ్యాలను మెరుగుపరచడం మా లక్ష్యం" అని పేర్కొన్నారు.తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించబడుతున్న అతిపెద్ద రోబోటిక్స్ విద్యా కార్యక్రమం, ఇప్పటివరకు 18 జిల్లాల్లో 318 పాఠశాలలలో 53,585 మంది విద్యార్థులు శిక్షణ పొందారు. త్వరలో మరిన్ని జిల్లాల్లో శిక్షణ కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయనీ, ములుగు జిల్లాలో ఈ శిక్షణ కార్యక్రమం విద్యార్థుల భవిష్యత్తు అభివద్ధికి మరిన్ని అవకాశాలను సష్టిస్తోందన్నారు.

## విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ


నవతెలంగాణ-మంగపేట



మండలంలోని రాజుపేట జడ్పీ పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయుడు బెజగం సునీల్ కుమార్ ఉచితంగా భోజనం ప్లేట్లను పంపిణీ చేశాడు. శనివారం రాజుపేట జడ్పీ పాఠశాలలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బానోతు బాలాజీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపాధ్యాయుడు సునీల్ కుమార్ విద్యార్థులకు ప్లేట్లను బహుకరించాడు. అనంతరం ఆయన మాట్లాడుతూ జనగామ జిల్లాలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వర్తిస్తున్న తను తన తల్లిదండ్రులు బెజగం రాజమౌళి వేదమనిల జ్ఞాపకార్థం విద్యార్థులకు 249 ప్లేట్లను ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపాడు.

## ఎగ్జామ్ ప్యాడ్లు పెన్నుల పంపిణీ

నవతెలంగాణ-మంగపేట



మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు జవంగుల రవి ఎగ్జామ్ ప్యాడ్లను పెన్నులను ఉచితంగా పంపిణీ చేశాడు. ఈ సందర్భంగా రవి మాట్లా డుతూ మంగపేట మాజీ సర్పంచ్ అయి న తన తండ్రి జవంగుల చంద్రశేఖర్ జ్ఞాపకార్థం పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 40మంది విద్యార్థులకు పరీక్షల రాసుకునేందుకు అవసరమైన ఎగ్జామ్ ప్యాడ్‌లను పెన్నులను పెన్సిళ్లను స్కేల్ లను ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపాడు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పోదెం మేనక ఉపాధ్యాయ బృదం పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
ఆదివారం జనవరి 05, 2025
www.navatelangana.com



# మహిళాశక్తి పథకం ద్వారా చేపల విక్రయాలు

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**నవతెలంగాణ-భూపాలపల్లి**



ఇందిరా మహిళా శక్తి పథకం ద్వార సంచార చేపల విక్రయాలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో మత్స్య శాఖ ఆధ్వర్యంలో సంచార వాహనాన్ని మహిళాశక్తి సంఘాలకు అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపటిన ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా సంచార చేపల విక్రయానికి 10లక్షల విలువ గల సంచార చేపల విక్రయ వాహనం మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ పథకం ద్యారా చేపల వ్యాపారం, తినడానికి తయారుగా ఉన్నచేపల ఉత్పత్తులు, విలువ పెంచే ఉత్పత్తుల తయారీ, చేపల ఆహార వ్యాపారం చేకుకోవడానికి లబ్ధిదారులకు సంచార మత్స్య విక్రయ వాహనాలు లబ్ధిదారునికి అందజేయటం జరిగిందని తెలిపారు. ఇందిరా మహిళ శక్తి పథకం ద్యారా జయశంకర్ భుపాలపల్లి జిల్లాలోని మల్హార్ మండలంలో తాడిచెర్ల గ్రామానికి చెందిన శ్రీమతి చిగిరి మీనకు మూడు రోజుల పాటు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ శిక్షణ ఇచ్చి 60శాతం సబ్సిడీతో సంచార మత్స్య విక్రయ వాహనం ఇవ్వడం జరిగిందని తెలిపారు.

# లబ్దిదారులకు నాణ్యమైన సేవలు అందించాలి

## జిల్లా సంక్షేమ అధికారిణి కూచన శిరీష

**నవతెలంగాణ-ములుగు**



ఐసిడిఎస్ సిబ్బంది అందరూ క్షేత్రస్థాయిలో అంకితభావంతో లబ్ది దారులకు నాణ్యమైన సేవలు అందించి ములుగు జిల్లాను అన్ని అంశాల్లో ముందంజలో నిలపాలనీ జిల్లా సంక్షేమ అధికారిణి కూచన శిరీష అన్నారు. శనివారం ములుగు జిల్లా కేంద్రం లోని జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో జిల్లాలోని 4 ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలోని అన్ని సెక్టార్ల సూపర్వైజర్లు, జిల్లా, ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీస్ లో పనిచేయుచున్న కార్యాలయ సిబ్బంది, ఐటి వింగ్ జిల్లా కోఆర్డినేటర్, పోషణ్ అభియాన్ సిబ్బందితో ఐసిడిఎస్ ద్వారా జిల్లాలో జరుగుతున్న వివిధ కార్యక్రమాలపై సమీక్షా సమావేశము నిర్వ హించారు. ఈ సందర్భంగా గతనెల నిర్వహించిన సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు వాటి అమలు స్థితిగతులను పరిశీలించారు. అనంతరం జిల్లా సంక్షేమ అధికారిణి శిరీష మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ఐసిడిఎస్ సేవలను మరింత పటిష్టంగా అమలు చేయడంపై మహిళాభివద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క రాష్ట్రస్థాయిలో సమీక్షా సమావేశంను నిర్వహించారని తెలి పారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా లబ్దిదారులకు ఐసిడిఎస్ ద్వారా సమగ్రమైన సేవలను ఎలా అందించాలని అన్ని జిల్లాల జిల్లా సంక్షేమ అదికారులకు దిశా నిర్దేశం చేశారని తెలిపారు. అందులో భాగంగానే జిల్లాలో ఈ సమీక్షా సమా వేశాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. లబ్దిదారులకు సకాలంలో నాణ్యమైన సేవలు అందాలంటే జిల్లాలో ఉన్న సిడిపిఓ లు, వివిధ సెక్టార్ల సూపర్వైజర్లు, పోషణ్ అభియాన్ సిబ్బంది కార్యాలయ సిబ్బంది అందరు సమన్వ యంతో పని చేయాలని సూచించారు. కార్య టక్రమంలో ము లుగు, తాడ్వాయి, ఏటూరునాగారం, వెంకటాపురం ప్రాజెక్టుల పరిధిలోని అన్ని సెక్టార్ల సూపర్వైజర్లు, జిల్లా, ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీస్ లో పనిచేయుచున్న కార్యాలయ సిబ్బంది, ఐటి వింగ్ జిల్లా కోఆర్డినేటర్ పోషణ్ అభియాన్ సిబ్బందితో పాల్గొన్నారు.

# తెలంగాణ వసతి గృహ అధికారుల ఫోరం జిల్లా అధ్యక్షురాలుగా సరిత, ప్రధాన కార్యదర్శిగా ప్రశాంత్ ఎన్నిక

**నవతెలంగాణ-ములుగు**



తెలంగాణ వసతి గృహ అధికారుల ఫోరం జిల్లా అధ్యక్షురాలుగా సరిత, ప్రధాన కార్యదర్శి జి ప్రశాంత్ శనివారం ఏక గ్రీవంగా ఎన్ను కున్నారు. టిఎన్జివోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలురాజు అధ్యక్షతన తెలంగాణ హాస్టల్ వెల్ఫేర్ అధికారుల ఫోరం ఎన్నికలు టీఎన్జీవోస్ భవన్ ములుగులో నిర్వహించారు.ఎన్నికల అధికారిగా మేడి చైతన్య జిల్లా కార్యదర్శి వ్యవహరించారు. ఫోరం అధ్యక్షురాలిగా సరిత, కార్యదర్శిగా జి. ప్రశాంత్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. వి .రంగారావు అసోసియేట్ ప్రెసిడెంట్, డి చక్రవర్తి కోశాధికారి, వైస్ ప్రెసిడెంట్ గా జె .శ్రీనివాస్, పి శ్రీలత, పి మానస, సహ కార్యదర్శులుగా టీ రవి, బి కుమారస్వామి, ఏ రేణుక, ఇ .ఓదెమ్మ ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఎన్ .నాగరాజు పబ్లిసిటీ సెక్రటరీ, ఎం లక్ష్మి కల్చరల్ సెక్రెటరీ, ఇ.ప్రతాప్ ఆఫీస్ సెక్రటరి, ఈసీ మెంబర్లుగా ఎల్ రామదాస్ ఎస్ సడాలు, ఆర్ మనోజ్ కుమార్, ఎం. రామన్నలను ఎన్నుకోన్నారు.జిల్లా అధ్యక్షులు పోలురాజు ఎన్నుకోబడిన సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఫోరం సభ్యులతో కలిసి ప్రస్తుతం వసతి గృహ అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలపైన ఎం. సంపత్ రావు అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్)కి వినతిపత్రం అందజేశారు. వారు సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి తోడ్పడుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా వైస్ ప్రెసిడెంట్ కుమారస్వామి ఆర్గనైజింగ్ సెక్రటరీ పి . శ్రీవాణి పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ పిల్లలకు ఏకరూప దుస్తులు పంపిణీ

**నవతెలంగాణ-భూపాలపల్లి**



జిల్లాలోని అంగన్వాడి స్కూల్ పిల్లలకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పంపిణీ చేశారు. శనివారం మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాలకు పూర్వ ప్రాథమిక విద్యా పరికరాలు, అంగన్ ప్రీ స్కూలు పిల్లలకు ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమం ఐడిఓసి కార్యాలయంలో ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ పాల్గొని పిల లకు పరికరాలు దుస్తులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లా డుతూ.. అంగన్వాడీ కేంద్రాలు గ్రామీణ ప్రాంతాల్లో పిల్లల శారీరక, మానసిక అభివృద్ధికి ఎంతో సహాయ పడుతున్నాయని కొనియాడారు. ప్రభుత్వం అందిస్తున్న సేవలు ప్రతి అంగన్వాడీకి చేరాలనే లక్ష్యంతో పని చేయాలని సూచించారు. జిల్లాలోని రెండు అంగన్వాడీ ప్రాజెక్టు లకు 394 ర్యాక్స్, 334 రౌండ్ టేబుల్స్, 334 రెక్టాంగిల్ టేబుల్స్, 408 మ్యాపులు పంపిణీ చేశామని అన్నారు.

**ఘనంగా లూయిస్ బ్రెయిలి జన్మదిన వేడుకలు..**

జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో లూయిస్ బ్రెయిలీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... లూయిస్ బ్రెయిలీ కంటిచూపు లేని వారికోసం ఎంతో శ్రమపడి లూయిస్ బ్రెయిలి కనిపెట్టారని అన్నారు. లూయిస్ బ్రెయిలి జీవితంలో చేసిన విశేష సేవలను గుర్తుచేసుకుంటూ అంధుల కోసం తయారు చేసిన బ్రెయిలీ లిపి మహత్తరమైన ఆవిష్కరణ అని ఆయన సేవలను కొనియాడారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ... అంగన్వాడీ నుండే నుండి బాల్యం బలోపేతం కావాలని, ఆరోగ్యవంతమైన నవసమాజం ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు. తమ సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. పిల్లకు బాలామృతం అందిస్తున్నామని తెలిపారు. అంగన్వాడీకేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పనతో పాటు రంగులు వేయు కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమాలలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సంక్షేమ అధికారి చిన్నయ్య, సీడీపీఓ లు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సొంతింటి కల నెరవేర్చే దిశగా చర్చిస్తున్నాం

## సింగరేణిలో నూతన గనులు రావాల్సిన అవసరం ఉంది

## ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్

**నవతెలంగాణ-భూపాలపల్లి**



కార్మికుల సొంతింటి కల, 10లక్షల వడ్డీ లేని రుణాల కోసం యాజమాన్యంతో చర్చించడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అన్నారు. శనివారం కేటీకే -1గనిలో ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ సదయ్య అధ్యక్షతన గేట్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై పాల్గొని మాట్లాడుతూ... సింగరేణిలో నూతన గనులు ఏర్పాటు చేయడం ఎంతో అవసరమని, ఈ విషయంపై యాజమాన్యంతో చర్చించడం జరిగిందని తెలిపారు. త్వరలోనే నూతన గనుల ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గుర్తింపు సంఘంగా గెలిచిన అనతి కాలంలోనే పలు డిమాండ్లను సాధించడం జరిగిందని తెలిపారు. డిపెండెంట్ ఉద్యోగాల వయోపరిమితి 40ఏండ్లకు పెంచినట్టు తెలిపారు. టెక్నీషియన్లకు, మైనింగ్ సూపర్వైజర్లకు సర్ఫేస్‌లో సూటబుల్ జాబ్ ఇవ్వడం, గతంలో మైనింగ్ సర్టిఫికెట్ ఆలస్యం కావడం వల్ల ఉద్యోగాలు పోయిన జేఎంఈటిలకు తిరిగి ఉద్యోగాలు ఇప్పించడం ఏఐటీయూసీ కూడా ఘనతే అని తెలిపారు. గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా 20 లక్షల వడ్డీ లేని రుణం, సొంత కోసం ఇంటి స్థలం,పెర్క్స్ మీద ఇన్కమ్ టాక్స్ రీంబర్స్మెంట్, టెక్నీషియన్లకు హెల్పర్లను ఇవ్వడం కోసం యాజమాన్యం దృష్టికి తీసుకుపోవడం జరిగిందని, దానికి యాజమాన్యం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. మెడికల్ కాలేజీలో కార్మికుల పిల్లలకు ప్రత్యేక కోటా, రిటైర్మెంట్ అయిన కార్మికులకు, వివిధ ఏరియాలో పని చేస్తూ ఒకచోట ఇల్లు ఉన్న కార్మికులకు కూడా ఏరియా వారికి ఆ ఏరియాలోనే మందులు పంపిణీ చేసే విధంగా యాజమాన్యంతో మాట్లాడడం జరిగిందన్నారు. గైర్హాజరు వల్ల ఉద్యోగం కోల్పోయిన కార్మికులకు వన్ టైం సెటిల్మెంట్ కింద ఒకేసారి ఉద్యోగాలు ఇప్పించేలా యూనియన్ మేనేజ్మెంట్‌తో మాట్లాడడం జరిగిందని అన్నారు. మారుపేర్ల విషయంలో కూడా యాజమాన్యంతో చర్చించిందని ఈ విషయంపై యాజమాన్యం సానుకూలంగా స్పందించి తర్వాత స్ట్రక్చర్ కమిటీ మీటింగ్లో మాట్లాడదాం అని చెప్పడం జరిగిందని,గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ తప్పకుండా నెరవేరుస్తుందని, యూనియన్ చేసే పోరాటాలకు వివిధ కార్యక్రమాలకు ఆర్థిక అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జి శ్రీనివాస్, మరియు సుధాకర్ రెడ్డి, కాంట్రాక్ట్ వర్కర్ ఇంచార్జ్ నూకల చంద్రమౌళి, బ్రాంచ్ ఆర్గనైజ్ సెక్రటరీ గుడేటి ఐలయ్య, రాజయ్య, భైరవేణి కొమురయ్య , అసిస్టెంట్ పిట్ సెక్రటరీ హైమద్ ఖాన్ వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ లు, నరేష్ , సంతోష్, షిఫ్ట్ ఇన్చార్జిలు మరియుమైన్స్ కమిటీ సభ్యులు,సేఫ్టీ కమిటీ సభ్యులు, టెంపుల్ కమిటీ, క్యాంటీన్ కమిటీ సభ్యులు,పిట్ కమిటీ సభ్యులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్‌కు అంతరాయం

**నవతెలంగాణ-మహదేవపూర్**

మహాదేవపూర్ సబ్‌స్టేషన్ పరిధిలో ఆదివారం 11కేవీ లైను మరమ్మత్తుల దష్ట్యా ఉదయం 9గంటల నుండి 12:00 వరకు విద్యుత్ అంతరాయం జరుగుతుంది. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని విద్యుత్ ఏఈ శ్రీకాంత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రగతి ఆగ్రో సైన్స్ బయో స్వాధీనం

**నవతెలంగాణ-మహదేవపూర్**

రైతుల ఫిర్యాదు మేరకు శనివారం వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీపాల్ శనివారం బ్రాహ్మణపల్లి గ్రామ రైతు కొరిపెల్లి రామారావు ఇంట్లో సోదాలు నిర్వహించారు. ఇందులో భాగంగా వారి ఇంట్లో సుమారు ముడు లక్షల విలువైన ప్రగతి ఆగ్రో సైన్స్‌కు సంబందించిన బయో మందులను స్వాదినపరుచుకున్నారు. ఈ మందులకు సంబంధించిన బిల్లులు రామారావు ఒక్కరి పేరు మీదనే ఉన్నాయి. ఈ స్టాక్ మొత్తం సీజ్ చేసి సదరు కంపనీపై చర్య తీసుకోనున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు. మహదేవపూర్, పలిమెల, కాటారం, మలహార్ రావు, మహాముత్తారం 5మండలాలకు సంబంధించిన పెస్టిసైడ్స్ షాప్ నిర్వాహకులు బయో మందులు మొతాదులో అమ్మకూడదని, అలా అమ్మినచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఏడిఏ హెచ్చరించారు.



# సివిల్ సప్లై హమాలీల డిమాండ్లను పరిష్కరించాలి

## ఎమ్మార్పీఎస్

**నవతెలంగాణ-చిట్యాల**

సివిల్ సప్లై హమాలీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్క రించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నేరెళ్ల ఓదెలు, ఎమ్మార్పీఎస్, మండల అధ్యక్షులు దొడ్డే శంకర్ అన్నారు. గత నాలుగు రోజుల నుండి తమ సమస్యల పరిష్కారం కొరకై సివిల్ సప్లై హమాలీలు చేస్తున్న నిరవేదిక సమ్మెకు ఎమ్మార్పీఎస్ నాయకులు ఓదెలు మండల అధ్యక్షులు దొడ్డే శంకర్ సంఘీభావం తెలిపారు. మండల ప్రధాన కార్యదర్శి హమాలీ కార్మికుల న్యాయమైన డిమాండ్స్ ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెంచిన హమాలి రేట్లను వెంటనే జీవో విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో హమాలీలు అధ్య క్షులు సరిగొమ్ముల సురేష్ బండారి మధు కట్కూరి కుమార్ ఆరె పెల్లి సమ్మయ్య గుర్రం నరసయ్య ఆరేపల్లి ఎల్లయ్య ములుగురి ఐలయ్య సరిగమల రాజేందర్ జన్నె సుమన్ స్వీపర్ ఆరేపల్లి వినోద కట్కూరి శ్రీనివాస్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

12

నవతెలంగాణ

జయశంకర్ భూపాలపల్లి-ములుగు

ఆదివారం జనవరి 05, 2025

www.navatelangana.com


## మేధావులపై దాడులను వ్యతిరేకించాలి

### మానవ హక్కుల వేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దిలీప్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

మేధావులపై దాడులను వ్యతిరేకించాలని మానవ హక్కుల వేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దిలీప్ అన్నారు. శనివారం భూపాలపల్లి తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో మానవ హక్కుల వేదిక నేత గొర్రెపాటి మాధవరావు సంస్మరణ సభ కర్ణాటక సమ్మయ్య అధ్యక్షతన నిర్వహించరు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మానవ హక్కుల వేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దిలీప్.వి హాజరై మాట్లాడారు. మానవ హక్కుల కోసం నిరంతరం తపించిన మాధవరావు మరణించడం హక్కుల ఉద్యమాలకు, ప్రజాస్వామిక ఉద్యమాలకు తీరని లోటని అన్నారు. ప్రస్తుతం దేశంలో, రాష్ట్రంలో ప్రజల హక్కుల హననం యధేచ్చగా జరుగుతుందని వీటిని ఖండించాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. రాష్ట్రంలో మేధావులపై, రచయితలపై మతోన్మాద శక్తులు దాడులు పెరగడం నిత్యకృత్యం అయిందని, వీటిని పెంచిపోషించే విధంగానే ప్రభుత్వాల చర్యలు ఉన్నాయని అన్నారు. మాధవరావుని స్మరించు కోవడం అంటే రాజ్యాంగం కల్పించిన హక్కుల సాధన కోసం, ప్రభుత్వం హరిస్తున్న హక్కుల పరిరక్షణ కోసం కషి చెయ్యడమే మాధవరావుకి ఘన నివాళి అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో రాజ్యాంగ బద్ధ ప్రభుత్వ సంస్థల్లో, రచయితలపై, మేధావులపై దాడులను అరికట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.కార్యక్రమంలో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య,గట్ల రాజయ్య,మండల యుగేందర్,చల్లగురుగుల సంజీవ్, మాల మహానాడు ఉత్తర తెలంగాణ అధ్యక్షులు పీక కిరణ్, జనార్ధన్ పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలి

### ఎంపీడీవో సుమనవాణి

నవతెలంగాణ-తాడ్వాయి



ఈ నెల 7న ములుగు జిల్లాలోని గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలో పీఎస్ఆర్ గార్డెన్స్ సోమల గడ్డ క్రాస్‌రోడ్ నందు, జిల్లా గ్రామీణా భివృద్ధి - ఈజీఎంఎం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలని మండల అభివద్ధి (ఎంపీడీవో) అధికారి శనివారం ఓ ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సుమన వాణి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రసిద్ధిగాంచిన 50ప్రైవేటు కంపెనీల నుండి ఈనెల 7న పిఎస్ఆర్ గార్డెన్స్ చల్వాయిలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాకు మండలంలోని నిరుద్యోగ యువతీ యువకులు హాజరై వివిధ కంపెనీలలో ఉద్యోగం పొంది విధంగా, మెగా జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.



## స్టేట్ టీచర్స్ యూనియన్ క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-మంగపేట

స్టేట్ టీచర్స్ యూనియన్ క్యాలెండర్ డైరీని శనివారం మండల విద్యాశాఖ అధికారి పొదెం మేనక ఆవిష్కరించారు. ఎస్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోలం కష్ణయ్య జిల్లా కార్యదర్శి ఏళ్ల మధుసూదన్లు శనివారం మండల కేంద్రంలోని జడ్పీ పాఠశాలలో ఎస్‌టియు మండల శాఖ ఆధ్వర్యంలో విద్యాశాఖ అధికారి పొదెం మేనకను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపి శాలువాతో సత్కరించారు. అనంతరం ఆమె చేతుల మీదుగా ఎస్‌టియు క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మంగపేట మండల శాఖ అధ్యక్షులు తేజావత్ సూక్య, తాడ్వాయి మండల అధ్యక్షులు కందిక రాజు, ఏటూరునాగారం మండల అధ్యక్షులు మంచర్ల వీరభద్రం పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్ర ఆలయంలో లక్ష తులసి పత్రిక అర్చనలు

నవతెలంగాణ-మహదేవపూర్



మండలంలోని కాళేశ్వర ముక్తేశ్వరస్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన సీతా రామచంద్ర స్వామి ఆలయంలో శనివారం ఆరుట్ల రామా చార్యులు రామా లయం అర్చ కుల ఆధ్వ ర్యంలో వేద పండి తులు, అర్చక స్వాములు ధనుర్మాసం సందర్భంగా స్వామి వారికి లక్ష తులసీ అర్చన, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. రూ.2116 చెల్లించి లక్ష తులసి అర్చనలో పాల్గొన్న దంపతులకు స్వామివారి శేష వస్త్రములు తీర్థప్రసాదములు ఇచ్చి అర్చక స్వాములు ఆశీర్వచనం నిర్వహించిన అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ చేశారు.కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి మారుతి, సూపరింటెంట్ బుర్రి శ్రీనివాస్, కాళేశ్వరం గ్రామస్తులు, భక్తులు, దేవస్థానం సిబ్బంది, పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-చిట్యాల

మండల కేంద్రలోని వెంకట్రావుపల్లి(సి) గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండ దినేష్ తండ్రి (గుండ రమేష్), చైన్‌పాక గ్రామానికి చెందిన అలివేలు వెంకట్‌రెడ్డి మృతి చెందగా వారి కుటుంబాలను చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, మండల ప్రధానకార్యదర్శి గడ్డం కొమురయ్య, మండల యూత్ అధ్యక్షులు అల్లకొండ కుమార్, ఓబీసీ అధ్యక్షులు బుర్ర



శ్రీనివాస్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బోట్ల రవి, మాజీ కో ఆప్షన్ సభ్యులు రాజ్‌మొహమ్మద్, అల్లం రాజు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-రేగొండ

మండల కేంద్రంలో శనివారం గ్రామపంచాయతీ సిబ్బంది గడ్డం కిషన్ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని రేగొండ బీఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు కొలేపాక బిక్షపతి పరామర్శించి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని ఓదార్చారు. అనంతరం రూ.2,000 ఆర్థిక సాయం అందజేశారు. గడిపల్లికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త మూలగుండ్ల విజేందర్‌రెడ్డి తండ్రి మూలగుండ్ల తిరుపతిరెడ్డి మర ణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారి పార్థివ



దేహానికి పూలమాలలు వేసి వారి ఆత్మకుశాంతి చేకూరాలని ప్రార్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రామప్ప ఆలయంలో విద్యార్థుల సందడి

నవతెలంగాణ-ములుగు(వెంకటాపూర్)

ప్రపంచ ప్రసిద్ధిగాంచిన యునేస్కో గుర్తింపు పొందిన రామప్ప ఆలయానికి శనివారం భక్తుల సందడి నెలకొంది. నేడు వారాంతం కావడంతో భక్తులతో పాటు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు సైతం భారీగా తరలివచ్చారు. హన్మకొండ జిల్లా హసన్పర్తిలోని ప్రభుత్వ



పాఠశాలకు చెందిన 250మంది విద్యార్థులు ఈరోజు ఆలయానికి వచ్చి, శ్రీ రామలింగేశ్వరస్వామి సన్నిధిలో సందడి చేశారు. రామప్ప ఆలయాన్ని సందర్శించి, స్వామికి పూజలు చేశారు.

## కాటారం డిఎస్పి రామ్మోహన్‌రెడ్డిని కలిసిన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు

నవతెలంగాణ-మహదేవపూర్

భూపాలపల్లి జిల్లా కాటారం మండలం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి (డి.ఎస్.పి) శ్రీ రామ్మోహన్ రెడ్డి గారిని శు క్రవారం సాయంత్రం ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కలిశారు, మహాదేవపూర్ కాటారం, ముత్తారం మండలాలలో దళితులు ఇతర కులాల వారి వల్ల పడుతున్న ఇబ్బందులు డి.ఎస్.పి దష్టికి తీసుకురావడం జరిగింది దళితులను ఇతర కులాల వారు కులం పేరుతో దూషిస్తూ ఇండ్లను ధ్వంసం చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్న ఇతర కులాల వారి విషయంలో కొంతమంది కిందిస్థాయి పోలీస్ అధికారులు, ఉదాసీనంగా వ్యవహరి స్తున్నారని, ఈ విషయంలో చొరవ తీసుకొని చట్టపరంగా తగిన న్యాయం చేయాలని కోరడం జరిగింది, డిఎస్‌పిని కలిసిన వారిలో, రిటైర్డ్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ బూడిద రాజయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు, కుర్మపల్లి మాజీ సర్పంచ్ మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సీనియర్ జర్నలిస్టు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు (గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ) బొంకూరి మధు జాతీయ కార్యదర్శికొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్ , రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి లింగాల రామయ్య భూపాలపల్లి జిల్లా కోఆర్డినేటర్ పొట్ట పోచయ్య, మహదేవపూర్ మండల అధ్యక్షులు మెరుగు లక్ష్మణ్, కాటారం మాదాపూర్ మండలం సంబంధించిన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఉన్నారు.

## ద్విచక్ర వాహనంపై నుండి పడి ఒకరు మృతి

నవతెలంగాణ-భూపాలపల్లి

ద్విచక్ర వాహనం పై నుండి పడి ఒకరు మృతి చెందిన సంఘ టన శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం భూపాలపల్లి మండలం గొల్లబుద్ధారం గ్రామానికి చెందిన నీరుటి వెంకన్న(50) ద్విచక్ర వాహనంపై వెళ్తూ దూదేకుల పల్లి గ్రామ శివారులో ప్రమాదవశాత్తు ఎడ్లబండికి ఢీకొనగా, కింద పడి తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు.



## టాస్ పరీక్షల ఫీజు ఈ నెల9 నుండి 22వరకు చెల్లించాలి

### జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం (టాస్) ఆధ్వర్యంలో ఈ ఏడాది ఏప్రిల్,మే నెలలో నిర్వహించనున్న పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల ఫీజు జనవరి 9నుంచి 22వ తేదీ వరకు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా అభ్యాసకులు సంబంధిత అధ్యయన కేంద్రాలలో చెల్లించాలని శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్, ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి మందల రవీందర్ రెడ్డి తెలియజేశారు. రూ.25 అపరాధ రుసుముతో ఈనెల 23 నుండి 29వ తేదీ వరకు రూ.50తో జనవరి 30 నుంచి ఫిబ్రవరి 3వరకు అవకాశం ఉందని తెలిపారు.

## సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలి

### సిఐ డి నరేష్ కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఆధునిక సాంకేతిక రంగాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి సిఐ డి నరేష్ కుమార్ తెలిపారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఇటీవల కాలంలో మొబైల్ ఫోన్ లను పోగొట్టుకున్న వ్యక్తులు రామగిరి తిరుపతి,పల్ల సంపత్ రెడ్డి, బండి రాజ్ కుమార్ ల మొబైల్ ఫోన్ లను రికవరీ చేసి తిరిగి వారికి అప్పగించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.... ఎవరైనా మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్నట్లయితే తక్షణమే స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని,ఫిర్యాదు చేయడం ద్వారా సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ సహాయంతో అతి తక్కువ కాలంలో మోబైల్ ఫోన్లను గుర్తించడం తేలిక అవుతుందని అన్నారు.ఈ సాంకేతికతను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



## పెంచిన హమాలి రేట్ల జీవోను విడుదల చేయాలి

### సీపీఐ మండల కార్యదర్శి బంధు మహేందర్

**నవతెలంగాణ-తొర్రూరు**

పెరిగిన సివిల్ సప్లై హమాలీ రేట్ల జీవోను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి సీపీఐ మండల కార్యదర్శి బందు మహేందర్ డిమాండ్ చేశారు. శనివారం సివిల్ సప్లై గోడౌన్ కార్మికులు వేస్తున్న నిరవధిక సమ్మెకు మద్దతిచ్చి ఆయన మాట్లాడారు. హమాలీ కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం, బోనస్ రూ.6500 నుండి 10000కు పెంచుతూ, రిటైర్ అయిన హమాలీ కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్, పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని, హమాలీ హక్కులను నాలుగవ తరగతి ఉద్యోగులుగా నియమించాలని కోరారు.ఈకార్యక్రమంలో పల్లె సైదులు, ప్రభాకర్, భిక్షం, లింగయ్య, కుమారు, వెంకన్న, జానీ తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగ సమస్యలు పరిష్కారానికై డిమాండ్స్‌డే ను జయప్రదం చేయండి



**నవతెలంగాణ-బయ్యారం:**

దేశంలో రైతాంగ సమస్యలు పరిష్కరించాలని జనవరి 9 న జిల్లా కేంద్రంలో డిమాండ్స్ డే ను జరపాలని ఆల్ ఇండియా యునైటెడ్ కిసాన్ సభ (ఏఐయుకేఎస్), ఆల్ ఇండియా కో- ఆర్డినేషన్ కమిటీ పిలుపులో భాగంగా శనివారం మండల కేంద్రంలోని సీపీఐఎంఎల్ మాస్ లైన్ పార్టీ కార్యాలయం ఎదుట గోడ పత్రికలు ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఏఐయుకేఎస్ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి పైండ్ల యాకయ్య, సీపీఐఎంఎల్ మాస్ లైన్ బయ్యారం మండల కార్యదర్శి బిల్లకంటి సూర్యం, జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల యాకయ్య, గుర్రం పూర్ణ, చంద్రయ్య కృష్ణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాప్‌లను నియంత్రించాలి



**నవతెలంగాణ-తొర్రూరు**

తొర్రూరు డివిజన్ వ్యాప్తంగా పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన బెల్ట్ షాప్ లను నియంత్రించాలని సీపీఐ(ఎంఎల్ )మాస్ లైన్ ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. శనివారం తొర్రూర్ ఎక్సైజ్ ఇన్‌చార్జ్ సీఐ ప్రవీణ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో సీపీఐఎంఎల్ మాస్ లైన్ తొర్రూరు డివిజన్ నాయకులు ఊడుగుల రాములు, చింతా నవీన్, బాలు, రవీందర్, రాజు, వెంకన్న, శ్రీను, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ పరీక్షల్లో మొదటి స్థానంలో నిలిచిన కీర్తన



**నవతెలంగాణ-చిన్నగూడూరు**

చిన్న గూడూరు మండల కేంద్రంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం చిన్న గూడూరు కేజీబీవీ, చిన్న గూడూరు జడ్పీహెచ్ఎస్, జయ్యారం జడ్పీహెచ్ఎస్, పాఠశాల విద్యార్థులకు తెలంగాణ ఇంగ్లీష్ ఒలంపెడ్, ఇంగ్లీష్ ఎల్ క్యూస్షన్, కాంపిటేషన్ ప్రతిభా పరీక్షలు నిర్వహించగా మొదటి, ద్వితీయ స్థానంలో గంగాధరి కీర్తన, మనోజ్ ఉత్తీర్ణతలు సాధించారు. రెండో ప్రతిభ పరీక్షల్లో గంగాధరి కీర్తన చిన్న గూడూరు హై స్కూల్ మొదటి స్థానంలో ప్రతిభ కనపరచగా, ద్వితీయ స్థానంలో జి.చరణ్ జడ్పీహెచ్ఎస్ జయ్యారం రెండో స్థానంలో ఉత్తీర్ణత సాధించారు. అనంతరం విద్యార్థులకు ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు రహమాన్ విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు సుగుణాకర్, నాగేశ్వర్‌రావు, రఘుపతి, అబ్దుల్లా, వెంకట్రాంనరసయ్య, విమల, షమీ, వెంకన్న, నాగేశ్వర్ రావు, ప్రసాద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వరి నారిమడుల పరిశీలన

**నవతెలంగాణ-గూడూరు**



మండలంలోని మట్టేవాడ గ్రామపంచాయతీ పరిధిలోని దొర వారి తిమ్మాపురం ఏజెన్సీ గ్రామంలోని వరి నారిమడులను మండల వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్‌మాలిక్ శుక్రవారం పరిశీ లించారు. ఈసందర్భంగా ఒకటి రైతులతో మాట్లాడి పలు సూచనలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి వినయ్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్‌కు మోడల్ స్కూల్ విద్యార్థి ఎంపిక ..

**నవతెలంగాణ -మరిపెడ**

మరిపెడ మోడల్ స్కూలుకు చెందిన పదవ తరగతి విద్యార్థి జి.సాయి రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్టులో ఎంపికయ్యాడు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన టాలెంట్ టెస్టులో సాయి అత్యుత్తమ ప్రతిభ కనబరిచాడు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి టాలెంట్ టెస్టులో తృతీయ స్థానంలో విజయం సాధించి రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్ కి ఎంపికైనట్లు మరిపెడ ఎంఈఓ అనితా దేవి తెలిపారు. మరిపెడ ఉన్నత పాఠశాలలో బహుమతులను ఆమె ప్రకటించారు. ఇటీవల మండల స్థాయిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించినట్లు తెలిపారు. టాలెంట్ టెస్ట్ నిర్వహించడంలో భవిష్యత్ తరాలకు ఇది ఎంతో ఉపయోగమన్నారు. అంతేగాక ఇలాంటి టెస్టుల ద్వారా వార్షిక పరీక్షలు తదితర ఎంట్రెన్స్ టెస్టులకు ఇది ఎంతో విద్యార్థులకు ఉపయోగకరమన్నారు.



## ఆరోగ్య కేంద్రాల తనిఖీ..

**నవతెలంగాణ-గూడూరు**



మండలంలోని అయోధ్య పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, గూడూరులోని సబ్ సెంటర్లను మహబూబాబాద్ జిల్లా వైద్యాధికారి మురళీధర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని పలు రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రమీలరావు, ప్రోగ్రాం ఆఫీసర్ సారంగపాణి, అయోధ్యపురం వైద్యాధికారి డాక్టర్ బి.యమున, హెచ్ఓ రామకృష్ణ, డీపీఎంవో లవరాం, హెచ్ఈ ఓ లోక్యా సూపర్‌వైజర్ గణేష్, హెల్త్ అసిస్టెంట్ సర్దార్ బాబు, లాలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలపై సానుకూలంగా స్పందించాలి

**నవతెలంగాణ-కొత్తగూడ**

సమాన పనికి సమాన వేతనమనే న్యాయాన్ని అమలు చేయాలని 25 రోజులుగా సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించకుండా ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరించడం సరికాదని టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల సాంబయ్య అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అప్పుడే మరచిపోతే ఎలా అని ప్రశ్నించారు. శ్రమదోపిడికి ఆస్కారం లేకుండా ఒకే రకమైన శ్రమకు ఒకే రకమైన వేతనం అన్న సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. న్యాయం కోసం అర్థిస్తున్న వారిని ఉద్యోగాల నుండి తొలగిస్తామని బెదిరించడం మానుకోవాలని సూచించారు.

### టీపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

మండల విద్య వనరుల కేంద్రంలో జిల్లా శాఖ ముద్రించిన నూతన



క్యాలెండర్‌ను మండల విద్యాశాఖాదికారి గుమ్మడి లక్ష్మినారాయణ ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో టీపీటీఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తీగల. రమేష్, మేడ. నరసింహారావు, కమిటీ సభ్యులు యాదగిరి, సూర్యనారాయణ, భరత్, విజయలక్ష్మి పాల్గొన్నారు.

## ముల్కనూరులో ప్రత్యేక సొసైటీని ఏర్పాటు చేయాలని వినతి



**నవతెలంగాణ-గార్ల:**

గార్ల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం నుండి విభజన చేసి ముల్కనూరు ప్రత్యేక సొసైటీని ముల్కనూరు లో ఏర్పాటు చేయాలని మాజీ ఎంపీపీ మాలోత్ వెంకట్ లాల్ అధికారులను కోరారు. ముల్కనూరు లో రైతుల సౌకర్యం కోసం ప్రత్యేక సొసైటీని ఏర్పాటు చేయాలని కోరుతూ జిల్లా సొసైటీ కో-ఆపరేటివ్ అధికారులకు ముల్కనూరు పంచాయతీ రైతులు శనివారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముల్కనూరు, చంద్రకన్నాయిగూడెం గ్రామాలకు చెందిన సుమారుగా 1200 మంది రైతులు గార్ల పీఏసీఎస్‌లో సభ్యులుగా ఉన్నారని చెప్పారు. మండల కేంద్రంలోని పీఏసీఎస్‌కు రైతులు వివిధ పనులు కోసం రావాలంటే 12 కిలోమీటర్ల దూరం ఉండటం, ఎరువుల బస్తాలు కొనుగోలు చేయాలంటే బస్తాకు రూ.30-40 ఖర్చు అవుతుందని, రైతుల ఇబ్బందులను దృష్టి లో ఉంచుకొని ముల్కనూరులో ప్రత్యేక సొసైటీ ఏర్పాటు చేయాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో సొసైటీ డైరెక్టర్‌లు శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, రైతులు శ్రీకాంత్, రాజేంద్రప్రసాద్, రంగారావు, వెంకటనరసయ్య, కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.



## ఆలయ అభివృద్ధికి రూ.25వేల116 విరాళం అందజేత

**నవతెలంగాణ-నెల్లికుదురు**

మండల కేంద్రంలోని ఉన్న రామలింగేశ్వరస్వామి దేవస్థానంలోని శివాలయ గుడి అభివృద్ధికి రూ.25 వేల 116లను తొర్రూరు వాస్తవ్యులు వజ్జనపల్లి శైలజ శ్రీనివాసులు అందించినట్లు ఆలయ పూజారి వెంకటేశ్వరశర్మ తెలిపారు. శనివారం స్థానికులు వేన్నాకుల శ్రీనివాస్, బచ్చు నాగేశ్వరరావు, వెలుకుచి రమేష్‌ల తో కలిసి అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి మాట్లాడుతూ మండల కేంద్రంలోని ఉన్న ఆలయ నిర్మాణానికి కొంతమంది దాతలు ముందుకొచ్చి విరాళం అందించాలని, ఈఆలయం అభివృద్ధి చెందాలని, ఈఆలయానికి స్లాబు పోయడానికి దాతగా ముందుకు వచ్చిన తొర్రూర్ వాస్తవ్యులు వజ్జనపల్లి శైలజ శ్రీనివాస్‌లు రూ.25వేల 116 నగదును శుక్రవారం అందించినట్లు తెలిపారు.

## పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



**నవతెలంగాణ-గార్ల:**

ఎస్ఎస్ఎ ఉద్యోగులకు మినిమం టైం స్కేలు, ఉద్యోగ భద్రత కల్పించాలని పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు చింతనిప్పు రమేష్ డిమాండ్ చేశారు.పీఆర్‌టీయూ నూతన సంవత్సరం క్యాలెండర్‌ను మండల శాఖ అధ్వర్యంలో శనివారం యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి మహమూద్ అలీతో కలిసి స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీఆర్‌టీయూ ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పొట్ల నాగేశ్వరావు, రాష్ట్ర బాధ్యులు సురేందర్‌రెడ్డి, మండల మహిళా కార్యదర్శి మంజుల, నాయకులు సంపత్ కుమార్ చార్యులు, పద్మావతి, వెంకటేశ్వరరావు, అశ్విని, అప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు సెంటర్‌లో చోరీ..

### 51 బస్తాల అపహరణ

**నవతెలంగాణ- తొర్రూర్ రూరల్**

మండలంలోని గుర్తూరు గ్రామంలో తొర్రూర్ పీఏసీఎస్ ఆధ్వర్యంలో గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో గుర్తూర్ గ్రామానికి చెందిన వేర్పుల సాయిలు అనే రైతు తమ పొలంలో పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి గత నెల 22వ తేదీన తీసుకురాగా డిసెంబర్ 31వ తేదీన కాంటా నిర్వహించారు. అతనికి మొత్తం 235 బస్తాలు కాగా, ఒకచోటున121 బస్తాలు, మరోచోటున 114 బస్తాలను నిల్వ చేయగా ఈనెల 2వ తేదీన రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు రైతుకు సంబంధించిన 51 బస్తాలను దొంగలించారు. ఇట్టి విషయంపైన సంబంధిత అధికారులకు, స్థానిక పోలీస్ స్టేషన్‌లో రైతు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గ్రామానికి చెందిన స్థానిక రైతులను వివరణ కోరగా అధికారులు సమయానికి రైతులకు ధాన్యం బస్తాలు ఇవ్వకపోవడం, సమయానికి కాంటాలు నిర్వహించకపోవడం, నిర్వహించిన కాంటాలను లారీలలో తరలించకపోవడంతో రోజుల తరబడి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో ఉంచడం వల్ల ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని,్రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దొంగలించబడిన ధాన్యానికి అధికారులు వెంటనే స్పందించి డబ్బులను చెల్లించి రైతును ఆదుకోవాలని కోరారు.





## మృతుని కుటుంబానికి బియ్యం సామాగ్రి అందజేత

**నవతెలంగాణ-కొత్తగూడ**

మండలం లోని ముష్మి గ్రామానికి చెందిన గట్టి విజయ్ కుమార్ ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని హామీ ఇస్తూ మంత్రి సీతక్క ఆదేశాల మేరకు కుంజ కూసుమాంజలి-సూర్యల సహకారంతో కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు బానోతు దేవేందర్‌నాయక్ అధ్వర్యంలో 50 కేజీ ల బియ్యంతో పాటుగా 1000 ఇస్తరాకులు, 1000 గ్లాసులు, గట్టి విజయ్ పెద్ద కర్మ కొరకు సహకారం అందజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామకమిటీ యూత్ ఉపాధ్యక్షులు భూక్య రమేష్, గ్రామా కమిటీ యూత్ అధ్యక్షులు కల్తీ ప్రశాంత్, కల్తీ సంపత్ రావు, కల్తీ శోభన్ బాబు , ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు బాణోతు వినోద్‌కుమార్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## వంద శాతం ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలి

**నవతెలంగాణ-గార్ల:**



త్వరలో జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో జిల్లాలో వంద శాతం వచ్చేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.రవీందర్ రెడ్డి అన్నారు. దాతల సహకారంతో స్థానిక కేజీబీవీ పాఠశాలలో 28 మంది పదవ తరగతి విద్యార్థులకు శనివారం స్టడీ మెటీరియల్స్‌ను పంపిణీ చేసి మాట్లాడారు. మరో 20 రోజులలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు జరగనున్న నేపథ్యంలో విద్యార్థులు, శారీరకంగా, మానసికంగా ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎం.వీరభద్రరావు, టీపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర నాయకులు మైసా శ్రీనివాస్, దాతలు బొల్లం శ్రీనివాస్, మామిళ్ళ నరసింహారావు, సతీష్ కుమార్, గుండ్ల విజయ్‌కుమార్, జిల్లా అధికారి మందుల శ్రీరాములు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ..

**నవతెలంగాణ-గార్ల:**

మండల కేంద్రంలో ఎస్సీ, బీసీ, గిరిజన ఆశ్రమ, కస్తూరిబా బాలికలు, ఎస్సీ బాలుర వసతి గృహాల విద్యార్థులకు డీపీవో హరిప్రసాద్, ఎఈవో వీరభద్రరావు, ఎంపీడీవో మంగమ్మ, పంచాయతీ కార్యదర్శి కిషన్‌నాయక్‌ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా డీపీవో హరిప్రసాద్ మాట్లాడుతూ వసతి గృహ విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని శ్రద్ధగా చదువుకొని తల్లిదండ్రులు కన్న కలలను సాకారం చేయాలని భావించారు. ముందుగా అయా వసతి గృహాలలో పరిసరాలను, డైనింగ్ హాల్‌ను, విద్యార్థుల భోజనంలో నాణ్యతను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో వసతి గృహ అధికారులు వీరన్న, రాధికా, హిమబిందు, ధనలక్ష్మి తదితరులు ఉన్నారు.

## డీడీ కలిసిన హెచ్‌డబ్ల్యూవో యూనియన్

**నవతెలంగాణ-కొత్తగూడ**

గిరిజన సంక్షేమ హెచ్‌డబ్ల్యూవో యూనియన్ జిల్లా కమిటీ అధ్యక్షులు ఈసం స్వామి నేతృత్వంలో నూతనంగా బదిలీపై వచ్చిన ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ గుగులోతు దేశిరామ్ నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో హెచ్‌డబ్ల్యూవోలు భాగ్యమ్మ, సురేష్, నాగరాజు, సురేందర్, సుగుణ, పద్మ, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.






## బొమ్మెర స్వప్నకు పురస్కార అవార్డు ప్రధానం..

### ఘన సన్మానం..

**నవతెలంగాణ- మరిపెడ**

మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని మరిపెడ ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలుగా పనిచేయుచున్న బొమ్మెర స్వప్నకు బీసీ ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ స్థాపించిన సావిత్రిబాయి పూలే స్టేట్ లెవెల్ మహిళా ప్రతిభ పురస్కారం2025 అవార్డు లభించింది. వారిని రవీంద్ర భారతి హైదరాబాదులో శాలువా,మెడల్ సర్టిఫికెట్‌తో ఘనంగా శనివారం సత్కరించారు. ముఖ్యఅతిథిగా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖామంత్రి డాక్టర్ సీతక్క హాజరయ్యారు. సావిత్రిబాయి పూలే మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా పనిచేసిన ఆమె 194వ జయంతి సందర్భంగా స్వప్న యొక్క సేవలను గుర్తించి అవార్డును అందజేసి సన్మానించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు ఆమె యొక్క సేవలను కొనియాడి పాఠశాలలో కూడా శాలువా, బొకేలతో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని, విద్యార్థుల సమక్షంలో సన్మానించారు. ఈకార్యక్రమంలో పాఠశాల స్టాఫ్ సెక్రటరీ జయగాని రామ్మోహన్, ఉపాధ్యాయులు దేవుల, నెహ్రూ, ప్రకాష్, శౌరి, రమేష్‌రెడ్డి, ప్రసాదరావు, సారయ్య, జహీదా బేగం, సురేష్, అనిత, సుధా, మంజుల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

### ఎంఈవో అనితాదేవి



**నవతెలంగాణ-మరిపెడ**

ప్రభుత్వ పాఠశాలల విద్యను ఉపాధ్యాయులు బలోపేతం చేయాలని అందుకు అనుగుణంగా యూనియన్లు పనిచేయాలని ఆమె కోరారు. తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 2025 సంవత్సర నూతన క్యాలెండర్‌ను స్థానిక ఎంఆర్‌పీ కార్యాలయం మరిపెడ యందు శనివారం మండల విద్యాశాఖ అధికారి జి.అనితాదేవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయ సంఘాల కృషి ఎంతో అవసరమని తెలియజేశారు.. ఈకార్యక్రమానికి జిల్లా టీపీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి పి.విష్ణువర్ధన్‌రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత ప్రభుత్వ మాదిరి విధానాలనే కొనసాగిస్తుందని దుయ్యబట్టారు. ఈ విధానాన్ని వెంటనే మార్చుకోవాలని, పెండింగ్‌లో ఉన్న బకాయిలను చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో టీపీటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ఎండి.హఫీజర్, అధ్యక్షులు నల్లా పవన్ కుమార్, ఉపాధ్యక్షురాలు జి.మంజుభార్గవి, సంఘ నాయకులు హెమ్లా నాయక్, మహేశ్వర్, ఇందిరా దేవి, సీహెచ్.కుమార్, భిక్షం, తదితరులు పాల్గొన్నారు

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**నవతెలంగాణ -మరిపెడ**

వాహనదారులు సేఫ్టీకి ప్రాధాన్యత ఇవ్వాలని తమపైన ఆధారపడిన కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం ఆలోచించాలని మరిపెడ సెకండ్ ఎస్సై గంద్ర సంతోష్ అన్నారు. శనివారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మండల పరిధిలోని వాహనదారులకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట హెడ్ కానిస్టేబుల్ కాటయ్య, కానిస్టేబుల్ స్వామి, ఇతర సిబ్బంది సందీప్, వాహనదారులు,తదితరులు పాల్గొన్నారు.

## నూతన కవితలకు ఆహ్వానం

**నవతెలంగాణ-మహబూబాబాద్**

మకర సంక్రాంతి పండుగను పురస్కరించుకొని శుభోదయం సాహిత్య, సాంస్కృతిక,సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో "భోగి మంటలు"కవితా సంకలనం వెలువరించ నున్నట్లు శుభోదయం సాహిత్య సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ అధ్యక్షుడు సంకెపల్లి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈసంకల్పంలో కవులు, రచయితలు నూతనంగా మకర సంక్రాంతి పండుగ ప్రాశస్త్యం, లేదా ఇతర సమకాలీన, సామాజిక, వర్ధమాన విషయాలపై కవితలు రాసి సెల్ నెంబర్ 9000245448కు వాట్సాప్ ద్వారా పంపిస్తే వాటిని సంకలనంలో ప్రచురిస్తమని తెలిపారు .ఆసక్తి కలిగిన కవులు, రచయితలు ఈఅవకాశాన్నిఉపయోగించు కోవాలని తెలిపారు రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన కవితలతో "భోగి మంటలు"కవితా సంకలనం జనవరి 26వ తేది నాడు ఆవిష్కరిస్తా మని తెలిపారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం

**నవతెలంగాణ-మరిపెడ**

మరిపెడ మండలంలోని గిరిపురం సబ్ స్టేషన్ పరిధి గ్రామాల్లో నేడు ఆదివారం 4 గంటల పాటు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ అజయ్ శనివారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిపురం సబ్‌స్టేషన్ మరమ్మత్తులతో పాటు విద్యుత్ సరఫరా లైన్లను సరిచేయనున్నట్లు తెలిపారు. కొద్ది రోజులుగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుండడంతో రైతుల విజ్ఞప్తి మేరకు మరమ్మత్తులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఇందుకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు 4 గంటల పాటు విద్యుత్ అంతరాయం ఉంటుందని, విద్యుత్ వినియోగదారులు, రైతులు సహకరించాలని కోరారు.

## హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**నవతెలంగాణ-కేసముద్రంరూరల్:**



సివిల్ సప్లై కార్పొరేషన్‌లో పనిచేస్తున్న హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ మండల కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా ఏఐటీయూసీ అనుబంధ సివిల్ సప్లై హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో మండల తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, మడత నారాయణ, దాసరి సాయిలు, హమాలీ యూనియన్ నాయకులు వడ్డే బోయిన లక్ష్మీ నరసయ్య, రాజు, యాకయ్య, శ్రీను, వెంకన్న, రమేష్, గణేష్, రాజు, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**డెమో అనిల్ కుమార్**

**నవతెలంగాణ-వరంగల్**

మానసిక వైకల్యం గల విద్యార్థులు ఉన్నత మైన శిఖరాలను అధిరోహించాలని డెమో అనిల్ కుమార్ అన్నారు. శనివారం అంటబల ఆదర్శ పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమానికి ఆటోనగర్ వరంగల్ నందు సమా వేశానికి వెళ్లి అంధుల ఆదర్శ పాఠశాల విద్యార్థినీవిద్యార్థులకు మానసిక, శారీరక, ఆరోగ్య సమ స్యల పరిష్కారం కొరకు అవగాహన కల్పించారు. విద్యార్థులు క్రమశిక్షణతో వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, ఉపాధ్యాయులు బోధించు విద్యపైన అవగాహన కల్పించుకొని మానసిక వైకల్యాన్ని అధిగమించి ఉన్నతమైన శిఖరాలకు ఎదగాలని సూచించారు. ఈప్రపంచంలో ప్రతి వ్యక్తి మానసిక సమస్యతో బాధపడుతుంటారు. మీకు అంగవైకల్యము మాత్రమే ఉంటుంది కాని ప్రకృతి నుండి అమోఘమైన శక్తి మీకు ఉంటుంది కాబట్టి దానిని వినియోగించుకొని ప్రతి రంగాలలో రాణించాలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు ఎన్జీవోస్, అంధుల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

## 11 కేవీ విద్యుత్ లైన్‌ను మార్చాలి

**నవతెలంగాణ-పర్వతగిరి**



మండలం దౌలత్‌నగర్ లోని ఎస్సీ కాలనీలో వ్యవసాయ బావులు, బోర్లకు సరఫరా అయ్యే 11 కేవీ విద్యుత్ లైన్‌లోని ఓ వైరు లూజ్ అయి ఎస్సీ కాలనీలోని ఇండ్లపై దగ్గరికి వేలాడుతుండడంతో కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. గతంలో సైతం వర్షాకాలంలో రెండుసార్లు ఇలాగే జరిగిందని, అప్పుడు మామూలుగా మరమ్మత్తులు చేసి వదిలేశారన్నారు. కిందికి వేలాడిన విద్యుత్ వైర్‌తో ప్రమాదం పొంచి ఉందని, సుమారు 20 కుటుంబాల ఇళ్లపై నుంచి ఈలైను వెళ్లిందని వాపోతున్నారు. ఈవిషయం స్థానిక విద్యుత్ అధికారులకు చెప్పినా ఏమాత్రం పట్టించుకోవడంలేదని బర్ల సుజాత, బర్ల లావణ్య, ఉమా, కోమల, యాకయ్య రాములు, స్వామి, సారమ్మ తదితరులు ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత విద్యుత్ అధికారులు వ్యవసాయ విద్యుత్తు లైను కాలనీలో నుంచి కాకుండా, పక్కనే ఉన్న పొలాల మీదుగా మళ్ళించాలని వారు కోరుతున్నారు.

## ఎస్సారెస్పీ కెనాల్‌కు మరమ్మత్తులు



**నవతెలంగాణ- పర్వతగిరి**

మండలంలోని చౌటపల్లి లోని ఎస్సారెస్పీ కెనాల్‌కు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ శనివారం మరమ్మత్తు పనులను ప్రారంభించారు. చౌటపల్లి, గోరుగుట తండా, తురకల సోమారం, గుంటూరుపల్లి, నల్ల గుంట తండా, జగ్గు తండా ప్రాంతాలకు ఎస్సారెస్పీ నీరు రైతులకు అందే విధంగా ఈపనులు చేపడుతున్నట్లు శ్రీనివాస్ నాయక్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్ నాయక్ ఆయన సొంత ఖర్చులతో ఈపనులు చేపడుతున్నట్లు చెప్పారు. గతంలో ఎమ్మెల్యే ఈకెనాల్ కాలువకు మరమ్మతులు చేయించారని ఈమధ్యలో కురిసిన వర్షానికి మళ్లీ కెనాల్ మట్టితో కూడుకు పోయిందన్నారు. రాబోయే రోజుల్లో చౌటపెల్లి నుండి జగ్గు తండా గుంటూరుపల్లి తురకల సోమారం పోయే కెనాల్‌ను శాశ్వత మరమ్మత్తులు చేపడుతామని తెలిపారు. ఈకార్యక్రమంలో చౌటపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు గడ్డం జనార్ధన్, గోరుగుట్ట తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు వాగ్యానాయక్, సోమారం మాజీ ఎంపీటీసీ లావుడియా, సరోజన లచ్చు నాయక్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## గీత కార్మికుడికి పరామర్శ..

**నవతెలంగాణ - పర్వతగిరి**

మండలం లోని సోమారం గ్రామానికి చెందిన గడ్డం వెంకట నారాయణ శుక్రవారం తాడిచెట్టు పై నుండి పడి గాయాలు కాగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్రమంలో శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ హాస్పిటల్‌కి వెళ్లి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. అతనికి మెరుగని వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు లచ్చు నాయక్ తదితరులు ఉన్నారు.

## గ్రంథాలయానికి పుస్తకాలు అందజేత

**నవతెలంగాణ-పర్వతగిరి**



మండలంలోని ఏనుగల్లు గ్రామపంచాయతీచే నిర్వహిస్తున్న గ్రంథాలయానికి శనివారం జేడీ ఫౌండేషన్ రాష్ట్ర కన్వీనర్ కవితా రెడ్డి ఆధ్వర్యంలో పుస్తకాలు వితరణ చేశారు. ఈసందర్భంగా స్థానికులు హర్షం వ్యక్తం చేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఏనుగల్లు పంచాయతీ కార్యదర్శి గుగులోతు యాకూబ్ నాయక్, జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధీకొండ నర్సింహారావు, స్థానికులు గూడ నరేందర్ వర్మ, మాసాని యాకూబ్, రామకృష్ణ, లక్ష్మణ్, మహేందర్, రామగోని రాజు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆజంజాహి మిల్లు కార్మిక భవన స్థలాన్ని కాపాడాలి

**టిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి చిలువేరు రవీందర్**

**నవతెలంగాణ -కాశిబుగ్గ**

ఆజంజాహి మిల్లు కార్మిక భవన స్థలాన్ని కబ్జాదారుల నుండి కాపాడి అదే స్థలంలో కార్మిక భవనాన్ని నిర్మించే విధంగా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి చిలువేరు రవీందర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం టీడీపీ నాయకులు కార్మిక భవన స్థలాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా చిలువేరు రవీందర్ మాట్లాడుతూ దేవాదాయ శాఖామంత్రి కొండా సురేఖ నాడు ప్రతిపక్షంలో ఉండి కార్మికులకు అండగా నిలబడ్డారని, ఇప్పుడు కార్మిక స్థలాన్ని కాపాడవలసిన బాధ్యత మంత్రిపై ఉందన్నారు. ప్రాథమిక నియమాలు పాటించకుండా కార్మిక భవనాన్ని కూల్చిన అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజల దృష్టిలో దోషులుగా నిలిచారన్నారు. నివాస గృహాలు ఏర్పడిన తర్వాత కార్పొరేషన్ పరిధిలో గ్రామ సరిహద్దులను ఏ విధంగా గుర్తిస్తారని ప్రశ్నించారు. ఇది కార్మికులను ప్రజలను తప్పుదోవ పట్టించడమేనన్నారు. ఆజంజాహి మిల్లు కార్మికుల తరపున పోరాడిన చరిత్ర తెలుగుదేశం పార్టీకే ఉందన్నారు. ఇప్పటికైనా మంత్రి కొండా సురే, నగర మేయర్ గుండు సుధారాణి కార్మికులకు అండగా ఉండాలని, మిల్లు స్థలాన్ని కాపాడవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర మాజీ కార్యదర్శి సింగారపు దేవేందర్, నాయకులు రాజు, తవటం సంపత్, గండ్రాతి రాజు, పోలేపాక సాయికుమార్, సింగారపు మురళి, బజ్జూరి వీరేశం, శిరబోయిన రాజు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి పోటీల్లో ఆర్‌డీఎఫ్ ఆర్చరీ విద్యార్థుల విజయం

**నవతెలంగాణ-పర్వతగిరి**



ఈ నెల 1 నుండి 3 వరకు ఖమ్మం జిల్లాలో సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించారు. ఈ సీఎం కప్ పోటిలో తెలంగాణలో ఉన్న అన్ని జిల్లాల నుండి 63 విద్యార్థులు ఆర్చరీ పోటీల్లో పాల్గొన్నారు. రికర్వ్, ఇండియన్ రౌండ్ కేటగిరి లో వరంగల్ జిల్లా నుండి కె.అచ్యుత్, పి. వినయ్, మహబూబాబాద్ నుండి ఎస్.అఖిల్, బి.త్రినయనిలు పాల్గొన్నారు. వీరిలో రికర్వ్ కేటగిరిలో ఎస్.అఖిల్‌కి ప్రథ మస్థానం, కె.అచ్యుత్‌కు ద్వితీయ ద్వితీయ స్థానం లో విజయం సాధించారు. వీరికి సీఎం తరుపున ప్రథమస్థానానికి రూ.20 వేలు, ద్వితీయ స్థానానికి రూ.15 వేలు క్యాష్ ప్రైజ్ ఇవ్వనున్నారని సీఎం కప్ అసోసియేషన్ బృందం తెలిపింది. వీరిని ప్రిన్సిపాల్ అడెపు జనార్ధన్ కోచ్ రేణు, మండల వైస్ ప్రిన్సిపాల్ ఎ.రాజు, అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.

# పంట దిగుబడుల పెంపుకు శిక్షణ తరగతులు

**అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి**

**చాంబర్ ఆఫ్ కామర్స్ డైరీ ఆవిష్కరణ**

**నవతెలంగాణ-కాశిబుగ్గ**

రైతులకు పంట దిగుబడులను పెంచడానికి తీసుకోవలసిన చర్యలపై ప్రభుత్వ ఉద్యానవన, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ అధికారులతో అవగాహన, శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి తగిన సహకారం పొందాలని వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) సంధ్యారాణి ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులకు సూచించారు. వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ డైరీ - 2025 ఆవిష్కరణ కార్యక్రమానికి శనివారం జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, జేడీఎం ఉప్పుల శ్రీనివాస్, డీడీఎం పద్మావతి, డీఎంవో సురేఖ, ఎనుమాముల మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి పోలె పాక నిర్మల, రైస్ మిల్లర్ అసోసియేషన్ తోట సంపత్‌కుమార్, మాజీ అధ్యక్షులు కటకం పెంటయ్య, కంభంపాటి కుమారస్వామి ముఖ్యఅతిథులుగా హాజరై ఆవిష్కరించారు. ఈసందర్భంగా చాంబర్ ఆఫ్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ కమిటీలో అధికారులకు, రైతులకు, వ్యాపారులకు వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సంధాన కర్తగా వ్యవహరిస్తుందని ఇందులో భాగంగా రైతుల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులను ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ గౌరవ ప్రధాన కార్యదర్శి మాడూరి వేద ప్రకాష్, వివిధ సెక్షన్ల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.




# కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



**నవతెలంగాణ-నర్సంపేట**

ఎన్నికల మెనిఫెస్టోలో కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని బీఆర్‌టీయు రాష్ట్ర అధ్యక్షులు జి.రాంబాబు డిమాండ్ చేశారు. శనివారం వాసవీ కళ్యాణ మండపంలోని నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ తన ఎన్నికల మెనిఫెస్టోలో స్కీమ్ వర్కర్లకు,కార్మికులకు వేతన పెంపు, ఉద్యోగ భద్రత వంటి అనేక హామీలను ఇచ్చిందన్నారు. అంగన్‌వాడీలకు, ఆశాలకు రూ18 వేల వేతనం ఇస్తామని, కాంట్రాక్టర్ వ్యవస్థను రద్దు చేసి రెగ్యూలర్ చేస్తామని, ఆటో కార్మికులకు ఏడాదికి రూ.12 వేలు భృతి, మున్సిపల్ కార్మిలకు రూ.21 వేలు వేతనం పెంచుతామని హామీనిచ్చిందన్నారు. ఈ హామీలను నమ్మి కార్మికులు కాంగ్రెస్‌కు ఓటేసి గెలిపించారని తెలిపారు. ఏడాదయినా ఏ ఒక్క హామీ అమలు చేసిన పాపానపోలేదన్నారు. ఈహామీల అమలు కోసం కార్మికులు పోరుబాట పట్టారని, సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు 28 రోజులుగా నిరవధిక దీక్షలు చేసినా కనీసం ఎమ్మెల్యేలు, మంత్రులు పలకరించి సమస్యను వినిపించుకోవలేదన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయడానికి బడ్జెట్‌లో రూపకల్పన చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగ, కార్మికులను ఏకం చేసి రంగాల వారిగా పోరాటాలకు ఉధృతం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈసమావేశంలో బీఆర్‌టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య, అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్లా భారతి, ఆశాల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు సంతోష, బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు సంతోష, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగుల రమేష్, హమాలీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు గుండెబోయిన కొమురయ్య, ఆశాల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బండారి మంజుల, అంగన్‌వాడీ రాష్ట్ర నాయకులు రామతార, విమల, శిరీష, రాధ యూనియన్ రాష్ట్ర నాయకులు నాయిని వేణు, పెరుమండ్ల రవి, డివిజన్ నాయకులు తరగొప్పుల రణధీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

**మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్**

**నవతెలంగాణ-వర్ధన్నపేట**

వర్ధన్నపేట బస్టాండ్‌లో ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని వర్ధనపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. సమస్యలు తెలుసుకుని వారితో కాసేపు మాట్లాడారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆటో డ్రైవర్ల అడ్డా బస్టాండ్ వద్ద ఉందని ఇక్కడ అడ్డ పెట్టవద్దని ఆర్టీసీ అధికారులు చెప్పడంతో ఆటో డ్రైవర్లు గందరగోళానికి గురై అనేక అవస్థలు పడుతున్నారు. ఈవిషయంపై ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అధికారులను కోరారు. శనివారం వర్ధన్నపేట బస్టాండ్‌లో ఆటో డ్రైవర్ల అడ్డాలో ఆర్టీసీ అధికారులు పెట్టనివ్వడం లేదని గత కొన్ని సంవత్సరాలుగా నడిచిన అడ్డా లేకపోవడంతో తమ ఇబ్బందులు పడుతున్నామని మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ దృష్టికి తేవడంతో ఆయన తొర్రూర్ డిపో అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు.



ఈకార్యక్రమంలో మండల కేంద్రంలో పలు పార్టీలకు చెందిన మండల నాయకులు, కార్యకర్తలు, ఆటోడ్రైవర్లు, ఆరూరి అభిమానులు పాల్గొన్నారు.



## మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**నవతెలంగాణ -నర్సంపేట**

మునిగాల పద్మ మెమోరియల్ మెగా క్రికెట్ టోర్నమెంట్-2025 సీజన్-1 మున్సిపల్ వైస్‌చైర్మన్ మునిగాల వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. శనివారం పట్టణంలోని సర్వాపురంలో ప్రారంభమైన క్రికెట్ టోర్నమెంట్‌లో 24 జట్టులు పాల్గొన్నాయి. క్రీడలు యువతలో దేహదారుఢ్యం, మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయన్నారు. యువతలో పోటీతత్వం, స్నేహభావం పెంపొందిస్తాయని వెంకట్ రెడ్డి అన్నారు. ఇందుకోసం ప్రతి ఏటా మునిగాల పద్మ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌లు నిర్వహిస్తామని తెలిపారు. ఈసందర్భంగా మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్, క్రికెట్ క్రీడల నిర్వాహకులు బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి వేనుముద్దల శ్రీధర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గడ్డం శ్రీనివాస్, శీలం భాను ప్రసాద్, మునిగల రాజురెడ్డి, న్యాయవాది పుట్టపాక రవి, మల్లికార్జున్ కొంకీస ముఖేష్, విగ్నేష్, యువయూత్ సభ్యులు సర్వపురం, నర్సంపేట పట్టణం క్రీడాకారులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా కేఆర్ దిలీప్‌రాజ్ జన్మదిన వేడుకలు

**నవతెలంగాణ-వర్ధన్నపేట**

వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు తనయుడు వరంగల్ అర్బన్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కేఆర్ దిలీప్‌రాజ్ జన్మదినం సందర్భంగా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో ఘనంగా జన్మదిన వేడుకలు శనివారం నిర్వహించారు. పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద వర్ధన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మైస సురేష్, వర్ధన్నపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పత్రి భానుప్రసాద్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, మున్సిపల్ కౌన్సిలర్‌లు సమ్మెట సుదీర్, మంచాల రామకృష్ణ, తుమ్మల రవీందర్, మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు, ఎండీ.ఆప్సర్, పోశాల వెంకన్న, నాయకులు సిలివేరు శ్రీధర్‌యాదవ్, ఎండీ.అన్వర్, పులి శ్రీను, చీటూరి రాజు, దుబ్బాక శివ, అరెల్లి ప్రభాకర్, బెజ్జం పాపారావు, ఎర్ర శ్రీకాంత్, బొంత కాంతం, విలాసాగపు వెంకట్, హన్మకొండ సుధాకర్, షబ్బీర్, ఐత సుధాకర్, కొండేటి సుధాకర్, గోధుమల విక్రమ్, ముంజ కృష్ణ, కొండేటి గౌతమ్, అక్బర్, నాయిని రాజురెడ్డి, నాంపెల్లి యాదగిరి, తుల్లా రవి, పాక సుజాత, లింగం రజిత, తీగల సునీత, నాంపెల్లి రవీందర్, కొండేటి మధు, దొనికెన మధు. పలువురు పాల్గొన్నారు.





## అక్రమ అనుమతిని రద్దు చేయాలి

**నవతెలంగాణ-వరంగల్**

ఆజంజాహిమిల్లు కార్మిక భవనంలో అక్రమంగా ఇచ్చిన భవన నిర్మాణ అనుమతి, ఇంటి నెంబర్‌ను రద్దు చేయాలని ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, కార్పొరేటర్ గుండేటి నరేందర్, వరంగల్ కలెక్టర్, బల్దియా కమిషనర్‌లను కలిసి తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అంద జేశారు.

## ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన పద్మశాలిలు




**నవతెలంగాణ-నల్లబెల్లి**

స్థానిక పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న పద్మశాలి కులస్తుడు ఎస్సై వి.గోవర్ధన్‌ను మర్యాదపూర్వకంగా నల్లబెల్లి పద్మశాలి కులస్తులు కలిసి శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందించారు. శాంతిభద్రతల విషయంలో ఎల్లవేళలా సహకరిస్తామని పద్మశాలి కులస్తులు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు భోగ భద్రయ్య, గ్రామ అధ్యక్షుడు ఉడుత రమేష్, కులపెద్దలు సామల దేవేందర్, క్యాతం మొగిలి, సామల లక్ష్మీనారాయణ, దేవులపల్లి శ్రీనివాస్, బొద్దుల నర్సయ్య, ఉడుత వీరన్న, వేముల రామ్మూర్తి, కొత్తగట్టు సుధాకర్ ఇతర పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థికసాయం

**నవతెలంగాణ-వర్ధన్నపేట**

వర్ధన్నపేట మండలం కడారి గూడెం గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రవీందర్ రెడ్డి కుటుంబానికి తోటి స్నేహితులు ఆర్థిక సహాయం అందించారు. స్నేహితురాలి కుటుంబానికి తోటి మిత్రులు రూ.60 వేల ఆర్థిక అందజేశారు.





## వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

**నవతెలంగాణ-కాశిబుగ్గ**

కాశిబుగ్గ పరిసర ప్రాంతంలోని వృద్ధులకు శనివారం ఓసిటీ మైదానంలో ప్రేమ్ హెల్పింగ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు 150మందికి దుప్పట్లు (రగ్గులు) పంపిణీ చేశారు. ఈసందర్భంగా ట్రస్ట్ చైర్మన్ నర్మెట్ట ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం చలి తీవ్రత పెరగడంతో యాచకులు, వృద్ధులు పడుతున్న ఇబ్బందులను చూసి తమ ట్రస్ట్ తరపున రగ్గులు పంపిణీ చేసినట్లు తెలిపారు. గతంలో తమ ట్రస్ట్ తరుపున అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టామని, భవిష్యత్తులో కూడా పేదలను ఆదుకునేందుకు తమ వంతు సాయం చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు శంకర్, సుగుణ, ఆదిత్య, గోపి, తదితరులు పాల్గొన్నారు.

## కూలి రేట్లు పెంచకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తాం

**ఎఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షుడు ప్రసాద్**




**నవతెలంగాణ-కాశిబుగ్గ**

సివిల్ సప్లై హమాలీ కార్మికుల కూలీ రేట్లు పెంచకపోతే పోరాటాలను ఉధృతం చేస్తామని ఎఐటీయూసీ వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షుడు పనాస ప్రసాద్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ లోని సివిల్ సప్లై గోదాం వద్ద గత నాలుగు రోజులుగా హమాలీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మెను శనివారం పనాస ప్రసాద్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం పెంచవలసిన కూలీ రెట్లు పెంచకపోవడం వలన కార్మికులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల కూలీరెట్ల పెంపు జీవోను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు రాంబాబు, గండ్రకోట చంద్రమౌళి, కుక్కల రాజు, బండి లింగమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## బ్రెయిలీ జయంతి వేడుకలు



**నవతెలంగాణ-వరంగల్**

అంధుల అక్షర ప్రధాత డాక్టర్ లూయిస్ బ్రెయిలీ అని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అభిప్రాయపడ్డారు. శనివారం డాక్టర్ లూయిస్ బ్రెయిలీ 216 వ జయంతిని (జనవరి 4)పురస్కరించుకొని బల్దియా పరిధి 23వ డివిజన్ కొత్తవాడ లోని లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా కాకతీయ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ అనితా రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ అంధ విద్యా ర్థులను ఉన్నతంగా తీర్చి దిద్దడానికి పాఠశాల చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈసంధర్భంగా కమిషనర్ విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్ బసవరాజు కుమారస్వామి, నలిమెల కళ్యాణి, కీర్తన, మణి శంకర్, టీవీ అశోక్ కుమార్, కైలాష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


## పూజ రైతు మిత్ర సంఘం నూతన కమిటీ ఎన్నిక

**నవతెలంగాణ-పర్వతగిరి**

మండలం లోని చింతనెక్కొండలో పూజ రైతు మిత్ర సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా జూలపల్లి మోహన్‌రావు, అధ్యక్షులుగా కోల నారాయణ, ఉపాధ్యక్షులుగా పంజాల రాములు, ప్రధాన కార్యదర్శిగా ధర్నోజు దేవేందర్, కోశాధికారిగా నల్లపు రాములు, ముఖ్య సలహాదారులు గొర్ల సాంబయ్య, కోల చంద్రయ్యలు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మాట్లాడారు. రైతు మిత్ర సంఘం పటిష్టత కొరకు పనిచేస్తానని గ్రామంలో సంఘానికి ప్రత్యేకమైన గుర్తింపు తీసుకొస్తానని చెప్పారు.

## ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలి

**నవతెలంగాణ-నల్లబెల్లి**



ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని స్థానిక ఎస్సై వి.గోవర్ధన్ అన్నారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ట్రాఫిక్ రూల్స్ పై విద్యార్థులకు శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించి ట్రాఫిక్ నిబంధనలను తెలియజేశారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉచిత ఆరోగ్య పరీక్ష శిబిరం

**నవతెలంగాణ-పర్వతగిరి**

నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ) వరంగల్‌లోని విద్యార్థులు జనవరి 5 న ఆదివారం కల్లెడ లో గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నిట్ వరంగల్ నుండి వైద్యులుఆరుగురు, విద్యార్థులు 50, ఉపాధ్యాయులు ఐదుగురు వస్తున్నట్లు చెప్పారు. ఈసందర్భంగా ర్యాలీ, ఉపోద్ఘాతం, ప్రభుత్వ పథకాలు, కుక్కకాటు, విషం నిర్వహణ, వైద్య శిబిరం, బాలికలపై అవగాహన కల్పిస్తారన్నారు. ఈఅవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గీత కార్మికుడికి గాయాలు

**నవతెలంగాణ-పర్వతగిరి**

మండలంలోని తురుకల సోమారం గ్రామానికి చెందిన నాళ్ళం యాకాంబ్రం శనివారం తాటి చెట్టు ఎక్కి దిగుతుండగా ప్రమాదావశాత్తు కాలు జారీ కిందపడటం తో కాళ్లకు, నడుముకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో స్థానికులు వెంటనే వరంగల్ లోని గార్డియన్ ఆస్పత్రికి తరలించారు.